ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 44 పేజీలు: 10+4 వెల: 6.50

## బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!
5లో

## 18 ఒటిటిలపై కేంద్రం నిషేధం



## యేడాదిలో పెరిగిన భారతీయుల సగటు ఆయుష్షు
### ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచి నివేదిక

**న్యూఢిల్లీ, మార్చి 14:** 2022లో భారతీయుల సగటు ఆయుర్దాయం ప్రస్తుతం 67.7 సంవత్సరాలని, ఇది అంతకుముందు యేడాది సగటు ఆయుర్దాయం 62.7 సంవత్సరాలని ఐక్యరాజ్య సమితి మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) పేర్కొంది. అలాగే 12 నెలల కాలంలో దేశంలో స్థూల జాతీయ ఆదాయం 6.3 శాతం వృద్ధి చెంది 6,951 డాలర్లకు పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య కూడా హెచ్‌డిఐ అంచనా వేసిన దానికంటే 12.6 శాతానికి పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. మొత్తంమీద.. మానవ అభివృద్ధి సూచిక 2022లో 0.644గా స్కోరు నమోదైంది. 2023-24లో 'బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్: రీఇమేజినింగ్ కోఆపరేషన్ ఇన్ పోలరైజ్డ్ వరల్డ్' నివేదిక ప్రకారం ఐక్యరాజ్య సమితిలోని 193 దేశాల్లో భారత్ 134 ర్యాంక్‌గా నిలిచింది. తద్వారా మధ్యస్థ మానవ అభివృద్ధి కేటగిరిలో పైవిధంగా స్థానాలు దక్కించుకుంది. దేశ మానవ అభివృద్ధి సూచిక 2022లో అంతకుముందు సంవత్సరంకన్నా గణనీయంగా పెరుగుదల కనిపించింది. ఇది అంతకుముంద సంవత్సరాల్లో నిలకడగా ఉండింది. 1990లో భారదేశ మానవ అభివృద్ధి సూచిక 0.434గా ఉండగా మూడు దశాబ్దాల తర్వాత 2022 సంవత్సరం నాటికి సానుకూల మార్పు చెంది 48.4 శాతంగా నమోదు చేసింది. మానవ అభివృద్ధికి సంబంధించి ప్రాధనంగా మూడు కోణాలు.. సుదీర్ఘ, ఆరోగ్యకర జీవన విధానం, విద్యకు గల సానుకూల అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలపై హెచ్‌డిఐ సగటు విజయాల అంచనాలను సూచిస్తుంది. గత కొన్నేళ్లుగా మానవ అభివృద్ధిలో భారతదేశం అద్భుతమైన ప్రగతిని సాధించింది. 1990 నుంచి జీవించే ఆయుర్దాయం జననాలరేటు 9.1గా నమోదైంది. అలాగే పాఠశాలకు వెళ్లే బాలల సంఖ్య కూడా 4.6 సంవత్సరాలకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి దేశ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ప్రతినిధి కైట్లిన్ వియెసెన్ తెలిపారు. అలాగే దేశ స్థూల జాతీయ ఆదాయం కూడా దాదాపు 287

## 34 మందితో టిడిపి రెండో జాబితా



### 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం
### అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల రెండో జాబితాను గురువారం పార్టీ విడుదలచేసింది..మొత్తం 34 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. ఇందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. పిహెచ్‌డి చేసిన ఒకరికి చోటు కేటాయించారు..అంతేకాకుండా 11 మంది పీజీ చేసినవారు, 9మంది గ్రాడ్యుయేట్లు ఉండగా, ఇంటర్ పూర్తిచేసిన 8 మంది, టెన్త్‌పూర్తి చేసిన అయిదుగురు ఉన్నారు.

**అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత: చంద్రబాబు**

ఈసందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు గురువారం ట్వీట్ చేశారు.. టిడిపి అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజలముందు ఉంచటం జరిగిందని, తాజాగా మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీముందుకు తెచ్చామని తెలిపారు.. అభ్యర్థుల ఎంపికలోఎప్పటి లాగే, ఈ జాబితాలోకూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని >>2

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

### గుంపులుగా వచ్చేవారికి ఇదే నా సమాధానం
### ఒక్క హామీని నెరవేర్చని చంద్రబాబును ప్రజలు నమ్మరు
### అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు
### బనగానపల్లెలో 'ఇబిసి నేస్తం' పంపిణీ చేసిన సిఎం జగన్



గురువారం బనగానపల్లెలో ఇబిసి నేస్తం మెగా చెక్కును లబ్దిదారులకు అందిస్తున్న సిఎం జగన్

**బనగానపల్లె,మార్చి14,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో మూడవ విడత వైఎస్సార్ ఇబిసి నేస్తం మరియు రూ.22కోట్లతో నూతనంగా నిర్మించిన బనగానపల్లె వంద పడకల ఏరియా ఆసుపత్రి భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.ముందుగా బేతంచెర్ల రహదారిలోని ఆటోనగర్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సిఎం నేరుగా రోడ్డు మార్గం ద్వారా హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ స్థలానికి చేరుకున్నారు.అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించి జ్యోతిప్రజ్వలన నిర్వహించారు.ముందుగా వైఎస్సార్ ఇబిసి నేస్తం ద్వారా లబ్దిపొందిన మహిళ ప్రసంగించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర ప్రజలను, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఎదుర్కొవడానికి తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపితోపాటు మరికొన్ని పార్టీలు కలిసి గుంపులు గుంపులుగా వస్తున్నాయని వాటన్నింటిని ఎదుర్కోవడానికి నాకు ప్రజాశక్తి ఉందని చెప్పారు. ప్రజాశక్తి ముందు ఎన్ని పార్టీలు,ఎంత మంది గుంపులుగా వచ్చినా కూడా తట్టుకోలేరని చెప్పారు. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి ఎన్నో మోసపూరిత హామీలు ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు.వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చిన పాపానపోలేదని చెప్పారు. 2014లో ప్రజలను మోసగించిన దగాకోరు చంద్రబాబు మళ్లీ మోసం చేయడానికి మీ వద్దకు వస్తున్నాడని వారి చెప్పే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గానికి కాటసాని రామిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తేనే తాను ముఖ్యమంత్రి అవుతానని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు ఎలాంటి పొరపాటు చేయకుండా వైఎస్సార్సీని గెలిపించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే బనగానపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు బిసి జనార్ధన్‌రెడ్డి 3200 మంది అర్హులైన లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడ్డ సంగతి నిజం కాదా అని చెప్పారు.దేవుడి దయవల్ల ప్రజల ఆశీస్సులతో కోర్టు తీర్పు రెండు మూడు రోజుల్లో వెలువడుతుందని ఖచ్చితంగా ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని చెప్పారు.అలాగే అవుకు రిజర్వాయర్ నుండి పసుపల గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి పథకాన్ని అందించాలని అందుకు రూ.100కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అడగడం జరిగిందని ఖచ్చితంగా నిధులు మంజూరుచేసి ఆ గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందని చెప్పారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45-60 సంవత్సరాలలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, >>2

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్



### • ఎంపిగా పోటీచేసే ఆలోచనలేదు • బిజెపితో పొత్తువల్ల జనసేన త్యాగాలు చేసింది.. • గత ఎన్నికల్లో గాజువాక, భీమవరంలో ఓటమి ముందే తెలుసు • జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పవన్

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** అసెంబ్లీకి పిఠాపురం నుంచి పోటీ చేస్తానని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పార్లమెంటుకు పోటీ చేయాలనే ఒత్తిడి తనపై ఉందన్నారు.ఎంఎల్ఎగానే పోటీ చేయాలన్నదే తన అభిమతం అన్నారు.ఎంపీగా పోటీ చేసే ఆలోచన ఇప్పటికైతే లేదన్నారు, ఎంపీకి పోటీ చేయడం తప్పని సరైతే త్వరలోనే ప్రకటిస్తాను. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ మధ్య తరగతి వ్యక్తికి కోపం వచ్చి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందని అనే భావనే తనతో జనసేన పార్టీని పెట్టించిందన్నారు.అధికారాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తుల వల్ల తనలోని ఆలోచనలు మరింత బలపడ్డాయన్నారు. పొత్తుల వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహిస్తే ఏమవుతుందో ఇప్పుడు అర్థమైందన్నారు. బిజెపితో పొత్తుల సర్దుబాటు కారణంగా జనసేన కొంత నష్టపోయిందన్నారు. పెద్దమనస్సు చేసుకుంటే చిన్నపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదించాలనే ఆలోచన,లక్ష్యం ముందు బలవంతంగానే ఈ త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు, తన అన్న నాగబాబుకోసం టిక్కెట్టు త్యాగం చేయాల్సివచ్చిందన్నారు. 2019లో 30సీట్లకే పోటీ చేయాలనుకున్నా,వత్తిడి వలన అన్ని స్థానాలకు పోటీ చేసామన్నారు.కొన్ని పార్టీలకోసం అప్పుడు బలమైన సీట్లు వదులుకున్నామన్నారు. గత ఎన్నికల్లో భీమవరంలో ప్రచారం ముగిపిన తరువాత, గాజువాకలో ముందే గెలవనని తాను గ్రహించానన్నారు, అప్పుడు తనను >>2


గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు నివేదిక సమర్పిస్తున్న మాజీ రాష్ట్రపతి కోవింద్

## 'జమిలి' జటిలమే!

### రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణ అవసరం
### ఉమ్మడి ఓటర్ల జాబితా కూడా ఉండాలి
### రాష్ట్రపతికి సమర్పించిన నివేదికలో కోవింద్ కమిటీ

**న్యూఢిల్లీ, మార్చి 14:** 'ఒకే దేశం..ఒకే ఎన్నికలు' పేరిట దేశంలో అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందచేశారు. దాదాపు 191 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలురంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా >>2


గురువారం పిఠాపురం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను తగలబెడుతున్న దృశ్యం

## పిఠాపురం టిడిపిలో అసంతృప్తి సెగలు

### పవన్ ప్రకటనతో పెల్లుబికిన ఆగ్రహం
### టిడిపి జెండాలు, క్యాలెండర్లు దగ్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ మోసం చేసి పిఠాపురం టిడిపి నాయకుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసన >>2

## విశాఖ స్టీల్‌ను కొనుగోలు చేసే ఆలోచన ఉందా?

### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఎపి హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు వేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన ఏ దశలో ఉంది?, >>2




గురువారం బనగానపల్లె జబిని నేస్తం సభకు హాజరైన అశేష జనసందోహం

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్

>> పిఠాపురం నుంచి పోటీ చేయమన్నారు.నేనే వినలేదు,ఇప్పుడు చేస్తున్నాన్నారు.తమ పార్టీలో సీట్లు రాని పలువురు ప్రెస్‌మీట్లు పెట్టి తనను తిడుతున్నారన్నారు. తప్పదు భరించాలన్నారు. అయితే పార్టీపై విమర్శలు చేస్తే సహించనన్నారు. నేను పెద్దరికాని నుంచి వచ్చాన్నన్నారు.ఆ బాధలు నాకు తెలుసునన్నారు. నేను ఎవరినా నిర్మొహ్మటంగా మాట్లాడతాను.మరో సారి చెబుతున్నాను. నేను రాజకీయంగానూ, సైద్ధాంతికంగా మాత్రమే ఎన్నికల్లో నా ప్రత్యర్థులపై పోరాటంచేస్తున్నాను. వారితో తనకు వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. నేను డిగ్రీకూడా చదవలేదన్నారు. చిరంజీవిగారికి అంగరక్షకుడిగా కాలం గడిపేయాలనుకున్నా. నాకు కష్టాలు లేవు, నేనే కష్టాలు కొని తెచ్చుకున్నానన్నారు. చిరంజీవి పార్టీ పెడితే మీ కుటుంబంపై దాడులు చేస్తామని 2006లో నాకు చెప్పారు.వాళ్లతో పదవుల్లో ఉన్నారని పేర్కొన్నారు.నేను ఏదేవీనా అన్ని ఆలోచించి చేస్తాన్నారు.ఆశయం కోసం వచ్చిన తాను ఓడిపోతే శూన్యం అన్పించిందన్నారు, నేను అధికారం కోసం కాదు, మార్పు కోసం వచ్చాన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మీద, ఆయన పార్టీ మీద తనకు వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. వారి విధానాలు మాత్రమే తనకు నచ్చవన్నారు. నన్ను కొట్టే ప్రతి దెబ్బను వాడుకుని తాను ఎదుగుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రోడ్లు వేయపోతే నా కారు మాత్రమే కాదు అందరి కార్లు పనిచేయవన్నారు.నా అభిమానులు ఎక్కువ మంది వైకాంగ్రెస్‌కు ఓటు వేసారన్న విషయం గుర్తు చేసారు.ఓటమి, ఒర్మితో తమ పార్టీ గత దశాబ్ద కాలం నుంచి భయం,జంకు లేకుండా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ వ్యవస్థ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. కచ్చితంగా ఒక రోజు తాము అధికారంలోకి వస్తామన్నారు. కులాల ప్రస్తావన తనకు ఇష్టంలేదన్నారు.కులవృత్తులపై ఆధారపడ్డ వృత్తులు,ఆశ్రిత కులాలకు అండగా ఉండాలన్నారు. మత్స్యకారులకు ఇబ్బందికి ప్రభుత్వం చట్టాలు చేసిందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన గట్టి ఉద్యమం చేస్తుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు.రైతులకు తమ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పేద రైతులకు,కౌలు రైతులు తమ పార్టీ అండగా ఉంటున్నారు.కులాల పేరుతో రాజకీయాలు చేసి జగన్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. కమ్మ,కాపు,దళిత అనేది తనకు లేదన్నారు.మనిషి రుజాలను తీర్చే దిశలో తమ పార్టీ ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక, బీసి ఉపకులాలకు ఉద్దేశించిన ఆర్థిక ప్రణాళికలు నిధులు దారి మళ్లుతున్నాయన్నారు. ఐక్యత లేనందు వలనే కాపులు, బీసిలు ఐక్యం లేనందునవిజయాలపేర్కొన్నట్లు వస్తున్నాయన్నారు. ఒక కులం పెత్తనం ఆంధ్రప్రదేశ్‌లో ఆగిపోవాలన్నారు. అన్ని కులాలకు ప్రాధాన్యత రావాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు. రాజ్యాంగంలోని రిజర్వేషనులు కల్పించాలని అందరు అడుగుతున్నారన్నారు.తల్లిదండ్రులు గంజి అన్నం తింటూ బిడ్డలు చదివించుకుంటున్న పిల్లలకు ప్రభుత్వం సాయం చేయాలన్నారు.అగ్రకుల పేదలకు న్యాయం చేయాలన్నారు,ఈ ఎన్నికల్లో జనసేన మంచి విజయాన్ని సాధిస్తుందన్నారు. కచ్చితంగా బిజెపి.జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

>> వెంచిన 4,19,583 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.629.37కోట్లు బటన్‌నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం తనకు ఆనందంగా ఉందన్నారు.ఏటా రూ.15వేల చొప్పున ఆదే అక్కాచెల్లెమ్మలకు మూడు సంవత్సరాల్లో మొత్తం రూ.45వేలు ఆర్థిక సహాయం చేస్తూ వారు సొంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడేటట్లుగా తోడ్పాటును వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్తు పైకి యుద్ధం చేయడానికి సిద్ధమవుతున్నారు.చంద్రబాబు పేరు చెబితే అక్కాచెల్లెమ్మలను చేసిన వంచన గుర్తువస్తుందన్నారు.పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసినదేమి గుర్తు వస్తుందని, చంద్రబాబు పేరు చెబితే ఒక మంచిపని పథకం కూడా గుర్తుకు రాదన్నారు.దత్తపుత్రుడి పేరు చెబితే అక్కాచెల్లెమ్మలను వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే మోసగాడు గుర్తుకు వస్తాడన్నారు. ఐదేళ్లకొకసారి కార్లను మార్చినట్టు భార్యలను మార్చే మ్యారేజ్‌స్టార్ గుర్తుకు వస్తాడన్నారు.ఒకరికి విశ్వసనీయత మరొకరికి విలువలులేవని ఇలాంటి వీరు మూడు పార్టీలు కూటమిగా మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారని కాదు, మీ బిడ్డ మీదకు పేదవాడి భవిష్యత్తు మీదకు యుద్ధంగా వస్తున్నాన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు,ఎస్పీ రఘువీర్‌రెడ్డి,డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కర్ర గిరిజా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారులు ఆబిబుల్లా, వైఎస్సార్సీపీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,చల్లా భగీరథరెడ్డి,కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి,వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయభాస్కర్‌రెడ్డి, బనగానపల్లె మండల అధ్యక్షురాలు మానసవీణ,బనగానపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'జమిలి' జటిలమే!

>> సాధ్యాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఒకే ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ ప్రభుత్వం 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని తెలిసింది. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీలతో మెటు ఎన్నికలు జరిగిన పంచాయితీల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని సూచించింది. అన్ని ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా ఉండాలని సూచించింది. అలాగే ఓటర్ ఐడీ కార్డుల్లో కూడా ఎలాంటిమార్పులు లేకుండా అన్ని ఎన్నికలకు ఒకేరకంగా ఉండాలనిసూచించింది. రాష్ట్రశాసనసభ, లోక్‌సభ రాజ్యసభ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుందని, స్థానిక సంస్థల మున్సిపాలిటీలు, జిల్లాపంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని తెలిపారు.


గురువారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ తదితరులు

# టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్

### పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ టిడిపిలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం ఆయన పార్టీలో చేరారు. పసుపు కండువా కప్పి సంజీవ్‌కుమార్‌ను చంద్రబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. సంజీవ్ కుమార్‌తోపాటు పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ ప్యాలకుర్తి రమేష్, వెంకాయపల్లె ఆయన చైర్మన్ బేతం కృష్ణుడు, వాల్మీకి సంఘం నాయకులు ముండ్ల శేఖర్, తలారి కృష్ణ, ఎస్టీవో మాజీనాయకులు కుబేర స్వామి, నరసింహులు, శాంతకుమారి తదితరులు టిడిపిలో చేరారు.

## అసంతృప్తి సెగలు

>> సభ్యుడు, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వర్మకు అన్యాయం చేశారని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిరసన చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి పార్టీకి అండ దండలు అందిస్తూ ముందుకు నడిపిస్తున్న మాజీ శాసన సభ్యుడు ఎస్‌విఎస్‌ఎన్ వర్మను కాదని పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడు పవన్‌కళ్యాణ్‌కు పిఠాపురం టికెట్ కేటాయించడంపై టిడిపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు అభిమానులు టిడిపి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, క్యాలెండర్లను నిప్పు పెట్టి తగలబెట్టారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ పిఠాపురంనుండి పోటీ తనేనని స్వయంగా ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుని పార్టీ జెండాలను సైతం తగలబెట్టేందుకు సిద్ధపడి అలజడి సృష్టించారు. ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని పొత్తులోభాగంగా పవన్‌కు కేటాయించడంపై పిఠాపురం టిడిపివర్గాలలో అసంతృప్తి సెగలు రేపాయి.

## ఆలోచన ఉందా?

>> పరిశ్రమకు చెందిన భూముల విక్రయం చారా? విక్రయిస్తే ఎన్ని ఎకరాలు విక్రయించారు? వివరాలు సమర్పించాలని ఉక్కు పరిశ్రమ పిటిషన్‌లో ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. స్టీల్ ప్లాంట్‌ను కొనుగోలు చేసే యోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని అటార్నీ జనరల్‌ను హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. భూముల విక్రయ దస్త్రాలు కోర్టు ముందుంచాలని పిటిషనర్ కెఏ పాల్‌కు సూచిస్తూ తదుపరి విచారణ ఈ నెల 22కి వాయిదా వేసింది.విశాఖ ప్రైవేటీకరణ ప్రతిపాదనను అడ్డుకోవాలని,ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిందని వివరించారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల22కి వాయిదా వేసింది.

## నాయుడుపేటలో భూప్రకంపనలు

### భయంతో ఇళ్లలో నుంచి పరుగులుతీసిన ప్రజలు

**నాయుడుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** నాయుడుపేట-దొరవారిసత్రం మండలంలో గురువారం రాత్రి ఒక్కసారిగా భూమి కంపి ంచింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏమిజరుగుతుందో అర్థంకాక ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఇంటిలో ఉండగా సుమారు 8-45 నిమిషాల సమయంలో 5సెకన్లు భూప్రకంపనలు వచ్చాయి. ఇంటిలో పైనున్న వస్తువులు కిందపడడంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వీధుల్లోకి పరుగులు తీశారు. గ్రామాల్లో ఇళ్ళస్లాబులు పెచ్చులూడిపడటంతో


జడ్జిలుగా జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్శింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చీఫ్ జస్టిస్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

# హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** ఎపి హైకోర్టు అడిషినల్ జడ్జిలుగా ఉన్న జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్శింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుల కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శాశ్వత న్యాయమూర్తులుగా నియమించింది.గురువారం హైకోర్టులో వారి చేత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌లు ప్రమాణం చేయించారు.జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్శింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావులు రాజ్యాంగబద్ధ లిఖిత న్యాయచట్టాలను అనుసరించి విధులను నిర్వహిస్తామని వెల్లడించారు.న్యాయవ్యవస్థకు ఆదర్శనీయంగాఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ,అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావదు,ఎపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు ,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,బార్ అసోషియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో జాబితా

>> వెల్లడించారు.. టిడిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన -బిజెపి పొత్తు విదితమే.. అయితే ఈ మూడు పార్టీల కూటమికి సంబంధించి సీట్ల సర్దుబాటు తర్వాత టిడిపి 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయబోతోంది. తొలి విడతగా 94 మందితో కూడన జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇపుడు టిడిపి రెండో జాబితా విడుదల చేసింది.. ఇక మిగిలిన 16 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను త్వరలో ప్రకటించనుంది.

**టిడిపి రెండో జాబితా ఇదే:**

| అసెంబ్లీ నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| 1. నరసన్నపేట | బొగ్గు రమణమూర్తి |
| 2. గాజువాక | పల్లా శ్రీనివాసరావు |
| 3. చోడవరం | కెఎస్ఎన్ఎస్ రాజు |
| 4. మాడుగుల | పైలా ప్రసాద్ |
| 5. ప్రత్తిపాడు (కాకినాడ పార్లమెంట్) | వరువుల సత్యప్రభ |
| 6. రామచంద్రపురం | వాసంశెట్టి సుభాష్ |
| 7. రాజమండ్రి రూరల్ | గోరంట్ల బుచ్చయ్య చౌదరి |
| 8. రంపచోడవరం (ఎస్టీ) | మిర్యాల శిరీష |
| 9. కొవ్వూరు(ఎస్సీ) | ముప్పిడి వెంకటేశ్వరరావు |
| 10. దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| 11. గోపాలపురం(ఎస్సీ) | మద్దిపాటి వెంకటరాజు |
| 12. పెదకూరపాడు(నరసరావుపేట పార్లమెంట్) | భాష్యం ప్రవీణ్ |
| 13. గుంటూరు పశ్చిమ | పిడుగురాళ్ల మాధవి |
| 14. గుంటూరు తూర్పు | మహమ్మద్ నశీర్ |
| 15. గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| 16. కందుకూరు | ఇటూరి నాగేశ్వరరావు |
| 17. మార్కాపురం | కందుల నారాయణరెడ్డి |
| 18. గిద్దలూరు | అశోక్‌రెడ్డి |
| 19. ఆత్మకూరు | ఆనం రాంనారాయణరెడ్డి |
| 20. కొవ్వూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి |
| 21. వెంకటగిరి | కురగొండ్ల లక్ష్మీప్రియ |
| 22. కమలాపురం | పుత్తా చైతన్యరెడ్డి |
| 23. ప్రొద్దుటూరు | వరదరాజులరెడ్డి |
| 24. నందికొట్కూరు (ఎస్సీ) | గిత్తా జయసూర్య |
| 25. ఎమ్మిగనూరు | జయనాగేశ్వరరెడ్డి |
| 26. మంత్రాలయం | రాఘవేంద్రరెడ్డి |
| 27. పుట్టపర్తి | సింధూరారెడ్డి |
| 28. కదిరి | కందికుంట యశోదాదేవి |
| 29. మదనపల్లి | షాజహాన్ బాషా |
| 30. పుంగనూరు | చల్లా రామచంద్రారెడ్డి (బాబు) |
| 31. చంద్రగిరి | పులివర్తి వెంకట మణిప్రసాద్(నాని) |
| 32. శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి |
| 33. సత్యవేడు(ఎస్సీ) | కోనేటి ఆదిమూలం |
| 34. పూతలపట్టు(ఎస్సీ) | డాక్టర్ కలికిరి మురళీమోహన్ |

## వారం - వర్జ్యం

తేది: 15-03-2024,శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
షష్ఠి రా 10:10 , కృతిక సా 4:08
వ,ఉ 08:06 -09:41,
దు:ఉ 08:48 - 09:36,2) మ 12:49-1:37
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా . 10:30-12:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృషభ**:జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం**:ఎంత శ్రమించినా ఫలితం ఉండదు.శుభకార్యాలు ఘనంగా చేస్తారు.శిరో వేదన కలుగును.

**కర్కాటకం**: దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. సంబంధాలు కుదురుతాయి.

**సింహం**: బంధువుల ఒత్తిడి మరింత పెరుగుతుంది. విలువైన వస్తువులు జాగ్రత్త.

**కన్య**: ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల** : పెట్టుబడులకు తగిన లాభాలు అందుతాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**వృశ్చికం**:నూతన కార్యక్రమాలు ప్రారంభించిన విజయవంతంగా పూర్తి చేస్తారు.పరీక్షల్లో విజయం.

**ధనుస్సు**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.ధన లాభం.

**మకరం** :చిత్ర విచిత్రమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**కుంభం**:విలువైన వస్తువులు, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం** :అనుకోని అతిథులు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంబంధాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 131730
2nd Prize Rs.7000/- 88427
3rd Prize Rs.3500/-
01946 04530 23265 28625 61572
63114 65020 68738 70906 96737
4th Prize Rs.200/-
0862 3122 3330 3597 4046 4102 6312
6656 6891 9527
5th Prize Rs.100/-
0159 1785 2695 2792 4312 4971 5882
7401 8102 9883
6th Prize Rs.50/-
0286 1701 2844 4229 5390 7235 9340
0337 1757 2849 4251 5534 7303 9450
0401 1916 2856 4276 5660 7404 9575
0469 1966 3042 4399 5700 7614 9619
0669 1975 3098 4520 5809 7924 9657
0694 2001 3211 4693 5835 8029 9686
0815 2054 3218 4741 5856 8164 9732
0821 2065 3397 4844 5898 8209 9745
0951 2081 3520 4900 6004 8409 9932
1024 2117 3610 5057 6146 8457 9962
1124 2119 3714 5083 6480 8462
1130 2160 3745 5155 6523 8644
1235 2191 3857 5193 6694 8791
1336 2195 3981 5195 6870 9189
1647 2201 4117 5367 6953 9296

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 938514
2nd Prize Rs.7000/- 36844
3rd Prize Rs.3500/-
13439 21372 30406 30599 39653
64531 69137 91783 94900 99137
4th Prize Rs.200/-
2204 3401 3444 4440 5033 5377 5382
5406 5808 8020
5th Prize Rs.100/-
1185 1692 2197 3783 5758 7029 7119
7194 7556 9030
6th Prize Rs.50/-
0043 1345 3012 5233 6625 7762 9274
0211 1358 3251 5258 6786 7821 9368
0269 1494 3528 5400 6813 8038 9442
0428 1501 3610 5428 6849 8160 9494
0471 1630 3718 5478 6916 8208 9568
0500 1685 4044 5653 6966 8440 9765
0673 1694 4058 5698 7125 8727 9819
0675 1790 4424 5773 7131 8738 9862
0704 1837 4512 5815 7202 8792 9924
0836 2224 4583 5890 7255 8896 9966
0893 2337 4628 5928 7291 8904
1029 2378 4651 5959 7305 8918
1110 2411 4695 6347 7521 9052
1136 2472 4720 6479 7715 9111
1312 2906 4869 6490 7728 9212

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 831425
2nd Prize Rs.7000/- 36256
3rd Prize Rs.3500/-
00499 09249 22054 40303 45257
71887 88356 90961 96484 97247
4th Prize Rs.200/-
0503 1500 1609 1677 2044 5423 6441
6539 7014 8941
5th Prize Rs.100/-
3075 3346 3453 3641 4165 5207 6134
6829 8310 8340
6th Prize Rs.50/-
0168 1993 3492 4732 6088 7419 9415
0389 2015 3643 4897 6205 7628 9432
0459 2018 3684 5041 6468 7694 9495
0537 2086 3704 5086 6488 7848 9512
0720 2331 3744 5146 6596 7992 9687
0756 2513 3791 5188 6690 8066 9725
0974 2618 3887 5231 6700 8140 9727
1037 2681 4239 5462 6722 8170 9860
1344 2684 4390 5484 6944 8196 9863
1446 2817 4413 5549 6956 8216 9972
1467 2939 4450 5617 6989 8274
1479 2952 4529 5723 7172 8308
1685 3120 4639 5770 7340 8672
1837 3173 4661 5788 7348 8722
1863 3338 4719 5821 7375 8820

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 354247
2nd Prize Rs.7000/- 76451
3rd Prize Rs.3500/-
07017 09032 24339 26541 41961
64066 69254 73356 75439 94398
4th Prize Rs.200/-
0041 0866 1662 2008 2241 3984 5495
6486 7057 7266
5th Prize Rs.100/-
0154 2751 3559 4099 4642 4806 5150
6103 9149 9195
6th Prize Rs.50/-
0018 1529 3464 5499 6646 8262 9395
0022 1685 3579 5747 6690 8311 9408
0075 1718 3617 5785 6832 8343 9485
0284 1725 3730 5868 6837 8372 9594
0411 1759 4030 5891 6958 8421 9660
0651 2101 4216 5983 7173 8442 9747
0852 2134 4238 5984 7283 8462 9830
0888 2179 4474 6146 7470 8546 9912
0914 2456 4527 6148 7542 8608 9939
1072 2598 4641 6356 7556 8626 9995
1179 2787 4771 6369 7628 8747
1290 3169 4775 6433 7645 8792
1341 3173 4897 6517 7867 8897
1492 3232 5020 6556 8004 8907
1524 3397 5391 6600 8121 9219

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 519116
2nd Prize Rs.7000/- 34933
3rd Prize Rs.3500/-
22481 30864 46380 57428 58396
68639 72239 80698 94156 96902
4th Prize Rs.200/-
0818 1135 2986 6478 6588 7961 8246
9503 9565 9790
5th Prize Rs.100/-
1240 1711 2788 3120 6009 6069 6991
8278 8476 9737
6th Prize Rs.50/-
0066 1243 3419 4737 5866 7059 8915
0132 1518 3469 4768 6010 7087 8923
0189 1742 3502 4812 6026 7113 8927
0239 2031 3714 4952 6085 7129 8954
0331 2171 3861 4996 6086 7241 9171
0400 2534 4108 5158 6118 7336 9334
0423 2543 4110 5199 6190 7947 9635
0441 2552 4127 5212 6414 8011 9817
0449 2585 4208 5239 6476 8027 9920
0598 2689 4354 5261 6528 8207 9944
0790 2729 4355 5572 6692 8298
0987 2823 4404 5649 6781 8575
1068 2837 4457 5659 6872 8710
1098 2872 4558 5687 6906 8850
1111 3375 4720 5811 7012 8858

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 449337
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
00807 14867 14974 18228 25060
53125 53291 60839 70277 72625
4th Prize Rs.200/-
0166 0417 0632 1804 2547 5386 6738
7585 7620 9191
5th Prize Rs.100/-
0990 1151 2008 2023 2964 4600 6454
6929 9120 9865
6th Prize Rs.50/-
0126 1666 3414 4549 5842 6987 8536
0260 1731 3556 4585 5895 7147 8717
0672 1770 3594 4675 5954 7283 8997
0682 1777 3621 4772 6008 7286 9070
0751 1946 3724 4996 6093 7342 9329
0763 2097 3786 5006 6191 7356 9531
0949 2107 3944 5052 6229 7789 9709
1004 2133 4076 5320 6292 7792 9750
1121 2140 4077 5449 6360 7836 9879
1284 2194 4279 5480 6464 7932 9989
1366 2813 4332 5563 6564 7973
1415 2984 4409 5565 6578 7986
1458 3109 4446 5570 6749 8123
1459 3284 4452 5655 6803 8269
1623 3374 4471 5691 6869 8362

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 669176
2nd Prize Rs.7000/- 71473
3rd Prize Rs.3500/-
03944 04046 14463 16013 21623
27965 51938 62106 78518 85551
4th Prize Rs.200/-
0767 1471 2560 2699 8842 8995 9076
9095 9626 9819
5th Prize Rs.100/-
0769 1364 1677 2430 4044 4121 5305
5879 6511 8540
6th Prize Rs.50/-
0124 1605 3992 5296 6260 7431 8671
0208 1628 4019 5308 6287 7522 8727
0209 1732 4249 5334 6309 7569 8789
0389 2083 4292 5378 6434 7842 8946
0440 2169 4323 5416 6509 7953 9079
0601 2293 4620 5443 6594 8065 9098
0634 2571 4791 5536 6636 8093 9185
0642 2652 4821 5567 6653 8108 9194
0654 2675 4826 5619 6656 8215 9221
0755 2679 4839 5637 6760 8260 9396
0800 2715 4993 5718 6939 8291
1086 2811 5048 6091 7167 8390
1114 3273 5077 6186 7220 8392
1279 3290 5230 6210 7256 8506
1289 3501 5293 6235 7280 8654

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 795641
2nd Prize Rs.7000/- 12069
3rd Prize Rs.3500/-
13639 31777 32743 45626 50947
55845 57487 60741 70336 83088
4th Prize Rs.200/-
0485 3594 5313 6710 7134 7780 7974
8822 9721 9976
5th Prize Rs.100/-
1695 1767 3041 3129 3978 4583 4929
5016 5728 8035
6th Prize Rs.50/-
0052 1764 2937 4663 6302 7912 9202
0157 1855 3137 4921 6607 8015 9255
0239 1900 3346 5067 6842 8042 9303
0297 1915 3545 5128 6996 8137 9426
0491 1964 3567 5158 7001 8174 9478
0652 2044 3815 5346 7062 8182 9526
0676 2205 3923 5675 7138 8257 9542
0746 2276 3925 5783 7232 8272 9884
1035 2287 4001 5896 7341 8369 9895
1064 2452 4132 5949 7422 8395 9987
1286 2472 4393 5982 7423 8429
1291 2545 4422 6159 7517 8628
1374 2682 4474 6189 7636 8744
1418 2780 4598 6248 7836 8924
1537 2928 4651 6260 7876 9160

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 232607
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
18675 34929 40856 42626 66190
69826 72925 76418 77762 97926
4th Prize Rs.200/-
0622 0647 3769 3771 3948 4734 5377
7940 9557 9984
5th Prize Rs.100/-
0104 0713 1422 1647 3478 6546 6611
6887 8006 9053
6th Prize Rs.50/-
0067 1368 2659 4219 5461 7057 8635
0081 1468 2757 4301 5563 7103 8718
0088 1509 2822 4421 5940 7173 8819
0135 1680 2879 4498 6048 7179 9100
0142 1720 3063 4578 6151 7210 9230
0193 1726 3127 4586 6423 7268 9375
0420 1773 3170 4785 6479 7315 9499
0501 1868 3394 4811 6620 7441 9506
0505 2154 3467 4855 6738 7478 9855
0797 2195 3545 5025 6760 7506 9912
0822 2474 3607 5029 6795 7573
0845 2477 3677 5102 6879 7596
0968 2482 3760 5178 6940 8226
1273 2587 3822 5233 6943 8492
1363 2620 3934 5261 6946 8558

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 437142
2nd Prize Rs.7000/- 63489
3rd Prize Rs.3500/-
17877 23758 26916 27037 27085
48084 60503 73356 81583 98046
4th Prize Rs.200/-
4634 4670 4779 6028 6208 6280 6473
6707 7405 8284
5th Prize Rs.100/-
1185 1547 2517 2605 4127 5134 5298
5672 6031 9118
6th Prize Rs.50/-
0056 2224 3243 4698 6525 7652 8875
0469 2227 3293 4764 6713 7765 9069
0567 2304 3312 4905 6926 7793 9224
0596 2400 3347 5012 6975 7836 9367
0703 2662 3479 5050 6981 8027 9441
0704 2788 3481 5058 6991 8028 9562
0710 2790 3490 5079 7014 8100 9622
0796 2814 3869 5155 7106 8146 9757
1100 2912 3965 5222 7200 8152 9829
1137 2960 3981 5372 7259 8325 9934
1196 2976 4292 5463 7269 8386
1251 3014 4353 5656 7274 8453
1692 3122 4362 5973 7338 8463
1861 3161 4364 6126 7559 8803
2036 3164 4458 6275 7590 8850

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 952903
2nd Prize Rs.7000/- 63896
3rd Prize Rs.3500/-
17842 28520 39238 39631 52422
63389 85171 85548 85869 96748
4th Prize Rs.200/-
1771 2320 3964 4003 4221 7641 7725
8272 8794 9803
5th Prize Rs.100/-
0399 2008 2587 3763 4407 5586 6997
8366 9000 9251
6th Prize Rs.50/-
0147 1192 2511 4377 5995 7337 8288
0162 1290 2625 4454 6019 7342 8405
0203 1293 2668 4602 6134 7404 9192
0231 1299 2918 4615 6201 7617 9425
0267 1349 3007 4764 6214 7644 9777
0354 1592 3163 4777 6367 7688 9841
0581 1953 3183 4785 6475 7713 9890
0596 2017 3400 4808 6624 7757 9926
0683 2073 3625 4980 6644 7771 9945
0806 2077 3682 5021 6703 7815 9966
0919 2130 3704 5523 6731 7963
1058 2187 3898 5541 6857 7966
1103 2267 3972 5642 7029 8130
1128 2435 4244 5841 7078 8215
1171 2479 4280 5864 7085 8264

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 262637
2nd Prize Rs.7000/- 95134
3rd Prize Rs.3500/-
16768 27202 38805 49291 51123
62414 73258 84324 84661 95376
4th Prize Rs.200/-
0414 0475 1122 2239 3009 6792 7353
7930 8750 9765
5th Prize Rs.100/-
0216 0390 1512 1845 1899 4700 7442
8104 9713 9872
6th Prize Rs.50/-
0190 2096 3456 4482 6708 7697 9010
0222 2224 3488 4496 6833 7777 9025
0336 2405 3740 4856 6877 7804 9215
0484 2505 3900 5011 7006 7853 9384
0587 2537 3939 5173 7029 7867 9432
0621 2599 3946 5178 7245 8058 9500
0669 2700 3984 5367 7250 8072 9549
0670 2732 3993 5591 7260 8134 9576
0804 2802 4005 5722 7416 8313 9617
1056 2803 4104 5807 7483 8463 9926
1416 2990 4173 6454 7527 8535
1517 3003 4222 6484 7587 8587
1653 3093 4278 6586 7621 8608
1725 3201 4280 6647 7629 8909
1898 3337 4444 6692 7638 8984



## చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడి భార్య పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన

### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వివిధ సంఘటనలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు 3 వేర్వేరు లేఖలను పంపించారు. మొదటిలేఖకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్తూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి సుధారెడ్డిపై తిరుపతి ఈస్ట్, రేణిగుంట ఎస్ఐలు దురుసుగా ప్రవర్తించారంటూ లేఖలో పేర్కొన్నారు. సుధారెడ్డికి ఉదయం 3 గంటలకు తుమ్మల గుంట గ్రామంలో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారనే సమాచారం వచ్చిందని, సుధారెడ్డి, ఆమె భర్త పులివర్తి నానిలు అక్కడకు వెళ్లేందుకు బయటకు రాగా అప్పటికే పదుల సంఖ్యలో పోలీసులు ఇంటిని చుట్టుముట్టి ఉన్నారని తెలిపారు. నోటీసులు ఇవ్వకుండా హౌస్ అరెస్టులు చేస్తారా? అని పేర్కొన్నారు. ఎంతోకష్టంతో పేదలు నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లగా అక్కడ కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న తిరుపతి తూర్పు పిఎస్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట పిఎస్ ఎస్ఐ మల్లికార్జునలు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళ అని చూడకుండా సుధారెడ్డిని పోలీసు వ్యానులోకి బలవంతంగా నెట్టి ఆమె కుడికాలుకు గాయమయ్యేందుకు కారకులయ్యారని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు. కనీసం నోటీసులు కూడ ఇవ్వకుండా పేదల ఇళ్లను ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. మహిళపై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. మరో లేఖలో ఎన్నికల అవకతవకలకు సంబంధించి 49 ఫిర్యాదులపై నేటి వరకు ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే తగుచర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మూడవ లేఖకు సంబంధించి,, గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్ ద్వారా ఇప్పటికే ఉద్యోగాల చేస్తున్న వారిని ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొంది, ఇప్పటికే కొంత మంది ఆర్డీఓలుగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని, హైకోర్టు ఆదేశాల ప్రకారం వారు ఆ విధుల్లో కొనసాగించటానికి వీలులేదని తెలిపారు. వారిని ఎన్నికలేతర విధులకు బదిలీ చేయాలని కోరు తున్నామని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు.

## క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

### సాయిబాబా ఆలయాల్లో విశేష పూజలు



విశేషాలంకరణలో గురుదక్షిణామూర్తి

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళుకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్య పూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగు పెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**ఇక్కడ క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిలు ్లతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడున ుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

## అనపర్తిలో మహిళలకు చీరలు, బహుమతులు పంపిణీచేసిన స్థానిక ఎమ్మెల్యే

### - ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి
### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి సీనియర్ నేత ఎంఎ షరీఫ్ లేఖ



**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** అనపర్తి వెసిపి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి తన నియోజకవర్గంలోని మహిళలకు లక్ష చీరలు పంచేందుకు సిద్ధమయ్యారని, లక్ష చీరల విలువ దాదాపు రూ.3 కోట్లు ఉంటుందని టిడిపి సీనియర్‌నేత ఎంఏ షరీఫ్ గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. చీరలు పంచే బాధ్యతను వలంటీర్లకు అప్పింగించారని, చీరలను ఇప్పటికే వలంటీర్లకు చేర్చారని ఆయన లేఖలోపేర్కొన్నారు. చీరలు సక్రమంగా పంచాలంటూ వైసిపి నాయకులు వలంటీర్లను బెదిరిస్తున్నారని తెలిపారు. దీనిపై అనపర్తి టిడిపి ఇన్‌చార్జి, రామకృష్ణారెడ్డి కూడ ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని షరీఫ్ పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. అనపర్తిలో ఎన్నికలు ప్రశాం తంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అనపర్తి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి, వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని లేఖలో తెలిపారు. ఈనెల 9,10 తేదీల్లో కొత్త దుస్తులు, బహుమతులు పంచారని, ఆదిలక్ష్మి ప్రచారంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## మరో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిపై పిల్ కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు హైదరాబాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచేందుకు చట్టం తీసుకువచ్చే విధంగా కేంద్ర హోంశాఖను ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టేసింది. ఈ వ్యవహారంపై చట్టం చేయాలని తాము పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది, తమకు కొన్ని పరిమితులుంటాయని, ఆదేశాలివ్వడం వ్యాజ్యం వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, జస్టిస్ ఆర్. రఘునందన రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ విభజన చట్టంలోని నిబంధనలను అనుసరించి రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు. కంపెనీలు, కార్పోరేషన్ల విభజన ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ఈ నేపథ్యంలో హైదరా బాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహింపట్టణానికి చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్‌కుమార్ హైకోర్టులో వేసిన ఫిల్ బుధవారం విచారణకు వచ్చింది. పిటిషన్ తరపున న్యాయవాది కౌశిక్ వాదనలు వినిపిస్తూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ప్రకటించి ఈ ఏడాది జూన్2తో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాల్సి న అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంపై చట్టం చేసేలా తాము పార్లమెంట్‌ను ఏ విధంగా ఆదేశించగలమని ప్రశ్నిస్తూ ధర్మాసనం వ్యాజ్యాన్ని కొట్టేసింది.

## తెలుగు రాష్ట్రాల రైల్వే వైద్యాధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న వైద్యాధికారులను బదిలీలు సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎం.ప్రభావతి గజలక్ష్మి నుంచి నైరుతి రైల్వే జోన్ పరిధిలోని హుబ్లీ డివిజన్‌కు బదిలీకాగా, ఆమె స్థానంలో నాందేడ్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో అదనపు సిఎంఎస్‌గా పని చేస్తున్న డాక్టర్ యస్.వేణుగోపాల్‌రెడ్డిని గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రి సిఎంఎస్‌గా నియమించారు. అలాగే రైల్వే జోనల్ కేంద్రంలో ఎసిఎండిగా పని చేస్తున్న ఎవిఎస్‌కె ప్రసాద్‌ను దక్షిణ మధ య రైల్వే చీఫ్ హెల్త్ డైరెక్టర్‌గా సర్దుబాటు చేశారు.

## రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గం పనులు - పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనలో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీరట్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందుకు ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ తెలిపింది. గుంటూరు-సికింద్రాబాద్- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌తోపాటు, గుంటూరు-ద్రోణాచలం- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైళ్లను, కర్నూలు సిటీ- నంద్యాల- కర్నూలు సిటీల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 23వరకు రద్దు చేశారు.

## విజయవాడ కేంద్రంగా రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ సేవలు ప్రారంభం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు కంప్లైంట్ అథారిటీ(ఎస్‌పీసీఏ) విజయవాడ కేంద్రంగా తన సేవలను ప్రారంభించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవి, చైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారులు బత్తిని శ్రీనివాసులు, కెవీవీ గోపాలరావు, విశ్రాంత ఐఎఎస్ అధికారి బి.ఉదయలక్ష్మి సభ్యులుగా ఉన్నారు. ఈ సంస్ద విజయవాడలోని కానూరు కనకదుర్గానగర్ 3వ లైన్‌లో కార్తికేయ రెసిడెన్సీలో సంస్ద కార్యాలయం ఏర్పాటు చేసారు ఈ సంస్ద సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ఎస్‌పీసీఏ చైర్మన్ జస్టిస్ జె.ఉమాదేశి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎస్‌పీసీఏ సేవలను అందిస్తుంది. రీజీయన్లువారీగా జిల్లా పోలీసు అథార్టీలు(డీపీసీఏ) రీజియన్ల వారిగా ఇప్పటికే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. విశాఖపట్టణం రీజియన్ పరిధిలో ఆ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లో డీపీసీఏ చైర్మన్ ఏవీవీ వరప్రసాద్‌కు 9959077664కు ఫిర్యాదు చేయవచ్చు. రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో జిల్లా యూత్ ట్రైనింగ్ సెంటర్లో డీపీసీఎ చైర్మన్ ఆర్‌జే విశ్వనాధంకు 9441270309 ఫోన్‌నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చు. గుంటూరు రీజియన్ పరిధిలో కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో డీపీసీఏ చైర్మన్ కెవీ రమణారెడ్డికి ఫిర్యాదు 9490668758కి చేయవచ్చు. డీఎస్పీ స్థాయి అధికారుల వరకు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ(ఏపీసీఏ). ఆపై స్థాయి అధికారులపై వచ్చే ఫిర్యాదులను రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ విచారిస్తుంది.

## గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలకు పరిష్కారం

### సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు

**విజయవాడ, మార్చి 14, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రేడ్ 2 విఆర్‌ఓల ప్రొబిషన్‌కి సంబంధించి సర్వే ఎగ్జామ్స్, సిపిటి పాస్ కాని వారికి సర్వే ఎగ్జామ్, సిపిటి పాస్ కావడానికి ఒక సంవత్సర సమయమిస్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలవనున్నాయి. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు 800 మంది గ్రేడ్ 2 విఆర్‌ఓల ప్రొబిషన్ డిక్లేర్ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడులు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## సిద్ధమవుతున్న తెప్ప - సర్వాంగసుందరంగా భగవంతుని రూపాలు, విద్యుద్దీపాల అలంకరణలు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదు రోజులు తెప్పలపై విహరించనున్నారు. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలకు అవసరమైన తెప్పను టిటిడి ఇంజనీరింగ్, విద్యుత్ విభాగం సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే తెప్పను సిద్దంచేసిన అధికారులు తెప్పపై స్వామివారిని కొలువు దీర్చకముందుగానే దేవతామూర్తుల ప్రతి రూపాలు, విద్యుద్దీపాలంకరణల సెట్టింగ్ పనులు మొదలుపెట్టారు. గత రెండు రోజులు తెప్ప రూపుదిద్దుకుంటోంది. మరో వారంరోజులు ఉండటంతో నాలుగురోజుల్లో పూర్తిగా తెప్పను సిద్ధంచేసి ట్రయల్‌రన్ నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో ఐదురోజులుపాటు రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణీనీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## ఎన్నికల కోడ్ వస్తే వెంకన్నదర్శన సిఫార్సులేఖలు రద్దు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబం ధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు. ప్రజాప్రతినిధులు తది తరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు.

అయితే ఎన్నికల నోటి ఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా విచ్చేస్తేనే వారికి స్వామివారి దర్శనం కల్పించాలని పాలకమండలి నిర్ణయించింది. పాలకమండలి తీసుకున్న నిర్ణయంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తక్షణం సిఫార్సు లేఖల స్వీకరణ రద్దవుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా తిరుమలకు వచ్చే సిఫార్సు లేఖలు, విఐపిభక్తుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టనుంది.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణా ప్రజాప్రతినిధులు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వర స్వామిని గురువారం ఉదయం తెలంగాణా ఎమ్మెల్సీ సత్యవతి, ఎమ్మెల్యేలు అనిరుద్‌రెడ్డి, రాజేశ్వర్ కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలుగురాష్ట్రాల్లోని ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు

## బంగారుదేవుడి చెంత బంగారు భక్తుడు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** బంగారుదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి రావడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన కొండ విజయకుమార్ వ్యాపారవేత్త, తన ఒంటినిండా బంగారుతో తయారుచేసిన ఆభరణాలు ధరించి గరువారం సాక్షాత్తు బంగారుదేవుని దర్శనానికి రావడంతో తోటి భక్తులను సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తాడు. బంగారు ఆభరణలు దరించి స్వామివారిని దర్శనం చేసుకున్నాడు.



## 176 కిలోల గంజాయి పట్టివేత - ఒకరు అరెస్టు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రత్తిపాడు, మార్చి 14, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించి 176 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ తెలిపారు. ప్రత్తిపాడు ఎస్ఈబీ స్టేషన్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిర్లంపూడి మండలం కిష్ణవరం టోల్ గేట్ వద్ద సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన తనిఖీలు నిర్వహిస్తుండగా తుని నుంచి రాజమహేంద్రవరం వైపు వ్యాన్‌లో గంజాయిని అక్రమంగా తరలించడాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు.

SMFG INDIA CREDIT COMPANY LIMITED
(formerly Fullerton India Credit Company Limited)
[illegible]

## తిరుపతిలో పొలిటికల్ రగడ!

### చిత్తూరు ఆరణి శ్రీనివాసులు గోబ్యాక్ అంటూ వెలిసిన హోర్డింగ్స్




**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంలో అటు టిడిపి, ఇటు జనసేన పార్టీల మధ్య కుదిరిన పొత్తుతో రాజకీయ రగడ మొదలైంది. తిరుపతి టిడిపికి టిక్కెట్ వస్తుందని భావించిన ఆ పార్టీ శ్రేణులు చివరకు వర్గపోరుతో అధిష్టానం జనసేన పార్టీకి కేటాయించింది. అయితే ఇక్కడ ఆ పార్టీకి సరైన అభ్యర్థి లేకపోయారు. ఈ నేపథ్యంలో మారిన సమీకరణలతో బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన తరుపన తిరుపతి టిక్కెట్ ఆశించి పవన్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. అయితే తొలినుండి తిరుపతిలో టిడిపి శ్రేణులు బలంగా పనిచేస్తూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైనా, ఆధిపత్యపోరుతో ఇక్కడ బలమైన బలిజ సామాజిక వర్గం అభ్యర్థినే నిలపాలని భావించారు. ఈదశలో తిరుపతిలో జనసేన పార్టీకి అభ్యర్థి లేకపోయారు. చిత్తూరు నుండి శ్రీనివాసులు తీసుకువచ్చి ఇక్కడ పోటీచేయించాలనేది ఆ పార్టీ నిర్ణయం. గురువారం రెండో విడత టిడిపి అభ్యర్థుల ప్రకటనలో కూడా తిరుపతి టిక్కెట్ ప్రకటించలేదు. ఈ దశలో స్థానికేతరుడైన శ్రీనివాసులును తిరుపతిలో పోటీచేయించడం మంచిది కాదని, ఆయనను అసలు ఇక్కడ రాకుండా తిరుపతిలో అనేక కూడళ్ళలో బలిజ వర్గానికి చెందిన టిడిపి, జనసేన నేతలు గోబ్యాక్ అంటూ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు తిరుపతి టిక్కెట్ స్థానికులకు ఎవరికి దక్కుతుందనేది మళ్ళీ మొదటికొచ్చింది. కాగా 1983 వ సంవత్సరం నుండి ఏకంగా టిడిపి, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థులే పోటీచేస్తూ వచ్చారు. 2012లో ఉప ఎన్నికల్లో వైసిపి తరపున ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పోటీచేసి గెలుపొందారు. ఇప్పటికే అధికార పార్టీనుండి పోటీలో సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కుమారుడు నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పోటీ ఖరారైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలో స్థానిక(లోకల్)స్థానికేతరులు(నాన్‌లోకల్)అనే విబేధాలు మొదలయ్యాయి. టిడిపి, జనసేన పార్టీల అధినేతలు తిరుపతి వాసుల ఆవేదన అర్థం చేసుకుని మనసు మార్చుకుంటారో లేక వ్యతిరేకవర్గంతో ముందుకు నడుస్తారనేది రెండు రోజుల్లో తేలిపోనుంది. గోబ్యాక్ హోర్డింగ్‌లు ఇరు పార్టీల్లో చిచ్చుపెట్టేస్థాయికి చేరాయి.

## నేడు కడపలో వైఎస్ వివేకా కుమార్తె సునీత ఆత్మీయ సమావేశం

### భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం ప్రకటించే అవకాశం

**కడప ప్రభాతవార్త బ్యూరో:** దివంగత నేత మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత నేడు కడపలోని జయరాజ్ గార్డెన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. తన తండ్రి మరణించి నేటితో 5సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ఈసమావేశం నిర్వహిస్తుండటంతో ఈసమావేశానికి ఓ ప్రత్యేకత సంతరించుకుంది. ఈసమావేశంలో ఆమె తల్లి వైఎస్ సౌభాగ్యమ్మ, భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మేనమామ నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి తదితర కుటుంబ సభ్యులు హాజరు కాకున్నారు. అంతేకాకుండా కడప జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్ వివేకా అభిమానులు మరియు అనుచరులు అందరికి ఆహ్వానాలు పంపిన నేపత్యంలో ఈసమావేశానికి ఒక ప్రత్యేకత వచ్చినట్లు అయ్యింది. వివేకా మరణించి 5సంవత్సరాలు తరువాత ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుండటంరాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తన సోదరుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయవద్దు అంటూ ఇటీవలె ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సునీత కోరిన విషయం అందరికి తెలిసిందే,. ఈనేపథ్యంలో నేడు జరిగే సమావేశానికి ప్రత్యేకత లేకపోలేదు. అంతేకాక ఈసమావేశంలోనే రాజకీయ రంగప్రవేశం చేస్తారని చేస్తే ఏపార్టీలోకి వెళ్తారో అని ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్న దానిపై చర్చకు తెరలేవనుంది. వైఎస్ షర్మిలతో కలిసి మెలసి ఉండటంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లవచ్చనే చర్చ కూడా నడుస్తోంది. ఒకవేళ తెదేపాలోకి వెళ్లి పోటీ చేస్తారా లేకపోతే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తారా అన్న సందేహం కూడా వీడనుంది. ఇప్పటికే అధికార పార్టీ తో తప్ప మిగిలిన పార్టీల పెద్దలతో సంప్రదింపులు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం,. కడప ఎంపీకి పోటీచేస్తారా లేక పులివెందుల అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తారా అన్నదానిపై ఎటువంటి స్పష్టత లేదు. ముఖ్యంగా వైకాపా నేతల్లో సునీత పోటీచేసే అంశంపై టెన్షన్ నెలకొని ఉంది. అయితే సునీత పోటీచేయడానికి అవకాశం లేదన్న విషయం కూడా వినిపిస్తోంది. అందుకు కారణం ఆమెకు అమెరికా పౌరసత్వం కలిగి ఉండటమే, ఇప్పటికే పౌరసత్వం రద్దుకోసం అమెరికాలో దరఖాస్తు చేసుకున్నట్లు మనరాష్ట్రంలో ఎన్నికల నోటిపికేషన్ సమయానికి పౌరసత్వం రద్దు అయితే ఆమె స్వయంగా బరిలోకి దిగనుంది.

ఒకవేళ రద్దు కాకపోతే ఆమె తల్లి సౌభాగ్యమ్మను పోటీలోకి నిలిపే అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ అంశాలకు నేడు జరిగేసమావేశం ఒక సమాధానం ఇవ్వనుంది. ఇన్ని సందేహాలలో ఈప్రత్యేక సమావేశంలో సునీత తన అనుచరులతో కలిసి తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.


వార్త

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు,
అపజయం మరణమూ కాదు.
రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.

-డబ్ల్యు.ఎమర్సన్

# బెడిసికొడుతున్న దౌత్యబంధం!

ఏ దేశంతో అయినా ఉన్న దౌత్యబంధం తెగిపోయేందుకు చిన్నపాటి సమస్య పెనుముప్పుగా మారుతోంది. నిన్నమొన్నటివరకూ మిత్రులుగా ఉన్నదేశాలు నేడు బద్ధశత్రువులుగా మారిపోతున్నాయి. పొరుగుననే ఉన్న పాకిస్థాన్ ఎప్పటికీ కూడామనకు శత్రువుగానే కొనసాగుతోంది. ఇక దౌత్య, వాణిజ్యరంగాల పరంగా మిత్రులుగా ఉన్నదేశాలు సైతం ఇటీవలికాలంలో దౌత్యబంధానికి విడాకులిచ్చేస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తర అమెరికా దేశం కెనడాపరంగా చూస్తే ఇదేకొనసాగుతోంది. ఆ దేశంలో భారత్ నిషేధించిన ఉగ్రవాద నాయకుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌స్థావరంగా పనిచేయడం ఎంతో కాలంగా అతడిని రప్పించేందుకు భారత్ కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఏడాది క్రితమే గుర్తుతెలీని వ్యక్తులు అతడిని అతిసమీపం నుంచే కాల్చిచంపారు. ఈ సంఘటన అటుంచితే ఇప్పుడు నిజ్జర్ హత్య భారత్ కెనడా దేశాల బంధాన్ని దెబ్బతీస్తుందనే చెప్పాలి. ఖలిస్తానీ నేతహత్యలో భారత దర్యాప్తుసంస్థలు ఆదేశ భాషలో చెప్పాలంటేభారత ఏజెన్సీల హస్తంఉందని ఆదేశ పార్లమెంటు సాక్షిగాకెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ప్రకటించేసారు. ఎలాంటి ఆధారాలున్నాయో చూపించాలని కొన్ని మిత్రదేశాలు కోరుతున్నా కెనడాకు మాత్రం అవేమీపట్టలేదు. ఇప్పటికీ అదేవైఖరితో కొనసాగుతోంది. అంతేకాకుండా ఆ దేశంలో రెచ్చిపోతున్న భారత్ నిషేధిత ఖలిస్తానీ వాదులను అరికట్టడంలోకూడా విఫలమవుతోంది. ఒకదశలో ఈ వాదాన్ని ఆదేశపాలకులే పెంచిపోషిస్తున్నారా అనేస్థాయిలో అక్కడ వీరిచేష్టలు కనిపిస్తున్నాయి. నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని,మరొక దేశ సార్వభౌమత్వాన్ని కించపరిచే హక్కు ఇతర దేశాలకులేదని వాదించింది.అయినా కూడా నిజ్జర్ హత్యలో భారత్‌ఏజెన్సీల పాత్రఉందంటూ కెనడా ప్రధాని అదేపనిగా పేర్కొంటుండటం చూస్తుంటే కావాలనే భారత్‌పై బురదచల్లుతున్నట్లుగా ఉంది.కెనడాకు అత్యంత మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ నిలదీసింది. భారత్‌పై చేసిన ఆరోపణలకు మీవద్ద ఆధారాలున్నాయా? అని ప్రశ్నించినా అందుకు బదులు చెప్పని కెనడా పాలకులు ఖలిస్తానీ వాదులను మాత్రం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. రెండురోజుల క్రితమే భారత దౌత్య కార్యాలయం ఎదుట నిషేధిత ఖలిస్తానీవాదులు చేసిన నిరసన ప్రదర్శన ఇందుకు సాక్ష్యంగామారింది.బ్రిటిష్ కొలంబియాలోని ఒక గురుద్వారా వద్ద నిషేధిత ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ చీఫ్, మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదనేతగా ఉన్న నిజ్జర్‌ను గుర్తుతెలీని దుండగులు హత్యచేసారు. దీనిపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయికూడా. అంతేకాకుండా భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించింది. అందుకుప్రతిగా భారత్‌సైతం మనదేశంలోని కెనడా దౌత్యవేత్తలందరినీ రెండురోజుల్లో విడిచివెళ్లిపోవాలని, దౌత్యసిబ్బందితోసహా అందరూ దేశం వీడివెళ్లిపోవాలని ఆదేశించింది. పరిమితికి మించిన సిబ్బంది ఉండటంతోపాటు వారంతా భారత అంతర్గత వ్యవహారాల్లో మితిమీరిన జోక్యంచేసుకుంటున్నారని భారత విదేశాంగశాఖ చురకలు వేసింది. అందుకే బహిష్కరణ వేటు వేయకతప్పలేదని అంతర్జాతీయ సమాజానికి వివరణ కూడా ఇచ్చుకుంది. అంతేకాకుండా ఫైవ్ ఐస్‌పేరిట ఉన్నఅమెరికా, బ్రిటన్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా,న్యూజిలాండ్ దేశాల సమిష్టి నిఘావ్యవస్థలో ఒకదేశం నిజ్జర్ హత్యపై భారత ఏజెంట్ల పాత్ర గురించి కెనడాకు సమాచారం ఇచ్చిందన్న తాజా వార్తలు రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత దెబ్బతీసిందనే చెప్పాలి. అందువల్లనే ఇప్పుడు రెండు దేశాలకు మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ జోక్యంచేసుకుంది. ఆధారాలు చూపించాలన్న ప్రశ్నలకు ఎలాంటి జవాబులులేవు. కేవలం గుడ్డకాల్చి నెత్తినవేసిన చందంగా కెనడా వైఖరి కొనసాగుతున్నది.అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా కెనడా గడ్డపై జరుగుతున్న నిరసన ఆందోళనలను కట్టడిచేయలేని స్థితిలోఉంది. ఇందుకు ప్రభుత్వంపై ఖలిస్తానీల పెత్తనం పెరిగిందా అన్నప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. సాక్షాత్తూ భారత రాయబార కార్యాలయం ఎదుటచేస్తున్న నిరసన ప్రదర్శనలనుసైతం నిలువరించలేని స్థితిలోకెనడా ప్రభుత్వం ఉందంటే భారత్‌పై విషం చిమ్ముతుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. సహజంగానే కెనడాలో ఖలిస్తానీ వాదులు ఎక్కువ మంది ఉన్నట్లు భారత్ నిఘావేగులు ఎప్పటి నుంచో దృష్టిసారించారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు కూడాఇచ్చారు.అందుకు తగినట్లే నిజ్జర్ గతంలో చేసిన హెచ్చరికలు కూడా ఉన్నాయి.భారత్‌కు వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నట్లు భారతవేగులు సమాచారం సేకరించారు. వీటన్నింటినీ కలగలిపిభారత్‌కు అప్పగించాలన్న విజ్ఞప్తినికూడా కెనడా పెడచెవినపెట్టింది. అంతేకాకుండా నేరుగా నిజ్జర్ హత్య భారత దర్యాప్తు సంస్థలపనే అంటూ అక్కసువెళ్లగక్కింది. ఇదేమీసాదాసీదా వ్యక్తులు చేసిన ఆరోపణకాదు.సాక్షాత్తూ ఒకదేశ ప్రధాని చేసిన వ్యాఖ్యలు. కాబట్టే ప్రపంచదేశాలు ఇప్పుడు కెనడా ప్రధాని వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుని ఆధారాలు కోరుతున్నాయి. ఏదిఏలా ఉన్నా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింతగా మెరుగుపడాలంటే సునిశిత సమస్యలపై సంయమనంతో వ్యవహరించాల్సినఅవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా బయటి నిఘాశక్తులు సమాచారం ఇచ్చాయని పేర్కొంటూ ఒకదేశంపై ముందూ వెనుకా చూడకుండా బురదచల్లే వ్యాఖ్యలు చేయడంఅనేది ఆదేశ తొందరపాటు చర్యలు గానే భావించాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. దెబ్బతింటున్నదౌత్య బంధాన్ని చక్కదిద్దుకోకపోతే ఏదేశ ప్రతిష్టఅయినా అంతర్జాతీయ వేదికపై మసకబారుతుందని నిస్సందేహంగా అంగీకరించాల్సిన విషయం.



ఇతరులలో మంచిని చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.

సోక్రటీస్



ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు ఉండవు.

ఆస్కార్ వైల్డ్

# పెరుగుతున్న నిరుద్యోగాన్ని నియంత్రించడమెలా?

***స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పు కొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.***



ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతుంది. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.నిరుద్యోగసమస్య తీవ్ర దృష్ట్యాపాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10వేల మందికిపైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు,కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతిపెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి,హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ బీతావాహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పనిచేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్లడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్,తదితర దేశాలలో పనిచేస్తూ తమ కుటుంబాలకు వేలకోట్ల రూపాయలు పంపుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాటపడుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేలకొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలులేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లిన





వారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్ధాకలితో అలమటిస్తూ అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్న వారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబరు 2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024-25లో మనదేశం 7.3 శాతం అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు,శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే, ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్లదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసుగల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అదివారిలో నైరాశ్యానికి, అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్‌పథకాన్ని ప్రకటించగావేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీతభత్యాలు, పింఛను వీరికిరావు. అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ల తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పనిచేయాల్సి ఉంటుంది. రైల్వే ఉద్యోగాల కోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారితీసింది.ఆరేళ్ల క్రితం 35వేల ఉద్యోగాలకోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారితీసింది.ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లు సహా 23లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి.దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6 శాతం. నగరాలు,పట్టణాలలో 15-19 ఏళ్ల ఉద్యోగార్థుల రేటు అంతకు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి. నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేకసమస్యలకు దారితీస్తున్నది. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు,నగరాల్లో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే ఎక్కువ, మహిళలు అధికం. 2019-20లో 22 శాతంగా ఉన్న ఈ పనులు 2022-23లో 24 శాతానికి పెరిగినట్లు పరిశీలనలో తేలింది. భారత ప్రభుత్వంలో మంజూరైన పోస్టులు 40లక్షలు కాగా, ప్రస్తుతం 30 లక్షల ఉద్యోగులే పనిచేస్తున్నారు. సివిల్ సర్వీసులలో 1,365 ఐఎఎస్, 703 ఐపిఎస్, 1042 ఇండియన్ ఫారెస్ట్ పోస్టులు, ఐఆర్ఎస్ పోస్టులు 301 ఖాళీగా ఉన్నాయి. హోంశాఖలో 1,14,245, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్, ఢిల్లీ పోలీసు శాఖలలో గ్రూప్ ఎ పోస్టులు 3,075,గ్రూప్ బి పోస్టులు 15,861 పోస్టులు, గ్రూప్ సిలో 95,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.రైల్వేలో 2.63 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల పలు దఫాలుగా 1.39 లక్షల పోస్టులు భర్తీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 లక్షల ఉద్యోగులు ఉన్నారు. వారిలో 5.6 లక్షల రెగ్యులర్, 1.3 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్నారు. రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్నారు. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఢిల్లీ రాష్ట్రాలలో నిరుద్యోగులు అధికం. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు కొంతైనా ఊరట కలుగుతుంది. నైపుణ్యశిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తే మరికొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలి. ●

# మూడు పార్టీల పొత్తుతో చరిత్ర పునరావృతం!

**తిప్పినేని రామదాసప్ప నాయుడు**

ఆంధ్రప్రదేశ్ 2014 చరిత్ర పునరావృతమవుతున్నది. ఆ ఎన్నికలలో బిజెపి, జనసేన, టిడిపి, కలిసి ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ కూటమి వై.యస్.ఆర్.సి.పిని ఓడించి అప్పుడు అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున ఎవరినీ పోటీకి దింపలేదు. ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపి, బిజెపి అభ్యర్థులు గెలవడానికి పూర్తిగా మద్దతు ఇచ్చి మనస్ఫూర్తిగా ప్రచారం చేశారు. కాలక్రమేణా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడమేగాక విడిపోయిన రాష్ట్రానికి అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని టిడిపి, యన్.డి.ఏ కూటమి నుంచి వైదొలగింది. అదే సమయంలో రాజధాని భూముల విషయంలో ఇతరాత్ర కొన్ని అంశాలలో టిడిపికి, జనసేనకు అభిప్రాయ బేధాలు వచ్చాయి. నాలుగుసంవత్సరాలు కలిసి పనిచేసిన మూడుపార్టీలు 2018లో విడిపోయాయి.ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం మొండిచెయ్యి చూపినందుకు అటు బిజెపి మీద, రాష్ట్రంలో తెలుగుతమ్ముళ్లు అనుసరిస్తున్న అవినీతి కార్యక్రమాలకు విసుగు చెందిన పవన్‌కళ్యాణ్ రెండు పార్టీలను ఉతికేశాడు. సిపిఐ, సిపిఐ(యం) పార్టీలను ఇతర కొన్ని సంస్థలను కూడకట్టుకొని జనసేన పార్టీ 2019 ఎన్నికలలో పోటీ చేసింది. ఓట్లను చీల్చింది, సీట్లను రాబట్టుకోలేకపోయింది. ఒక ఎమ్మెల్యే సీటును మాత్రమే దక్కించుకోగలిగింది. అనేక అంశాలు కలిసి రావడం




తో 2019 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ఘనవిజయం సాధించింది. అయితే రాష్ట్రప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారైంది. వైయస్‌ఆర్‌సిపి పాలకులు ఆర్థికంగా పాతుకుపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకఓట్లు చీలిపోకూడదు అని మొదట పవన్‌కళ్యాణ్ భావించారు. విజ్ఞతతో వ్యవహరించి సాధ్యాసాధ్యాలను గుర్తించి బలమైన క్యాడర్ పార్టీ అయిన టిడిపితో పొత్తు కోసం ముందుకు వచ్చారు. వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన యేడాది కాలానికే జనసేన బిజెపితోపొత్తు పెట్టుకొని ముందుకుసాగింది. బలవంతుడైనటు వంటి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని దించడానికి టిడిపి జనసేన, బిజెపిలు పొత్తు పెట్టుకోవాలంటూ అనేకసార్లు పవన్ కళ్యాణ్ జాతీయస్థాయి బిజెపి పెద్దలకు చెబుతూ వచ్చారు. కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా తమ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకొని జగన్‌కు పడిపోయిన గ్రాఫ్‌ను గుర్తించారు. మళ్లీ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యే సూచనలు కన్పిస్తుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా దూరదృష్టితో భవిష్యత్ అవసరాల కోసం బిజెపితో పొత్తుకు సైఅన్నారు.మొత్తంమీద ఈ మూడు పార్టీల కలయిక ద్వారా మళ్లీ ఈ 2024లో నాటి2014 చరిత్ర పునరావృతం కాబోతున్న మాటవాస్తవం.ఎపి ప్రజలచూపు మార్పు వైపు అనేవిధంగా పరిస్థితులు మారినందున నేటి అరాచక పాలన, అవినీతి పాలన, విధ్వంసాల పాలనకు ప్రజలు స్వస్తి చెబుతూ ప్రజాపాలన కోసం 'సిద్ధం' అయ్యారు. ●

# వినియోగదారుల హక్కుల సాధనలో ఆధునిక పరిజ్ఞానం


**మోటె చిరంజీవి**

మనం కొనే చాలా వస్తువులకు రసీదులు ఉండవు. ఒకవేళ ఉన్నా మనం వాటిని అలా చూసి ఇలా పడేస్తాం. అయితే ఈ చిన్న కాగితం ముక్క చాలా పవర్‌ఫుల్ అన్న విషయం చాలా మందికి తెలియదు. ఓ వినియోగదారులుగా మీ హక్కులను రక్షించే శక్తి ఈ రసీదులకు ఉంటుంది. వస్తువులను కొని ఇంటికెళ్లి చూసుకునే సరికి అది నకిలీది అని తెలినా ఏమీచేయలేని పరిస్థితి. మనలో చాలా మంది సాధారణంగా డబ్బు ఇచ్చిపొందే సేవ లేదా వస్తువులో ఎలాంటి లోపంలేకుండా పొందే హక్కు వినియోగదారులకు ఉంటుంది. ఈ మధ్య ఆన్లైన్‌లో షాపింగ్ ఎక్కువైపోయింది. బుక్ చేసినటువంటి ఆర్డర్ ఇంటికి వచ్చినప్పుడు మనం అందుబాటులో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. దాన్ని మన పక్కింటి వారికి ఇవ్వమని చెప్తాము. అలా కూడా కొంత ఇబ్బంది జరుగుతుంది. వినియోగదారులకు వారికి ఉన్న హక్కులపై అవగాహన చాలా తక్కువ. మార్కెట్ విస్తరణ పెరిగింది. దాదాపు అన్ని నిత్యావసర వస్తువులను, సేవను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మోసాలు జరిగిన సందర్భాల్లో వినియోగదారులు న్యాయపోరాటం చేసి తమ హక్కులను కాపాడుకోవాలి. ఇది జరగాలంటే అసలు వాళ్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. అమ్మకందారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్నహక్కు. ఈ పోరాటంలోఅమ్మకందారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుంది. దాని కంటే ముందు కొనే వస్తువుల్లో లేదా సేవల్లో నాణ్యత, స్వచ్ఛత, ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని వినియోగదారులు ముందుగా తెలుసుకోవాలి.ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 15న నిర్వహించబడుతుంది. వినియోగదారులకు వస్తువుల నాణ్యత, సామర్థ్యం,స్వచ్ఛత, ధర,ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం కోసం ఈ దినోత్సవం జరపబడుతుంది. 1962మార్చి 15 అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించారు. 1982లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘం ప్రాంతీయ సంచాలకుడైన అన్వర్ ఫజల్ మార్చి 15తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించగా, ప్రపంచవ్యాప్తంగా 1983 మార్చి 15నుండి ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. 1989 మార్చి 15న భారత ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రకటించింది. వినియోగదారులు వారి అవసరాలకోసం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి మేధస్సు అనేది ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో వ్యక్తపరుస్తారు. 2024 థీమ్ కృత్రిమ మేధస్సు ఎక్కువగా ఉత్పత్తులు, సేవలను రూపొందిస్తున్నందున, వినియోగదారు హక్కులను గౌరవించే నైతికత కోసం ఈ థీమ్‌ను ఉపయోగిస్తారు. వినియోగదారుల రక్షణ కోసం కృత్రిమ మేధస్సును ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాన్ని ఈ సంవత్సరంలో తీసు



కొని, వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన మేధస్సుతో పనిచేయాలనే థీమ్‌ను 2024 వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తీసుకోవడం జరిగింది. వినియోగదారుల హక్కులు, వినియోగదారుల రక్షణ, సాధికారతపై ప్రపంచ అవగాహన పెంచుతుంది. 100కి పైగా దేశాలలో 200 మంది వినియోగదారులు న్యాయవాద సభ్యులతో, ఈ ప్రపంచ సహకార దినోత్సవాన్ని సమన్వయం చేసుకోవడంలో కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ పని చేస్తుంది. గత సంవత్సరం,క్లీన్ ఎనర్జీకి పరివర్తనలో వినియోగదారులను రక్షించడానికి, ఎనర్జీలీడర్‌లను ఒకచోట చేర్చారు. 2022లో, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు సరసమైన డిజిటల్ ఫైనాన్స్‌కోసం పిలుపు నిచ్చింది. ఈ సంవత్సరం,కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచ వినియోగదారుల హక్కులదినోత్సవం 2024కి థీమ్‌గా'వినియోగదారుల కోసం సరసమైన, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఎంపిక చేసింది. ఉత్పాదక ఏఐలో పురోగతి డిజిటల్ ప్రపంచాన్ని తుఫానుగా తీసుకుంది. పని చేసే విధానం, కమ్యూనికేట్ చేయడం, సమాచారాన్ని సేకరించడం, మరెన్నో విషయాలలో ప్రజల జీవితాలపై అపారమైన ప్రభావం చూపేలా సాంకేతికత సెట్ చేయబడింది. ఇది వినియోగదారుల భద్రత, డిజిటల్ ఫెయిర్‌నెస్‌పై కూడా తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. తప్పుడు సమాచారం, గోప్యతా ఉల్లంఘనలు, వివక్షతతో కూడిన పద్ధతులు ఆందోళనలు, అలాగే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్‌లు తప్పుడు సమాచారాన్ని ఎలా వ్యాప్తిచేయగలవు, వాటిని నివారించడానికి ఏం చేయాలి అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సుకోసం, ఇతర సమస్యలను పరిష్కరించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంఅంతిమ లక్ష్యం వినియోగదారులకు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి, అవసరమైన మొత్తం సమాచారాన్ని కలిగి ఉండేలా చూడడం. ఈ రోజు చరిత్ర ఆసక్తికరమైనది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ఏటా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తుంది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ అనేది 1960లో స్థాపించబడిన వినియోగదారుల సంస్థల ప్రపంచ సమాఖ్య, ఈ సంస్థ వినియోగదారుల కోసం స్వతంత్ర, ప్రభావవంతమైన వాయిస్‌గా స్థాపించబడింది. వినియోగదారుల అనుభవాలను అర్థం చేసుకోవడానికి సోషల్ మీడియా ప్రచారం ద్వారా జనరేటివ్ ఏఐ చాట్‌బాట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వినియోగదారుల విశ్వాసానికి పునాదిని నిర్మించాలి. హానికరమైన పద్ధతులను తగ్గించడానికి, విధానపరమైన నిర్ణయాలు ఎక్కడ అవసరమో గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలి. వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా, ఆస్తి, ప్రాణనష్టం కలిగించే విధంగా ఉన్నా ఆ వస్తువు అమ్మినవారిపై ఫిర్యాదు చేసి తమహక్కు కాపాడుకోవడమే వినియోగదారుల హక్కుల్లో ఉండే మొదటి అంశం. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా అది 1987డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదుచేసే అవకాశాన్ని కల్పించారు. ఫిర్యాదును 48గంటల్లో స్వీకరించి వాటిని నెలరోజుల్లో పరిష్కరించే విధంగా సూచనలు చేశారు.వీలైతే ఫాస్ట్‌ట్రాక్ ప్రాతిపదికన ఫిర్యాదులనుపరిష్కరించే కీలకసంస్కరణలు సూచించారు.వస్తువు ఉత్పత్తి చేసే కంపెనీలు,వాటిపై జవాబుదారీతనం ఉండే విధంగా చట్టంలో అనేకఅంశాలనుజోడించారు. వినియోగదారులకు ఉండే హక్కులు,వాటిని పరిష్కరించుకునే మార్గాలను స్పష్టంగా పేర్కొన్నారు.వస్తువు కొన్నచోటే కేసు వేయాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా వేసే అవకాశం కల్పించారు. ఇలా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినియోగదారుల హక్కులను సాధించే దిశగా డిజిటల్ వ్యవస్థ, సోషల్ మీడియా, కొత్త కొత్త సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.వీటి ద్వారానే వినియోగదారుల కేసులను త్వరగాపరిష్కరించడం జరుగుతుంది. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**వేసవిలో** ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం ఉందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎల్-నినో కారణంగా ఆర్థిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతోపాటు,వడగాల్పుల ఉధృతి నెలల తరబడి కొనసాగేఅవకాశం ఉందన్నసదరు హెచ్చరికల పట్ల ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతో పాటు,దక్షిణ భారతదేశంలోని అనేకరాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనబడుతూ కొన్ని ప్రాంతాలలో గరిష్ఠ 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు ప్రభుత్వాలు ముందస్తుగా సిద్ధంచేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరావరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీపథకంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టిసారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే వారిని ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ముప్పును అరికట్టండి

**గ్రామాలు,** పట్టణాలు, నగరాలు ఎక్కడ చూసినా రోడ్లకు ఇరవైపులా ప్లాస్టిక్‌వ్యర్థాలు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి ఇవి చేస్తున్న హాని అంతా ఇంతా కాదు. రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్ వస్తువుల పునర్వినియోగంపైప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## బిటి రోడ్లు వేయాలి

**జోగుళాంబ** గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు.అలాగే ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామీణ రోడ్లను బిటి రోడ్డులుగా మార్చాలి.

-అరుణ్, జోగుళాంబ, గద్వాల జిల్లా

## ఎగుమతులు పెంచాలి

**భారత** దేశపు విదేశాంగవిధానంలో మరో కులికితురాయ్ చేరింది. ఎకనామిక్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ట్రేడ్ అండ్ పార్టనర్ షిప్అగ్రిమెంట్ కుదరడంద్వారా అసోసియేషన్‌లోని స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే లిచిన్ స్టిన్ లాంటి దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం కుదరడం మన దేశపు ఎగుమతులు పెంచుకునే వెసులుబాటు ఉంటుంది అంతమాత్రమే కాదు భారత దేశం ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత పరిశ్రమ ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాలి. అంత మాత్రమే కాదు ఎట్టి పరిస్థితిలోను పంటల ఎగుమతులపై నిర్బంధం విధించరాదు. దేశంలో అతిపెద్ద రెండవ పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమ మళ్లీ గాడిలో పడుతుంది. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలు కాటన్‌హబ్‌లుగా మారే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## పౌరసత్వ సవరణ చట్టం

**భారత** విభజన మతపరంగానే ముస్లిమ్ కారణంగా అమానవీయంగా అశాస్త్రీయంగా జరిగింది. పాకిస్థాన్,బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లు ఉండిపోయాయి. ముస్లిం మేధావులు నివారించినా విభజనజరిగిపోయింది.నాటి నుండిపై మూడు దేశాలు ముస్లిం పాలకులు ఆ దేశాలలో నివసించే హిందువులను మానవత్వంలో ఆదరించకపోవడంతో శరణార్థులుగా భారత్ చేరుకున్న వారికి పౌరసత్వం ఇవ్వడం తప్పవుతుందా. ఇకనైనా అందరూ మానవత్వం, వివేకం ప్రదర్శించి ప్రవర్తించాలి. వారు మారకపోతే భారత్ లౌకికరాజ్యం అనే బ్రాండ్‌ను వదలాల్సి వస్తుంది.

-డా॥ రావెళ్ల వెంకటరామారావు, ఖమ్మం

## పెరుగుతున్న అవినీతి

**తెలంగాణలో** నేటి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆకర్షించిన వార్తలలో హెచ్‌యండిఏ అధికారి ఇంట వేల కోట్ల ఆస్తులు, ఓ అధికారిణి ఇంటబంగారు దుకాణం అన్నవి ప్రధానమైనవి. అంతలేసి ఆస్తులు జమఅవుతున్నవేళ ప్రజలకు న్యాయం చేయడానికి ఏర్పడిన ప్రజాప్రభుత్వాల పాత్ర గురించిన ఆలోచన సహజంగానే వస్తుంది.నాలుగు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చి తమిళనాడు దివంగత నేత్రి నగలు పట్టుకెళ్లమని కోర్టు ఆదేశించిన వార్త కూడా పత్రికల్లో చూశాం. తెలంగాణలో కబ్జా చేసిన భూములలో భవనాలు కూల్చివేత దశకు వచ్చిన వేళ, తమను గెలిపించిన జనంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పక్షానికి జై కొట్టగలనేతలతో ఎంతవరకో అంత వరకే ఉండాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## పార్లమెంటులో రైతుల వాణిగా

# ఇండియా కూటమి సర్కార్!



**నాసిక్, మార్చి 14:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతువాణిగా నిలుస్తుందని రైతాంగపరిరక్షణకు విధివిధానాలను రూపొంది స్తుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. నాసిక్‌లోని

### నాసిక్‌లో రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

చంద్‌వాడ్‌లో రైతుర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్సీపీ శరద్‌పవార్; అధినేత శరద్‌ఫవార్; శివసేన యుబిటి ఎంపి సంజయ్ రౌత్‌లతో కలిసి భారత్ జోడోన్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ర్యాలీలో మాట్లాడారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల వాణిగానే నిలుస్తుందని, వారి ఆకాంక్షల సాధనకు కృషిచేస్తుందని, రైతులకు రుణమాఫీ అమలుచేస్తామని, పంటలబీమా పథకం పునర్‌వ్యవస్థీకరిస్తామని రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకుగాను ఎగుమతి దిగుమతి విధానాలను కూడా రూపకల్పనచేస్తామ న్నారు. జిఎస్టీనుంచి వ్యవసాయాన్ని మినహా యిస్తామని, ఒకే పన్ను వ్యవస్థపై పనిచేస్తామని అన్నారు. వాయనాడు ఎంపి కూడా అయిన రాహుల్ మాట్లాడుతూ కనీసమద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని, స్వామినాథన్ కమిటీ నివేదికలు అమలుచేస్తామన్నారు. దేశంలోని 70శాతం జనాభాకు ఉన్న సంపదతో సరిసమా నంగా కేవలం 20నుంచి 25 మంది సంపన్నుల మధ్యనే ఉన్నదన్నారు. పారిశ్రామికవేత్తలకు నరేంద్రమోడీ ప్రభుత్వం 16 లక్షలకోట్లు రుణాలను రద్దుచేసిందన్నారు. ఈ రద్దుచేసిన రుణాలమొత్తం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి 24 ఏళ్లపాటు ఖర్చుచేయ వచ్చని, 35 వేల కోట్లు ఇందుకు సంబంధించి ప్రతి ఏటా ఖర్చుచేస్తున్నామని అంతకంటే ఎక్కువ మొత్తాన్ని పారిశ్రామికవేత్తలకు రదు చేసిందంటే ఎంఎన్‌రేగాకు ఈమొత్తం 24 ఏళ్ల పాటు వెచ్చించవచ్చని అన్నారు. గత యుపిఎ ప్రభుత్వం 70వేల కోట్ల రైతు రుణాలను రద్దుచేసిందని గుర్తుచేసారు. సంపన్నుల రుణాలను రద్దుచేస్తుంటే రైతుల రుణాలు కూడా రద్దుచేసి లబ్ధిచేకూర్చాలని కోరారు. అగ్నివీర్‌ల నియామకం లోపభూయిష్టంగా ఉందని, పింఛన్, మార్టిర్‌డమ్ హోదా అంటే అమర వీరుల హోదాను తొలగించడం అన్యాయమని, కేవలం ఆరునెలలపాటే వారికి శిక్షణ ఇవ్వడం లోపభూయిష్టంగా ఉందన్నారు. జవాన్‌లను కిసాన్‌లను పరిరక్షించకపోతే ఏదేశం అయినా ప్రగతిసాధించలేదని అందుకే జైజవాన్; జైకిసాన్ నినాదంతో ముందుకువెళ్లాలని అన్నారు.



## వ్యతిరేకతవల్లనే అభ్యర్థులను మార్చిన బిజెపి!

**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశరాజధానిలో పోటీచేసే అభ్యర్థుల జాబితాలను రెండుసార్లు మార్చి మరీ జాగ్రత్తలు తీసుకున్నదంటే బిజెపిపట్ల వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లుగా హైకమాండ్ గుర్తించింది. అందుకోసమే అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేస్తోంది. ఏడుస్థానాల్లో ప్రతి స్థానంపైనా ప్రత్యేక శ్రద్ధను చూపించింది. 2014లో ఢిల్లీలో మొత్తం ఏడుస్థానాలను బిజెపి గెలిచింది. 2019లో కూడా అదే జెండాను ఎగురవేసింది. గెలుపు తప్పదని భావిస్తున్నా ఈసారి ఏడు స్థానాల్లో ఆరు సిట్టింగ్ అభ్యర్థులను మార్చేసింది.

ఇక గాయకుడుగా రాజకీయాల్లోకి వచ్చిన మనోజ్ తివారి ఒక్కడినే కొనసాగించింది. టికెట్లు నిరాకరించినవారిలో హర్ష వర్ధన్, మీనాక్షిలేఖి, రమేష్ బిదూరి, పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలున్నారు. వీరంతా రెండు పర్యాయాలు ఎంపిలుగా గెలిచినవారే. మరొకరు క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గౌతమ్‌గంభీర్, గాయకుడు హంస్‌రాజ్ హాన్స్ ఇద్దరినీ కూడా డ్రాప్ చేసారు. అభ్యర్థుల ఎంపిక కేవలం గెలుపు అవకాశాల ఆధారంగా మాత్రమే జరిగిందని చెపుతు న్నారు. వీరిలో బిదూరి, వర్మలు వివాదాస్పద వ్యాఖ్యలుచేయడంతో పార్టీకి ఇబ్బందులు ఎదుర య్యాయి. ఇక గంభీర్ అయితే ఎన్నికల రాజకీ యాలనుంచి తననుమినహాయించాలని స్వయంగా కోరాడు. గంభీర్ వెనువెంటనే కేంద్రమాజీ మంత్రి హర్షవర్ధన్ కూడా అదేబాటలో నడిచారు. ఈసారి సుష్మస్వరాజ్ కుమార్తె బాన్సురి స్వరాజ్, యోగేంద్ర చందోలియా, హర్ష్‌మల్హోత్రా, ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత రామ్‌వీర్ సింగ్‌బిదూరి, వాణిజ్యసంఘాల నాయకుడు ప్రవీణ్ ఖండేల్వాల్, కమల్‌జీత్ షెరావత్‌లున్నారు. వీరిలో బాన్సురి స్వరాజ్ మినహా ఇతరులంతా సంస్థాగతంగా పార్టీ రాజకీయాల్లో పెరిగినవారే.

ఇక భోజ్‌పురి చిత్రసీమలో వెలుగు వెలిగిన గాయకుడు నటుడు తివారి సమాజ్‌వాదిపార్టీనుంచి ప్రారంభించి బిజెపిలోచేరారు. ఈశాన్యఢిల్లీనుంచి రెండుపర్యా యాలు ఎన్నికయ్యారు. ఢిల్లీ బిజెపికి అధ్యక్షుడుగా కూడా కొనసాగారు. పూర్వాంచల్ ప్రాంతంనుంచి వచ్చిన వలస నాయకుడుగా చెపుతారు. ఉత్తర యుపి, పశ్చిమ బీహార్ ప్రాంతాన్ని పూర్వాంచల్‌గా పిలుస్తారు. ఇక బిజెపి సంగతి అలా ఉంచితే సీట్ల వాటాపంపకాల్లో ఇండియా కూటమి కాంగ్రెస్, ఆఫ్‌ల మధ్య ఖరార యింది. కాంగ్రెస్ మూడుస్థా నాలు, ఆప్ నాలుగు స్థానాల్లో పోటీచేస్తుంది. గత ఎన్నికల్లో ఆప్‌కు 18శాతం, కాంగ్రెస్‌కు 22శాతం ఓట్లు వచ్చాయి. బిజెపికి 57శాతం ఓట్లు వచ్చాయి. 2014లో ఆప్‌కు 33శాతం ఓటుషేర్‌వస్తే కాంగ్రెస్‌కు కేవలం 15శాతం మాత్రమే వచ్చింది.



### బీహార్‌లో బిజెపి ఆధిక్యత

#### అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో పోటీ

**పాట్నా, మార్చి 14:** బీహార్‌లో బిజెపి డామినేషన్ కనిపిస్తున్నది. మొత్తం 40 ఎంపి స్థానాలకుగాను అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో బిజెపి పోటీ చేయనున్నది. తిరిగి ఎన్డీయే కూటమిలో చేరిన సిఎం నితీష్ కుమార్‌కు చెందిన జెడి గతంలో 17 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 16 స్థానాల్లో పోటీకి పరిమితమైంది. లోక్‌జనశక్తి పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్‌కు అయిదు సీట్లు, ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝీకి చెందిన పార్టీ లకు ఒక్కో సీటు కేటాయించారు. కాగా ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్, బిజెపి మధ్య సుదీర్ఘ ప్రతిష్టం భనకు దారితీసింది. బిజెపి తొలుత ఎల్జేపికి ఆరు సీట్లు కేటాయిస్తామని చెప్పింది. అయితే ప్రతిపక్ష కూటమి ఇండియా ఎల్జేపికి ఎనిమిది సీట్లు ఆఫర్ చేసింది. 2019లో బీహార్‌లో ఆపార్టీ గెలిచిన ఆరు స్థానాలతో పాటు పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్ మరో రెండు స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మరోవైపు బిజెపికి బద్ధుడైన చిరాగ్ పాశ్వాన్ చివరకు అయిదు స్థానాలతో సరిపెట్టుకు న్నాడు. బాబాయ్ పశుపతి పరాస్‌కు తన కోటా నుంచి సీటు ఇవ్వబోనని ఆయనతో సమావేశం తర్వాత వెల్లడించారు.

## బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!

### పార్టీ రాష్ట్ర చీఫ్ అఖ్తరుల్ ఇమాన్



**కిషన్‌గంజ్(బీహార్), మార్చి 14:** లోక్‌సభ ఎన్నికల్లో మజ్లిస్‌పార్టీ బీహార్‌లోని 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. దర్భంగా, భాగల్పూర్, కారా కత్, బుక్సర్; గయ, ముజఫరాపూర్, ఉజియార్ పూర్‌లతోపాటు సీమాంచల్‌లోని నాలుగుస్థానాలు పూర్నియా, కటిహార్, అరారియా, కిషన్‌గంజ్ స్థానాల్లో పోటీచేస్తామని వెల్లడించారు. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో తమ పార్టీ 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ రాష్ట్రచీఫ్ అక్తరుల్ ఇమాన్ చెప్పారు. తమపార్టీ పోటీచేసేస్థానాల్లో ముస్లిం ఓటుబ్యాంకు పుష్కలంగా ఉందన్నారు. మీడియాతో మాట్లాడుతూ మొత్తం 11 స్థానాలకు తమ అభ్యర్థులను పోటీకి దించుతున్నట్లు ఇమాన్ చెప్పారు. కిషన్‌గంజ్‌నుంచి పార్టీ తన అభ్యర్థి త్వాన్ని ఖరారుచేసిందని, ఇతర స్థానాల అభ్యర్థు లను కూడా సత్వరమే ప్రకటిస్తామని చెప్పారు. తమ పార్టీ కేవలం ముస్లింలకు మాత్రమే ప్రాతి నిధ్యం వహిస్తుందన్న వాదనను ఆయన కొట్టివే సారు. మా ఎన్నికల రాజకీయాలు కేవలం ముస్లిం లకే పరిమితం కాలేదని, ముస్లిం ఓటుబ్యాంకు ఉన్న బీహార్ ప్రాంతంపైనే కాదని అన్నారు. వెనుకబాటుతనం, పేదరికం, నిరక్షరాస్యత వంటి వాటిపై తమ పార్టీ పోరాడుతోందని ఇవి ఎక్కడ ఉన్నా తమ పార్టీ వారి శ్రేయస్సుకు కృషిచేస్తుం దన్నారు. 2020 అసెంబ్లీఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. ఆ తర్వాత నలు గురు ఎమ్మెల్యేలు ఆర్జేడీతో కలిసి వెళ్లిపోయారు. పార్టీకి సీమాంచల్‌లో మంచి పట్టు ఉందని మొత్తం 24 అసెంబ్లీ, నాలుగు పార్లమెంటరీ స్థానాలు న్నాయని ఇమాన్ గుర్తుచేసారు. పూర్ణియా, కిషన్ గంజ్, అరారియా స్థానాలు గెలిచింది. అరారియా జిల్లాలో జోకిహట్‌స్థానం గెలిచింది. ఇటీవలే పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సీమాంచల్ పర్యటనలో కొన్ని ర్యాలీల్లో ప్రసంగిం చారని, అప్పుడే కిషన్‌గంజ్‌కు తన అభ్యర్థిత్వం ప్రకటించారని ఇమాన్ తెలిపారు.

## పళనిస్వామిపై స్టాలిన్ పరువునష్టం దావా

### డ్రగ్స్ కేసులో ఆరోపణలు




**చైన్నై,మార్చి 14:** మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై సిఎం స్టాలిన్ పరువు నష్టం దావా వేశారు. ఇటీవల భారీ మాదక ద్రవ్యాల రాకెట్ బయటపడిన సంగతి తెలిసిందే. దీనిలో సినీ నిర్మాత డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాధిక్ పేరు వెలుగులోకి రావడం తమిళనాడు రాజకీ యాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై అన్నా డిఎంకె, బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ కేసులో తనకు సంబంధాలున్నాయంటూ విపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. అన్నాడిఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలైపై పరువు నష్టం దావా వేశారు. రాజకీయ శత్రుత్వంతో ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేశారంటూ ఆ దావాలో పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ పోలీసులు, ఎన్‌సిబి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ద్వారా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించిన సంగతి తెలిసిందే ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేసియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణ తేలింది. ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత జాఫర్ సాధిక్ కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. సాధిక్..డీఎంకే పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగానికి చెందిన ఆఫీస్ బేరర్ ఇటీవల బయటపడిన భారీ డ్రగ్ రాకెట్‌లో కీలకపాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. అతడు క్రమశిక్షణను ఉల్లంఘించి చెడ్డ పేరు తీసుకొచ్చినట్లు డిఎంకే పేర్కొంది. జాఫర్‌ను ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్‌ఆర్‌ఐ విభాగం పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.

## 18 ఓటిటిలపై కేంద్రం నిషేధం




**న్యూఢిల్లీ, మార్చి 14:** అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఆన్‌లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒకప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్‌లలో ఏడు గూగుల్ ప్లేస్టోర్‌లోవి కాగా, మూడు ఆపిల్ యాప్‌స్టోర్‌లోనివిగా గుర్తించారు. సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్‌బుక్‌లో 12, ఇన్‌స్టాగ్రామ్‌లో 17, ఎక్స్‌లో 16, యూట్యూబ్‌లో 12 ఉన్నట్లు తెలిపింది.

రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఒటిటి వేదికలు అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఒటిటిలకు కోటికిపైగా డౌన్‌లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్‌కు సంబంధించిన ట్రైలర్, దృశ్యాలు, వెబ్‌లింక్‌లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఒటిటి ప్లాట్‌ఫామ్‌కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు. భారత్‌లో ఒటిటి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్‌సిరీస్‌లకు ఒటిటి అవార్డులను ప్రవేశ పెట్టామన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటనలో పేర్కొన్నారు.



### స్వయంగా యుద్ధ ట్యాంకు నడిపిన కిమ్

**సియోల్, మార్చి 14:** ఉత్తరకొరియా ఈ మధ్య కాలంలో నిరంతర యుద్ధ సన్నద్ధత, ఆయుధాల ప్రయోగ పరీక్షలతో వార్తల్లో నిలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా, పొరుగుదేశం దక్షిణ కొరియాకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తోంది. స్వయంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎప్పటికప్పుడు సైనిక సన్నద్ధతను పర్యవేక్షిస్తున్నారు. తాజాగా ఆయన సొంతంగా ఓ యుద్ధ ట్యాంకును నడిపినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. వాటికి సంబంధించిన ఫోటోలను విడుదల చేసింది.

సైనిక స్ఫూర్తి నింపేందుకు స్వయంగా కిమ్ రంగంలోకి దిగినట్లు కూడా పేర్కొంది. ఇటీవల అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ట్యాంకుల పనితీరును సైనికులతో ఆయన పర్యవేక్షించినట్లు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగిసాయి. వీటిని ఉత్తర కొరియా తమపై ఆక్రమణకు సన్నాహకంగా అనుమాని స్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిస్పందనగా ట్యాంకు లతో తమ పాటవాన్ని ప్రదర్శిస్తోంది. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కూడా వెల్లడించింది. డమ్మీ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసినట్లు చెప్పింది.

## పదేళ్ల క్రితం మలేసియా విమానం అదృశ్యం

### పైలట్ ఆత్మహత్య స్కెచ్!



**కౌలాలంపూర్, మార్చి 14:** మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమై పదేళ్లు అవుతోంది. ఇప్పటికీ ఈ విమానం మిస్సింగ్ ఓ మిస్టరీగా మిగిలింది. దీనికి సంబంధించి పలు కథనాలు వార్తల రూపంలో తెరపైకి వస్తూనే ఉన్నాయి. మార్చి 8, 2014 మలేసియాలోని కౌలాలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమైంది. ఈ విమానాన్ని గుర్తించడానికి అనేక అంతర్జాతీయ ప్రయత్నాలు చేసినప్పటికీ, విమానం విడిభాగాలుగానీ, దాని అదృశ్యానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు గానీ గుర్తించలేకపోయారు. ప్రమాద సమయంలో ఈ విమానంలో 239 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ విమానం కౌలాలం పూర్‌లో టేకాఫ్ అయ్యాక 39 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సిగ్నల్ కోల్పోయి అదృశ్యం అయింది. ఈ విమానం అదృశ్యంపై పరిశోధన చేసిన బృందంలోని సభ్యుడైన బ్రిటన్ ఏవియేషన్ నిపుణుడు, పైలట్ సైమన్ హార్డీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. దీనిపై పరిశోధన చేసిన హార్.. ఈ విమాన అదృశ్యం సదరు పైలట్ జహారీ అహ్మద్ షా ఆత్మహత్య చేసుకోవా లనే పథకంలో భాగంగానే జరిగినట్లు వెల్లడించారు.

ఎంహెచ్ 370 విమానం పైలట్ జహారీ అహ్మద్ షా.. తోటి ప్రయాణికులను తన ఆత్మహత్య పథకంలో భాగంగా విమానం అదృశ్యం చేసినట్లు సైమన్ హార్డీ తెలిపారు. ప్రమాద సమయంలో దక్షిణ హిందూ సముద్రంలో గేల్విన్క్ ఫ్రాక్చర్ జోన్‌లో విమానం అదృశ్యం అయ్యేలా పైలట్ భావించినట్లు తన పరిశోధనలో తేలిందని పేర్కొన్నారు. విమానం అదృశ్యం విషయంలో ఎఫ్‌బిఐ పరిశోధనలో కూడా దాదాపు దగ్గరగా ఉన్న ఇటువంటి ఒక ముగింపు వచ్చినట్లు నివేదికలు ఉన్నాయని తెలిపారు. విమాన అదృశ్యానికి సంబంధించిన దర్యాప్తు 2017లో ముగిసింది. అయితే గతంలో హార్డీకి తన పరిశోధనను రుజువు చేసుకోవడానికి సమయం లేదని తెలిపారు. గతంలో ఎంహెచ్ 370 విమానం సముద్రంలో భూకంపాలు సంభవించే ప్రాంతంలో అదృశ్యంఅయినట్లు నమ్మినట్లు తెలిపారు.

## ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై దాడి

### ధాబా యజమాని, మరో ముగ్గురు అరెస్ట్

**చండీగఢ్, మార్చి 14:** ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై సుమారు 35 మంది దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దాబా యజమానితో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం వెతుకు తున్నారు. పంజాబ్‌లోని రోపార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లడఖ్ స్కౌట్స్‌కు చెందిన మేజర్ సచిన్‌సింగ్ కుంతల్, 16 మంది సైనికులు లాహౌల్‌లో జరిగిన స్నో మారథాన్‌లో పాల్గొని విజయం సాధించారు. అనంతరం తిరిగి వస్తున్న వారు సోమవారం రాత్రి మనాలి, రోపర్ రహదారి లోని భరత్‌ఘడ్ సమీపంలో రోడ్డుపక్కన ఉన్న ఆల్‌పైన్ దాబా వద్ద ఫుడ్ కోసం ఆగారు. కాగా, తిన్న తరువాత యుపిఐ ద్వారా బిల్లు చెల్లిస్తామని ఆర్మీ మేజర్, జవాన్లు తెలిపారు. అయితే క్యాష్ కావాలని దాబా యజమాని డిమాండ్ చేశారు. ఆర్మీ మేజర్ ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించడంతో దాబా యజమాని వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో దాబాకు చెందిన సుమారు 35 మంది వ్యక్తులు, ఆర్మీమేజర్, జవాన్లపై దాడి చేశారు.

ముఖంపై పంచ్‌లు ఇవ్వడంతోపాటుకర్రలు, ఇనుప రాడ్లతో వారిని కొట్టారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు ఈ దాడిలో ఆర్మీమేజర్ తీవ్రంగా గాయపడిన సొమ్మసిల్లి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మీమేజర్, సైనికులను ఆసుపత్రికి తరలించారు. దాబా యజమాని, మేనేజర్‌తో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆసుపత్రిలో చేరిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

**ముంబై, మార్చి 13:** జ్వరం ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఆసుపత్రిలో చేరారు. పుణేలోని భారతీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు, వైద్యుల బృందం ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత రాష్ట్రపతిగా పనిచేసిన తొలి మహిళగా ప్రతిభ చరిత్ర సృష్టించారు. 2007 నుంచి 2012 వరకు పదవిలో ఉన్నారు.

## లోక్‌సభ ఎన్నికల బరిలో మైసూర్ మహారాజు

### సిట్టింగ్ ఎంపికి బిజెపి షాక్



**బెంగళూరు, మార్చి 14:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బిజెపి విడుదల చేసింది. తొలి జాబితాలో దేశవ్యాప్తంగా 195 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయగా, నేటి జాబితాలో పలువురు ప్రముఖులకు స్థానం కల్పించింది. ఇక ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిం చింది. రెండు లిస్ట్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 267 స్థానాలకు అభ్యర్థులను కాషాయ పార్టీ ప్రకటించింది. ఇక తాజా లిస్ట్‌లో కర్ణాటకలోని మైసూర్ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపి ప్రతాప్‌సింహాకు బిజెపి షాక్ ఇచ్చింది. మైసూర్ రాజ వంశీయుడు యదువీర్ కృష్ణదత్త చామరాజను బరిలోకి దింపింది. గతేడాది పార్ల మెంట్‌లో జరిగిన భద్రతా వైఫల్యం వివాదంలో మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహ్ కేంద్రబిందువుగా ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డిసెంబర్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతుండగా లోక్‌సభ సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. అయితే సత్వరమే స్పందించిన ఎంపిలు వాళ్లను నిలువరించి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ కేసులో నిందితులిద్దరూ మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహాద్వారానే విజిటర్స్ పాస్‌లు పొందినట్లు అధికారులు గుర్తించారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనపై ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై సభలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలని, ప్రతాప్‌సింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వివాదం నేపథ్యంలోనే బిజెపి ప్రతాప్‌సింహాకు టికెట్ నిరాకరించినట్లు సమాచారం. ఇక లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే తన మద్దతుదారులు, అభిమానులు ఎలాంటి నిరసనలు చేపట్టరాదని మైసూర్ ఎంపి కోరారు. తన రాజకీయ ప్రయాణానికి ప్రధాని మోడీయే కారణమని, ఆయనకు రుణపడిఉంటానన్నారు. మోడీ కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అంతేగాక బిజెపి రెండో అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వెంటనే మైసూర్ రాజ వంశాన్ని సింహా అభినందిం చారు. మహారాజా యదువీర్‌కు అభినందనలు తెలిపారు.

## బీహార్‌లో ఐదుసీట్లలో ఎల్జేపీ పోటీ

### తండ్రిస్థానం హాజీపూర్‌నుంచే చిరాగ్‌పాశ్వాన్



**న్యూఢిల్లీ, మార్చి 14:** బీహార్ లోక్‌సభ స్థానాల్లో బిజెపి ఎట్టకేలకు చిరాగ్‌పాశ్వాన్‌కే మొగ్గుచూపిం చింది. తన సమీపబంధువు పశుపతి పరాస్‌పై తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హాజీపూర్‌స్థానం నుంచే చిరాగ్‌పాశ్వాన్‌ను పోటీకి దించుతోంది. ఎన్డీయేపై అలిగి వెళ్లిన చిరాగ్ మళ్లీ కూటమిలోకి రావడంపై స్వాగతించిన బిజెపి చిరాగ్ ప్రాధాన్య తలను గుర్తించింది. బీహార్‌లో చిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీకి ఐదు సీట్లు కావాలని తన తండ్రి రామ్‌విలాస్ పాశ్వాన్ ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించిన హాజీపూర్ స్థానంకూడా తమకే కావాలనికోరారు. గత ఎన్నికల్లో చిరాగ్ బంధువు పశుపతిపరాస్ ఈస్థానంనుంచి గెలిచారు. ఇక ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝీలు ఒక్కొక్కస్థానం నుంచి పోటీచేస్తారు. చిరాగ్ పాశ్వాన్‌పై ధ్వజమెత్తిన పశుపతి పరాస్ బిజెపి మిత్రపక్షంగా మారినసంగతి తెలిసిందే.

ప్రతిపక్షంలోని ఆర్జేడీ తమకు ఎనిమిదిస్థానాలు ఇస్తామని చెప్పినా బిజెపితో చేసుకున్న ఒప్పందం, తన తండ్రి కాలంనుంచి ఉన్న అనుబంధం కారణంగా ఐదుసీట్లకే పరిమితం అయినట్లు చిరాగ్ చెప్పారు. బీహార్‌లో ఓట్లు చీలిక మొత్తం నితీష్ కుమార్ జెడియు, లాలూప్రసాద్ ఆర్జేడీ, బిజెపిల మధ్యనే ఉంటుందని అంచనా. పాశ్వాన్ ఓట్లు ఆరుశాతం వరకూ ఉండవచ్చని చిరాగ్ తండ్రి రామ్‌విలాస్‌పాశ్వాన్ ఈ కులం ఓట్లలో మంచి పలుకుబడి ఉన్ననేతగా ఎదిగారు. తన తండ్రి ఓటు బ్యాంకుకు చిరాగ్ అసలైన వారసుడిగా బిజెపి గుర్తిస్తోంది. అయితే నితీష్‌కుమార్‌తో ఉన్న విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి. జనవరిలో ఎన్డీయేలో చేరినతర్వాత ఇప్పటివరకూ చిరాగ్ నితీష్‌ను కలవలేదు. ఇవన్నీ పక్కనపెడితే బిజెపి కూడా చిరాగ్‌పాశ్వాన్‌వైపే మొగ్గుచూపించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి లక్ష పుష్ప పూజ నిర్వహించిన

### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు.





భీమవరం మార్చి14 ప్రభాతవార్త : భీమవరం పట్టణం సిరి ప్రదాయని శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి కి స్వస్తి శ్రీ చాంద్రమాన శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పంచమి , భరణి నక్షత్రము సందర్భంగా గురువారం లక్ష పుష్పార్చన కార్యక్రమంనిర్వహించారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవస్థానం ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ నేతృత్వములో, దేవస్థానం ధర్మకర్తలు మండలి సహకారంతో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం శ్రీ అమ్మవారికి అర్చన చేసిన పుష్పాలు, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందచేయటం జరిగినది దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయచైర్మన్ మానేపల్లి నాగేశ్వరావు ధర్మకర్తలు రామాయణం సత్యనారాయణ, . ముత్యాల వెంకట రామారావు , . చెల్లంకి నాగ శేషగిరి,. మావూరి సుందరరావు, . తాళ్ళపూడి భాగ్యలక్ష్మి,. కోయ వెంకటలక్ష్మీ . గోపిశెట్టి విజయలక్ష్మి , నీలాపు విజయనాగలక్ష్మి పాల్గొన్నారు


## దివ్యాంగునికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు

### అందజేసిన కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామకాల్లో భాగంగా 2022లో ప్రకటించబడిన ఉద్యోగాన్ని గురువారం స్దానిక కలెక్టరేట్ లో బుట్టాయిగూడెం మండలం కోయరాజమండ్రికి చెందిన ఎస్టి (సుగాలి) బానోతు జస్వంత్ నాయక్ అనే దివ్యాంగునికి కమాటి పోస్టులో నియమిస్తూ సంబంధిత ఉత్తర్వులను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అందజేశారు. శారీరక దివ్యాంగుల విభాగమునకు చెందిన సంబంధిత పోస్టు భర్తీ విషయమై కెఆర్.పురం ఐటిడిఏ పరిధిలోని షెడ్యూలు ట్రైబుల్ కు చెందిన దివ్యాంగునికి ఉద్యోగ కేటాయింపు ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాకడ మణి, తదితరులు ఉన్నారు.

## నేడు ప్రభుత్వోద్యోగుల గ్రీవెన్స్:కలెక్టర్



భీమవరం టౌన్ మార్చి14 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం రేపు శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గురువారం తెలిపారు. భీమవరం కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో 15 వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉద్యోగుల గ్రీవెన్స్ డే ప్రారంభమవుతుందన్నారు. గ్రీవెన్స్ సెల్ కు వెళ్ళదలచిన ఉద్యోగులకు అధికారులు తప్పనిసరిగా అనుమతులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉన్నయెడల గ్రీవెన్సుడేకు హాజరు అయ్యి పరిష్కరించుకోవాలన్నారు. దరఖాస్తులో తమ సి.యఫ్.యం. యస్.ఐ.డి, ఎంప్లాయి గుర్తింపు ఐడి నెంబరు మరియు ఆధారు కార్డు, సెల్ ఫోన్ నెంబరు అర్జీలో వ్రాసుకుని ఎంప్లాయి గ్రీవెన్స్ డే కార్యక్రమంనకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వ వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ కోరారు.

## 15వ తేదీ శుక్రవారం ఎంప్లాయి గ్రీవెన్స్



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఉద్యోగుల నుండి ఫిర్యాదులు స్వీకరించడానికి ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటల నుండి ఏలూరులోని జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఎంప్లాయి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. కావున వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు వారికి సంబంధించిన గ్రీవెన్స్ లు ఏమైనా ఉంటే వాటిని దరఖాస్తులో పొందుపరచి అర్జీదారు తమ సిఎఫ్ఎంఎస్ ఐడి, ఎంప్లాయి గుర్తింపు నెంబరు మరియు ఆధార్ కార్డు నెంబరు లతో ఎంప్లాయి గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

## పాలకోడేరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక..

### తెలుగుదేశం పార్టీ పాలకోడేరు గ్రామ అధ్యక్షులు గుత్తుల వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ..





పాలకోడేరు మండలం పాలకోడేరు గ్రామంలో పాలకోడేరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల వెంకట సత్యనారాయణ ఏడుకొండలు ఆధ్వర్యంలో ఇవి నాయకులు టిడిపి సీనియర్ నాయకులు కునాధరాజు మురళీకృష్ణమరాజు నివాసం వద్ద టిడిపి ,జనసేన ,బిజెపి ఆత్మీయ కలయిక గురువారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి ,బిజెపి పార్టీల నాయకులు కునాధరాజు మురళీకృష్ణమరాజు , నాగరాజు కొత్తపల్లి నాగరాజు, గాదిరాజు రాంబాబు, దాట్ల రామకృష్ణంరాజు బాబు, రెడ్డి శీను చరకనం వెంకటేశ్వర్లు, గుల్లిపల్లి సత్యనారాయణ, కడిమి సత్యనారాయణ, మోహన్ రావు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తపల్లి నాగరాజు మాట్లాడుతూ ఇది కేవలం కూటమితో కూడిన ఎంపీని , ఎమ్మెల్యేని భారీ మెజారిటీతో గెలిపించుకోవడం కోసమే ఈ ఆత్మీయ కలయిక జరిగిందని పేర్కొన్నారు

## ప్రభుత్వం భూమిని దస్తావేజు రూపంలో ఇచ్చిన ఘనత వైకాపాదే



పెనుమంట్ర, మార్చి–14, ప్రభాతవార్త: ప్రభుత్వం ఇచ్చిన భూమిని దస్తావేజు రూపంలో ఇచ్చిన ఘనత ఒక వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని ఆచంట శాసన సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు అన్నారు. పెనుగొండ, పెనుమంట్ర, గరువు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గరువు గ్రామంలో సీసీ రోడ్లుకు శంకుస్థాపన శంకుస్థాపన చేశారు. పెనుగొండ , పెనుమంట్ర, మండలాలకు చెందిన ఇంటింటికి నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా, జగనన్న ఇళ్ల కాలనీకి చెందిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మందికి రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పట్ల ఎంతో చిత్త శుద్ధితో పనిచేస్తున్నారు. అలాగే నియోజవర్గంలో జగనన్న కాలనీల్లో ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న లబ్ధిదారులకు వచ్చే ఏడాది ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి వేణుబాబు, ఆచంట నియోజకవర్గం వాలంటీరి కన్వీనర్ కర్రి అనురాధ జోగి రెడ్డి, పెనుమంట్ర వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షులు తెతలి సుధీర్ రెడ్డి, భూపతి రాజు శ్రీనివాస రాజు, వైఎస్సార్ సీపీ పార్టీ శ్రేణులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



జీలుగుమిల్లి, మార్చి–14, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనంతో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి యువకుడు మృతి చెందిన సంఘటన జీలుగుమిల్లిలో గురువారం చోటు చేసుకుంది. జీలుగుమిల్లికి చెందిన పాలోజి భరత్ (26) ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పని చేస్తుంటాడు. బుధవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వేగవరం గ్రామంలోని తన అత్తారింటికి వెళ్లే క్రమంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు బంధువులు పేర్కొన్నారు. అయితే రాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో ఎవరూ గమనించక పోవడంతో తెల్లారే వరకు అక్కడే పడి ఉన్నాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో అధిక రక్తస్రావంతో ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుని భార్య ఇటీవలే ఒక మగ బిడ్డకు జన్మనిచ్చింది. మృతునికి తల్లిదండ్రులు సోదరుడు సోదరి ఉన్నారు. ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటాడని, మృదు స్వభావి కావడంతో భారత్ మృతితో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి. వాహన ప్రమాదంలో మృతి చెందిన కుమారుడిని చూసి తల్లిదండ్రుల రోధించిన తీరుతో అక్కడికి వచ్చినవారు చలించిపోయారు. సంఘటన జరిగిన ప్రాంతానికి ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో వచ్చి పరిసరాలు పరిశీలించి మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విఆర్ఓ బుల్లబ్బాయి పంచనామా నిర్వహించగా మృతుని జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

## మరో 50 ఏళ్లు మంచినీటి అవసరాలు తీర్చేలా 54 ఎకరాల్లో 74 కోట్లతో రెండవ రక్షిత మంచినీటి పథకం

## గూడెం ప్రజలకు వరం: డిప్యూటీ సీఎం కొట్టు



తాడేపల్లిగూడెం, మార్చి 14 ప్రభాతవార్త : భవిష్యత్తులో మరో 50 ఏళ్లు తాడేపల్లిగూడెం పట్టణ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే విధంగా 73 కోట్ల 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు చేపడుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. 54 ఎకరాల్లో 980 మిలియన్ లీటర్లు 98 కోట్ల లీటర్లు నీరు నిల్వ సామర్థ్యం గల చెరువును తవ్వడంతో పాటు రెండవ రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన అన్ని పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లిలో సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెండో పంపులు చెరువు పనులు చేయడం జరుగుతుందన్నారు. అమృత్ పథకం తొలి విడతలో రూ31.64 కోట్లు, రెండో విడత లో రూ.41.79 కోట్లు కలిపి మొత్తం రూ.73.4 3 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రెండో రక్షిత మంచినీటి పథకం పనులు చేపడుతున్నామని మంత్రి కొట్టు తెలియజేశారు. సరికొత్త ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పనుల ద్వారా 30% నీరు అదనంగా నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న రెండవ రక్షిత మంచినీటి పథకంతో మరో 50 సంవత్సరాల వరకు మంచినీళ్ల కోసం చూసుకోవాల్సిన పనిలేదు అన్నారు. జగనన్న కాలనీలకు 11 కోట్ల రూపాయలు వ్యయంతో మంచినీటి సరఫరా నిమిత్తం పైపులైన్లు వేసే పనులు చేపట్టినట్లు మంత్రి కొట్టు వెల్లడించారు. తాడేపల్లిగూడెం వన్ టౌన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అతి త్వరలోనే పూర్తికానున్నాయన్నారు. టూ టౌన్ కు సంబంధించి మరో 112 కోట్ల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంజూరయ్యాయని వెల్లడించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో రోడ్లు, మంచినీటి పథకాలకు సంబంధించి రూ.244 కోట్లు మంజూరు చేయించి పనులు మొదలుపెట్టి ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా లేని 2009 నుంచి 2019 వరకు 10 ఏళ్ల పాటు పాలకులు నియోజకవర్గాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రతిపక్షాలకు రాజకీయాలు తప్ప ప్రజా సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను సకాలంలో పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆదేశించారు. తొలుత మంత్రి కొట్టు ఎస్ఎస్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొట్టు విశాల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, మున్సిపల్ ఇంజనీర్ డి మురళీకృష్ణ, ప్రజారోగ్య శాఖ ఇంజనీరింగ్ విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ సుధాకర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, డి ఈ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## అగ్రవర్ణాల పేద మహిళల అభివృద్ధి కి ఇ.బి.సి.నేస్తం గొప్ప సదవకాశం

### కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ



భీమవరం టౌన్ మార్చి 14 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లాలో మూడవ విడత ఇ.బి.సి.నేస్తం ద్వారా 13,024 అగ్ర వర్ణాల పేద మహిళలకు రూ.19.54 కోట్లు బ్యాంకు ఖాతాల్లో నగదు జమజరిగిందని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ చెప్పారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా బనగానపల్లెలో బహిరంగ సభ వేదిక నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడవ విడత ఇ.బి.సి నేస్తం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిసందర్భంగా జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, లబ్ధిదారుల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 13,024 మంది లబ్ధిదారులకు రూ.19 కోట్ల 53 లక్షల 60 వేలు రూపాయలు బ్యాంకు ఖాతాలలో జమ కానున్నదన్నారు. అగ్రవర్ణాలు మహిళలు ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని మరింతగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని చిన్న చిన్న వ్యాపారాలకు పెట్టుబడిగా పెట్టుకుని లాభాలు బాటలో పయనించి తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ అన్నారు.జిల్లాలోని రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమల తోపాటు, ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన 13,024 మంది అగ్ర వర్ణాల పేద మహిళలకు రూ.19.54 కోట్లు నమూనా చెక్కును జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్ తో కలసి అందజేశారు. నియోజకవర్గాలు వారీగా లబ్ధి పొందిన వారి వివరాలు ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్, బిసి కార్పొరేషన్ ఏఇవో కె.ప్రమీలా రాణి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టరు పట్నాల.గౌరి, కన్వీనరు పట్నాల గణపతి, రాష్ట్ర గౌరవ సలహా దారులు వడ్లాది కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వ్యాపాడ పెద్దిరాజు, లబ్ధిదారుల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే బలం... వారే కొండంత అండ

### - అభివృద్ధి అడుగు జాడ కార్యకర్తలే - ఒంటరిగా పోటీ చేసే దమ్ము ధైర్యం వారికిలేదు...
### -చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.





ప్రభాతవార్త.. నరసాపురం :కార్యకర్తలే నాకు బలం... కార్యకర్తలే నాకు కొండంత అండ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం వైఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ కార్యకర్తలకు నేనెప్పుడూ అండగా ఉంటానని మీ అందరి కృషి వల్లే నేను ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు.నా గెలుపులో,నా రాజకీయ ప్రయాణంలో కార్యకర్తలే నన్ను ముందుండి నడిపించారని,నర్సాపురం నియోజకవర్గాన్ని కార్యకర్తలందరి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని,శాశ్వత సమస్యలన్నింటినీ పరిష్కరించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు .సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కుల,మత,ప్రాంత,వర్గ,పార్టీ తారతమ్యం లేకుండా అందరికీ న్యాయం చేసామని,సీఎం జగన్మోహన్ రెడ్డి ని ఎదుర్కోవడానికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి వస్తున్నాయనీ,సింగిల్ గా ఎదుర్కోవడానికి వారికి ధైర్యం లేదనీ ఈ సందర్భంగా విమర్శించారు.మనం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనీ,ప్రజలందరి ఆశీర్వాదం తీసుకుని ముందుకెళ్లాలనీ అన్నారు.సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్లు పూర్తి చేసుకున్న ఏకైక నియోజకవర్గం నరసాపురం నియోజకవర్గమని ఈ సందర్భంగా తెలియజేశారు. పులివెందుల తర్వాత అత్యధిక నిధులు నరసాపురానికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజుని కార్యకర్తలు అందరికీ పరిచయం చేశారు. నా ఎన్నికల ప్రచారంలో నా కొడుకు కూడా పాల్గొంటారని అయినా అన్నారు. కార్యకర్తలంతా సమిష్టి కృషితో పనిచేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. నర్సాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల విషయంలో గానీ, ఇతర పదవుల విషయంలో గానీ బీసీలు అందరికీ అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిన ఏకైక ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేసి మీ ఎమ్మెల్యే ప్రసాద రాజుని నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బర్రె వెంకట రమణ చాగంటి సత్య నారాయణ కామన బాల సత్యనారాయణనర్సాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా రాజ్యలక్ష్మి



అత్తిలి – మార్చి 14( ప్రభాత వార్త ): రాష్ట్ర ఆర్య వైశ్య సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా కంకటాల సత్య నాగ వెంకట రాజ్యలక్ష్మి నియమితులయ్యారు. అత్తిలి కి చెందిన ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ ట్రస్ట్ కంకటాల సతీష్ భార్య . ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. సతీష్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలక కార్యకర్తగా ఉన్నారు.

## పారిజాతగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీ గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా వైఎస్సీపీ సీనియర్ నాయకుడు గూడపాటి రాధాకృష్ణ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మకర్తల మండలి సభ్యులతో ఆలయ కార్యనిర్వహణాధికారి మానికాల రాంబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా గూడపాటి రాధాకృష్ణ, చిన్ని మాధవి, సున్న లక్ష్మణరావు, కొండపల్లి వాసంతి, శేత శివలక్ష్మి, పెన్మెత్స కళ్యాణ్ వర్మ, నడింపల్లి రమణ, ఉగ్గం సూరిబాబు, పోల్నాటి అనసూయ, నల్లూరి రవికుమారాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన ధర్మకర్తల మండలిలో ఈ పర్యాయం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల ప్రకారం ఒక నాయీ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన వారికి ప్రప్రథమంగా ధర్మకర్తల మండలిలో స్థానం దక్కింది. ధరన్మకర్తల మండలి సభ్యులను వేద పండితులు ఆశీస్సులందజేసి శేష వస్త్రాలు, ప్రసాదాలతో సన్మానించారు. పారిజాతగిరి దేవాలయ మాజీ చైర్మన్ వందనపు సాయిబాలపద్మ, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మున్సిపల్ చైర్పర్సన్ మట్టిపైని వీరాంజనేయులు (అంజి), మానవత రమణమూర్తి, బత్తిన చిన్న, మేడవరపు ఎర్నిసాగర్, చిప్పాడ వెంకన్న, చిటికెల అచ్యుతరామయ్య, నేట్రు గణేష్ తదితరులు పాల్గొన్నారు. నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ గూడపాటి రాధాకృష్ణను పలువురు అభినందించి సన్మానించారు.

## టెక్కినవారిగూడెంలో ఆర్టీసీ బస్సును అడ్డుకున్న స్థానికులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : భీమవరం నుండి జంగారెడ్డిగూడెం డిపోనకు వస్తున్న ఆర్టీసీ బస్సు గురువారం మండలంలోని టెక్కినవారిగూడెం ఫంక్షన్ కు వచ్చిన ఒక మహిళ బస్సు దిగే సమయంలో ఆమె బస్సు మెట్టు దిగకుండానే డ్రైవర్ ముందుకు వెళ్లిపోవడంతో ఆమె బోర్లా పడిపోయింది. ఈ సంఘటనను గమనించిన స్థానికులు ఆర్టీసీ బస్సును ఆపే ప్రయత్నం చేసినప్పటికీ డిపోకు వెళ్ళిపోవడంతో ఆగ్రహించారు. మహిళ నడుముపై బలమైన గాయం తగలడంతో జంగారెడ్డిగూడెం నుంచి భీమవరం మరలా తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సును స్థానికులు, మహిళలు అడ్డుకుని ఆపేశారు. డ్రైవర్, కండక్టర్ రాంగ్ సమాధానం చెబుతున్నారని డిపో మేనేజర్ కు ఫిర్యాదుచేశామని మహిళలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రతీ ఆర్టీసీ డ్రైవర్ ఇయర్ ఫోన్స్ చెవుల్లో పెట్టుకుని సాంగ్స్ వింటూ డ్రైవింగ్ చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

## వృద్ధురాలిపై దాడి చేసిన వ్యక్తిని పట్టుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర సీనియర్ సిటిజన్స్ పట్ల వారి గల అభిమానం తెలియపర్చినందుకు గురువారం స్థానిక బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలియజేసింది. జంగారెడ్డిగూడెంలో సోమవారం ఒక వృద్ధురాలిపై గుర్తు తెలియని ఆగంతుకుడు దాడి చేయగా, ఆమె గాయపడి ఆసుపత్రిలో చేరింది. ఆమెను డీఎస్పీ రవిచంద్ర పరామర్శించారు. వృద్ధురాలిపై దాడి చేసిన వ్యక్తిని పట్టుకుని శిక్షించి ఆమెకు న్యాయం చేసి వృద్ధులపై దాడులను అరికడతామనే సందేశాన్ని సమాజానికి అందించాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకునూరు రామచంద్రరావు, అధ్యక్షుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షుడిగా పులి శివ




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం జనసేన పార్టీ నూతన అధ్యక్షుడిగా పులి శివను ఎన్నుకోవడం జరిగిందని చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య తెలిపారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పులి శివ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య పాల్గొన్నారు. మండలానికి నూతన అధ్యక్షుడిగా ఆకుల రాజేష్ స్థానంలో పులి శివ ఎన్నికయ్యారని, ఇక నుంచి మండల అధ్యక్షుడిగా శివ బాధ్యతలు చేపడతారని తెలిపారు. మండల నూతన కమిటి అధ్యక్షులుగా పులి శివ, ఉపాధ్యక్షులుగా నులకాని చందు, బండారు లక్ష్మీనారాయణ, ఇళ్ళ కోటేశ్వరరావు, గెడ్డం శివాజీ, బేతాళ రమేష్, ప్రధాన కార్యదర్శులుగా కొక్కొండ శ్రీను, యాతం సుధీర&, గేలం కృష్ణ, జుట్టా ప్రభాకర్, కార్యదర్శులుగా గోకవరపు గాంధీ, శౌంఠి వీరాస్వామి, ప్రగడ సత్తిబాబు, చదలవాడ క్రాంతి, సంయుక్త కార్యదర్శులుగా యరమాల శివ, తలారి నాగవెంకటేష్, తాడిశెట్టి రంగారావు, చలంశెట్టి సత్యనారాయణ, అందుగుల రమణ ఎన్నికయ్యారని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఈశ్వరయ్య తెలిపారు.

## ప్రజా సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ జనసేన పార్టీ



జీలుగుమిల్లి/ టి నర్సాపురం, మార్చి–14 ప్రభాతవార్త: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల కేంద్రం జీలుగుమిల్లి, టి. నరసాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామాల్లో గురువారం ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ జెండాను పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ చిర్రి బాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోరుకునే యువతే జనసేనకు బలం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుకు సహకరించాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు. గత పది సంవత్సరాల నుండి ప్రజా సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని గుర్తు చేశారు. జీలుగుమిల్లి మండలం నుండి మొదటిసారిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని, మండల ప్రజలందరూ తనకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. పోలవరం నియోజకవర్గంలో నిర్వాసితుల సమస్యలపై గాని, కరోనా సమయంలో గానీ, సత్యసాయి తాగు రెడ్డి కార్మికుల సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో టి. నర్సాపురం జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, సాయిల వెంకటేశ్వరరావు, రాఘవరాజు సురేష్, మల్లవరపు ప్రసాద్, నవీన్, పెద్ద ఎత్తున జన సైనికులు పాల్గొన్నారు.

## పుట్లగట్లగూడెంలో టీడీపీ - జనసేన పార్టీ నాయకుల ధర్నా



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం గ్రామంలో గురువారం టీడీపీ – జనసేన పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఏపీపీఎస్సీ 2018లో అభ్యర్థులకు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్న ఆరోపణలతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అభ్యర్థుల నుంచి పోస్టులకు కోట్లలో నగదు వసూలు చేశారని టీడీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సొంగా రోషన్‌కుమార్ విమర్శించారు. గ్రూపు–1 మెయిన్ రద్దుపై 143మంది ఉద్యోగాలకు ఎసరు వచ్చిందని ఆరోపించారు. ఏపీపీఎస్సీను వైసీపీ రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందని రోషన్‌కుమార్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరుపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**రోషన్ ధర్నాకు అడుగడుగునా ప్రభంజనం :** మండలంలోని నాగులగూడెంలో గురువారం టీడీపీ – జనసేన ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ పర్యటించారు. తొలుత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పొగాకు పనులు చేస్తున్న కూలీలతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. గ్రామానికి చెందిన కొందరిని ఆయన టీడీపీ పార్టీలోకి స్వాగతించారు.

## మూడవ విడత వైఎస్ఆర్ ఇబిసి నేస్తం నగదు జమ : కలెక్టర్ వెంకటేష్

### -జిల్లాలో రూ.18.99 కోట్లు లబ్దిపొందిన 12,660 మంది అగ్రవర్ణ పేద మహిళలు



ప్రభాతవార్త–ఏలూరు : వైఎస్ఆర్ ఇబిసి నేస్తం కింద 3వ విడతలో జిల్లాలో 12,660 మంది అగ్రవర్ణ పేద మహిళల లబ్దిదారుల ఖాతాల్లోకి రూ. 18.99కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. వైఎస్ఆర్ 3వ విడత ఇబిసి నేస్తం కింద రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కా, చెల్లెళ్లకు రూ. 629.37 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేసే బృహత్తర కార్యక్రమాన్ని గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లి నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్ వెంకటేష్, డిఆర్డిఎ పిడి డా. ఆర్.విజయరాజు, బిసి కార్పొరేషన్ ఇడి పుష్పలత, జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్.నాగరాణి, మైనారిటీ సంక్షేమాధికారి శ్రీనివాసరావు, పలువురు లబ్దిదారులు తిలకించారు. అనంతరం జిల్లాలోని సంబంధిత లబ్దిదారులకు చెందిన నమూనా మెగా చెక్కును కలెక్టర్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ మూడు విడతల్లో రూ. 15 వేల వంతున వెరశి రూ. 45 వేలు ఆర్థిక సహాయం అందించడంలో భాగంగా వైఎస్ఆర్ ఇబిసి నేస్తం పథకం కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు మిగిలిన ఓసీ సామాజిక వర్గానికి చెందిన 45 ఏళ్ల నుంచి 60 ఏళ్లు వరకు గల నిరుపేద మహిళలకు రూ. 15 వేలు చొప్పున మూడవ విడత నిధులు నేడు విడుదల చేయడం జరిగిందన్నారు. తద్వారా ఏలూరు జిల్లాలో 12,660 మంది రూ. 18.99 కోట్లు లబ్ది పొందటం జరిగిందన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1,752 లబ్దిదారులకు రూ. 2.63 కోట్లు, నూజివీడు నియోజకవర్గంలో 2,198 లబ్దిదారులకు రూ. 3.30 కోట్లు, చింతలపూడి నియోజకవర్గంలో 2,669 లబ్దిదారులకు రూ. 4 కోట్లు, ఏలూరు నియోజకవర్గంలో 972 లబ్దిదారులకు రూ. 1.46 కోట్లు, పోలవరం నియోజకవర్గంలో 1,748 లబ్దిదారులకు రూ. 2.62 కోట్లు, కైకలూరు నియోజకవర్గంలో 1,548 లబ్దిదారులకు రూ. 2.32 కోట్లు, ఉంగుటూరు నియోజకవర్గంలో 1,045 లబ్దిదారులకు రూ. 1.57 కోట్లు, గోపాలపురం నియోజకవర్గంలో ద్వారక తిరుమలలో 728 లబ్దిదారులకు రూ. 1.09 కోట్లు లబ్దిదారుల ఖాతాలకు విడుదల అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

## వృద్ధులను ఆదుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వృద్ధులను, వికలాంగులను ప్రతీ ఒక్కరూ ఆదుకోవాలని జర్నలిస్ట్ కలపాల చందు కోరారు. గురువారం స్థానిక సీతామహాలక్ష్మి స్వచ్ఛంద సేవా సంస్థ ఆశ్రమంలో కలపాల చందు – సుమంతిల కుమారుడు నిహాల్‌బాబు మొదటి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని సీతామహాలక్ష్మి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు జయవరపు శేఖర్ అన్నారు. చిన్నారి నిహాల్‌ను పలువురు ఆశీర్వదించారు.

## బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత టిడిపిదే



పెనుమంట్ర, మార్చి–14, ప్రభాతవార్త: బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత టిడిపిదేనని ఆచంట టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు . గురువారం ఆచంట మండలం వల్లూరులో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. కుల వృత్తులకు పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీలకు రక్షణ చట్టం కులవృత్తులకు 40 సంవత్సరాలకే పింఛన్ పంపిణీ, వంటి అనేక సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేస్తారని అన్నారు. మహిళల్లో దాగివున్న వృత్తి నైపుణ్యాన్ని శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మహిళా పక్షపాతిగా మహిళా అభివృద్ధికి ఆర్థిక పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. పది, ఇంటర్, డిగ్రీ చదివిన మహిళలు కలలకు రెక్కలు వెబ్సైట్లో పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, జనసేన ఉపాధ్యక్షులు వెంగలదాసు దానయ్య, చిట్టూరి శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, సెక్రటరీ ఏడిది శ్రీనివాసు, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ, నిమ్మన శేఖర్, ఆచంట ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ ఏర్పాటు - 50 వేలు విరాళం అందజేసిన చిన్నం



చాట్రాయి, మార్చి14, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ ఏర్పాటుకు 50వేలు విరాళం నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్యఅందజేశారు. దీనితో చిన్నంపేట అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పనులు పూర్తి చేయటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎంతోకాలం నుండి స్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్నామని అంబేద్కర్ జయంతి వర్ధంతి మిగిలిన కార్యక్రమాల సమయంలో విగ్రహానికి పూలమాల వేయలేని పరిస్థితి ఏర్పడిందని రామకోటయ్యకు అంబేద్కర్ యూత్ తెలియ చెప్పడంతో స్పందించిన ఆయన వెంటనే 50 వేలు నగదును అందజేశారు. గురువారం స్టాండ్ పనులు పూర్తి కావడంతో దళితవాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ రామకోటయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ పార్క్‌లో విద్యుద్దీపాలంకరణ ప్రారంభోత్సవం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎందరికో ఆరోగ్యాన్ని చేకూరుస్తున్న జంగారెడ్డిగూడెంలోని అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్క్ అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి సహకరించాలని స్థానిక అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి గౌరవాధ్యక్షుడు నడింపల్లి సత్యనారాయణ,రాజు (తెలుగుదేశం పార్టీ రాజు) కోరారు. స్థానిక సీతారామరాజు మున్సిపల్ పార్కులో రూ. 1.50లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణను సత్యనారాయణరాజు ప్రారంభించారు. వ్యాయామ శిక్షణ కేంద్రంలో షటిల్ కోర్టులో, చిల్డ్రన్స్ పార్కులో, అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద, జిమ్ వద్ద ఈ విద్యుత్ సౌకర్యాలను కల్పించారు. ఈ విద్యుద్దీపాలంకరణకు ముదునూరి ఎసుబ్బారాజు (హైదరాబాద్) రూ. 70వేలు, స్థానిక కాంట్రాక్టర్ కొంతేటి షణ్ముఖరావు, అప్‌ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ప్రెసిడెంట్ పెన్మెత్స రంగరాజు, ప్రధాన కార్యదర్శి నంబూరి రామచంద్రరాజు, మాజీ ప్రెసిడెంట్ గోరంట్ల విజయరామరాజు సహకరించారు. ఈ పార్క్ అభివృద్ధికి రూ. 14మంది ప్రముఖులను యుకేఎస్ సమితి గౌరవాధ్యక్షుడు నడింపల్లి సత్యనారాయణరాజు మెమొంటోలతో సత్కరించారు.

## పిల్లల ఎదుగుదలను పరీశిలించాలి.



అత్తిలి – మార్చి 14( ప్రభాత వార్త ): పోషణ పక్వాడా కార్యక్రమం క్రింద తిరుపతి పురం సెక్టార్ పరిధిలో ఉరదళ్లపాలెం గ్రామంలో పిల్లల ఎదుగుదలపై పరిశీలనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం శ్రీదేవి అధ్వర్యం లో పిల్లల బరువు , ఎత్తులను పరిశీలించారు. ఎత్తు , బరువులను గమనించటం ద్వారా వారి ఎదుగుదల ఎలావుందో తెలుస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సీహెచ్ .ఆర్. కె .కుమారి , జి నాగజ్యోతి తల్లులు పాల్గొన్నారు.

## 549వ రోజుకు చేరుకున్న అన్న కాంటీన్

అత్తిలి – మార్చి14( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్నా క్యాంటీన్ 548వ రోజుకు చేరుకుంది .అత్తిలి మండలం స్కిన్నెర పురం గ్రామానికి చెందిన గనిశెట్టి వెంకటేశ్వరరావు , సావిత్రి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా పేదలకు అన్న దానం చేశారు.మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , ఆల్తి సత్యనారాయణ , పోలిశెట్టి చంటి , రంగారావు , బోడపాటి సూర్యచంద్రరావు , దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ జీవిత బీమాతో కుటుంబ భవిష్యత్‌కు భరోసా

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌తో కుటుంబ భవిష్యత్‌కు భరోసా ఉంటుందని ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ కొడమంచిలి చిన్నయ్య అన్నారు. గురువారం స్థానిక ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో గురువారం లైఫ్ మిత్రలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సీనియర్ డివిజన్ మేనేజర్ గొరిపర్తి నరేష్ బాబు హాజరై లైఫ్ మిత్రలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీవిత బీమా ఆవశ్యకత ప్రతీ కుటుంబానికి అవసరమని నరేష్‌బాబు అన్నారు. పెట్టుబడి పొదుపు పథకాలు చాలా ముఖ్యమని వివరించారు. మార్చి నెలలో వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు ట్యాక్స్ బెనిఫిట్ కలిసి వస్తుందన్నారు. అనంతరం పలు స్కీమ్‌ల వివరాలను వెల్లడించారు. పలువురు లైఫ్ మిత్రలు, డవలప్‌మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వైసీపీ కి మాజీ మండల అధ్యక్షుడు రాజీనామా

అత్తిలి – మార్చి 14( ప్రభాత వార్త ):వై ఎస్ ఆర్ పార్టీకి తణుకు మండల మాజీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్ రాజీనామా చేశారు.పార్టీ కోసం కష్టపడిన వారు ఈరోజు బయట ఉన్నారని, మంత్రి కారుమూరి పార్టీకి పనిచేయని, ఓడిపోవాలని కోరుకున్న వారిని పక్కన పెట్టుకున్నారని ప్రసాద్ అన్నారు. వేల్పూరు లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కారుమూరి తన పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తనను పక్కన పెట్టి లేనిపోని అభియోగాలు చేసారని అన్నారు. .సంవత్సరం కాలంగా ఎదురు చూసినాకారుమూరిపట్టించుకోలేదని అన్నారు. మంత్రి కారుమూరి వేల్పూరు గ్రామంలో నిరసన తెలిపితే పట్టుమని 10మంది లేరన్నారు. నియోజకవర్గంలో మంత్రి కారుమూరి సీటు అధిష్టానం మారుస్తుంది అని చూసాం అని ఐతే ఇక్కడ కారుమూరి పోటీచేయడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానన్నారు. టీడీపీ ఏర్పడిన తరవాత వేల్పూరు గ్రామంలో 6ఎంపీటీసీ లను గెలిపించి , టీడీపీకి పోటీగా నిలబడ్డామని , మనసు విరిగి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.త్వరలో ఏ పార్టీలో చేరేది ప్రకటిస్తామన్నారు .


## అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కించడానికి రేటు చార్ట్ అమలు చేస్తాం : డీఆర్ఓ




ప్రభాతవార్త –ఏలూరు : రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పర్యవేక్షణకు రేటు చార్ట్ కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి డి. పుష్పమణి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్వో చాంబర్ లో డిఆర్వో డి. పుష్పమణి సంబంధిత అధికారులతో సమావేశమై ఎన్నికల ఖర్చు లెక్కింపుకు రేట్ చార్ట్ నిర్ణయంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ విభాగం రేట్ చార్ట్ ప్రకారం చార్జి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఖర్చును రేట్ చార్ట్ ప్రకారం నిర్ణయించి వారి ఖాతాలో లెక్కించడం జరుగుతుందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు తదితరాలకు వినియోగించే వాహనాలు, షామియానాలు, మైక్ సెట్, ఆహారం, మీడియా ప్రకటనలు, తదిరాలన్నింటిని రేట్ చార్ట్ లో నిర్దేశించిన రేట్ల ప్రకారం అభ్యర్థుల ఖాతాలో లెక్కలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఆర్డీఏ పిడి డా. ఆర్. విజయరాజు,పరిశ్రమల కేంద్రం జియం ఆదిశేషు, డిపిఆర్ఓ ఆర్వీఎస్ రామచంద్రరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెదమైనవానిలంకలో 180 లక్షలతో అభివృద్ధి పనులు

### - 120 లక్షల జడ్పీ హైస్కూల్ కు తరగతి గదులు - ప్రారంభించిన ప్రసాదరాజు





నరసాపురం రూరల్ ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం మండలంలోని పెద్ద మైనవాని లంక లో గురువారం రెండో విడత నాడు నేడు నిధులు రూ:1.20 కోట్లతో నిర్మించిన జిల్లా పరిషత్ హై స్కూల్ అదనపు తరగతి గదులు, రూ:30, లక్షలు ఎం జి ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో నిర్మించిన వివిధ సిమ్మెంటు రహదారులును ప్రారంభోత్సవం, రూ:30, లక్షలతో నిర్మించే సిమెంట్ రహదారి కి శంకుస్థాపన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేశారు. ఈ సందర్భంగా పెదమైన వాని లంక జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో పూర్వం నుండి ఉన్న హై స్కూల్ని పునర్నిర్మాణం చేయటం జరిగిందన్నారు. గ్రామంలో రూ:2 , కోట్లు హై స్కూలు, ఎలిమెంటరీ స్కూల్ కి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఉన్నత పాఠశాలలు, ఎలిమెంటరీ స్కూలు కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంచి విద్యను అందించాలని అన్ని మౌలిక సదుపాయాలతో సుందరంగా పాఠశాలను నిర్మించడం జరిగిందన్నారు. విద్య కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మధ్యలో స్కూల్లు మానకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక, వసతి దీవెన, అమలు చేస్తూ పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం ఒకటి నుండి పది తరగతుల వరకు అమలు చేస్తూ యూనిఫామ్, స్కూలు బుక్స్, షూస్, ట్రైతో సహా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. పెదమైనవాని లంక హైస్కూలును చుట్టూ కాంపౌండ్ తో సహా సుందరంగా తయారు చేసే అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నరసాపురం నియోజకవర్గంలో ఐదు జూనియర్ కాలేజీలు, ఆక్వా యూనివర్సిటీ ప్రభుత్వం నుండి మంజూరు చేయించు కోవడం జరిగిందన్నారు. గ్రామంలో రూ:9, కోట్లు తో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకు పైప్ లైన్ నిర్మాణం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలోని అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలును అందిస్తున్నామని రాష్ట్రప్రభుత్వం ప్రసాద్ రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, గ్రామ సర్పంచ్ కొల్లాటి కనకదుర్గ, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, ఎంపీటీసీ తాతారావు, గొడుగు జనార్దన్ రావు చిన్నమిల్లి చందు తిరుమని రామకృష్ణంరాజు తిరుమని కాంతారావు, ఒడుగు శ్రీను, ఒడుగు వీర వెంకట సత్యనారాయణ, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు నాగరాజు, స్కూల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కుమార్, ఎం ఈ ఓ పుష్పరాజ్యం, ఏఈ వై నాగేశ్వరరావు, హెచ్ ఎం రత్న కుమారీ, తదితరులు పాల్గొన్నారు.

**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
**Ground & 1st Floor, D.NO.31-31-21, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam 530020**
**O. A. No. 989 of 2023**
**SUMMONS TO DEFENDANTS 1 TO 2 FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED BY WAY OF PAPER PUBLICATION**

Whereas O.A.No.989/2023 was listed before the Hon'ble Presiding Officer/Registrar on 18.04.2024
Whereas this Hon'ble Tribunal pleased to issue summons/notice on the said application under Sec. 19(4) of the Act.(O.A)filed against you recovery of debts of Rs.71,95,742.51 p.s (Seventy One lakhs Ninety Five Thousand Seven Hundred Forty Two and Fifty one paise only) OA book will be handed over to the defendants at the time of appearance before the DRT

Between:
Bank of Baroda
Tadepallygudem Branch,
Tadepallygudem, Westgodavari Dist Rep by its Authorised Officer ..... Applicant
And
Mrs.Kusampudi Naga Lakshmi and another ......Defendant/s

To,
1. Mrs. Kusampudi Naga Lakshmi w/o.Late Bala Krishna, aged Major, R/o.D.No. 7-124/1, Gadi Dibba, Near Subramanya Swamy Temple, Attili, West Godavari District, Andhra Pradesh
2. Ms.Kusampudi Subrahmanya Tejaswi s/o. Late Bala Krishna, aged Major, R/o.D.No.7-124/1, Gadi Dibba, Near Subramanya Swamy Temple, Attili, West Godavari District, Andhra Pradesh ....Defendant/s

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinarycourse of his business any of the assets over which security Interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of theoriginal application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(vi) You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before Hon'ble Presiding officer/ Registrar on **18/04/2024 at 10.30 a.m.** failing which the application shall be heard and decided in your absence.

**Given under my hand and seal of this Tribunal on this day 13th of March, 2024.**
**(By order of the DRT, VISAKHAPATNAM)**

# నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యం - జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్




నిడదవోలు మార్చి 14 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్లు జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తన జీవితమే రాజకీయమని తాను ఉదయం నుండి సాయంత్రం వరకు రాజకీయాలలోనే ఉంటానని ఆ దిశగా 30 సంవత్సరాలుగా రాజకీయాలలో వివిధ పదవులను అలంకరించి ఆరు సంవత్సరాలు ఎమ్మెల్సీగా పనిచేసి ప్రజలతో మమేకమైనట్లు ఆయన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా జనసేన కన్వీనర్ గా విధులు నిర్వహిస్తున్న తాను తన నియోజకవర్గమైన రాజమండ్రి రూరల్ నుండి ప్రత్యేక పరిస్థితులలో ఉమ్మడి పార్టీల ఆలోచనకు అనుగుణంగా రాజకీయ అవసరాల మేరకు తన అభ్యర్థిత్వాన్ని నిడదవోలు నుండి పోటీ చేయమని ఆదేశించిన అధిష్టానాల ఆలోచన మేరకు తాను ఈ నియోజకవర్గంలో పోటీకి సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. అనుకోని ఈ పరిణామాల నేపథ్యంలో మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలలో కొంత సందిగ్ధ ఉన్నప్పటికీ వైయస్సార్సీపిని ఓడించడమే లక్ష్యంగా టిడిపి జనసేన బిజెపి నాయకత్వాల ఆలోచన మేరకు తమ అందరము కలిసి ఎన్నికలలో వైసీపీని ఓడించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా నిడదవోలు నియోజకవర్గంలో అనేక సంస్థలు తరలి వెళ్ళిపోయాయని చెప్పుకునేంత గొప్ప అభివృద్ధిని సాధించలేదని ఆయన అన్నారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ దుర్మార్గమైన పాలనకు ప్రజలు చమర గీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాలుగా నిడదవోలు నియోజకవర్గం నుండి తనకు సత్సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక సమస్యలను గుర్తించామని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అలాగే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గం లోని స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని పని చేస్తానని తనని తమలో ఒకడిగా గుర్తించి తనకు అవకాశం కల్పించి వైయస్సార్సీపి పాలనకు చెమర గీతం పాడేందుకు జనసేన అభ్యర్థిగా తనను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గం కన్వీనర్ బోగవల్లి ప్రసాద్ నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**జనసేన పతాకావిష్కరణలు**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిడదవోలు పట్టణంలో పలు వార్డులలో జనసేన కార్యకర్తలు నిర్వహించిన పతాకావిష్కరణ కార్యక్రమాలలో జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పథకావిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆలోచన విధానానికి పార్టీ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలని రానున్న ఎన్నికలలో వైసీపీ పాలనను అంతమందించేందుకు కృషి చేయాలని అని కోరారు.

# మోడీజి ఆశయాలకు తూట్లు పొడుస్తున్న దళారులు - కీర్తి



కైకలూరు మార్చి 14 (ప్రభాతవార్త) : ప్రధానమంత్రి మోడీ ఆశయాలకు క్షేత్ర స్థాయిలో కొందరు దళారులు తూట్లు పొడుస్తున్నారని కిసాన్ మోర్చ ఏలూరు జిల్లా అధ్యక్షులుకీర్తి వెంకట్ రామ్ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాని మోడీ జల జీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారన్నారు. కానీ అవినీతికి అలవాటు పడిన దళారులు సామాన్య ప్రజలకు ఏ పథకం కూడా ఉచితంగా అందజేయడం లేదన్నారు. ఇది చాలా బాధాకరమని కైకలూరు మండలం నత్తగుల్లపాడు గ్రామంలో జరిగినటువంటి జల జీవన మిషన్ యొక్క అవకతవకలు చూస్తుంటే హృదయం దహించుకుపోతుంది. ప్రధాని మోడీ కోటాను కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి పౌరుడు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఉద్దేశంతోటి ఈ పథకాల ప్రవేశపెట్టి అర్హత ఉన్న ప్రతి ఇంటికి ఉచితంగా అందజేయమని అధికారులను సూచించటం జరిగింది.కానీ వారి కళ్ళు కప్పి యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నటువంటి వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.అలాగే ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా అందజేయవలసిన గ్యాస్ కనెక్షన్ కి కొన్నిచోట్ల 400 రూపాయలు వసూలు చేసి వారికి కనెక్షన్ అందజేయడం జరుగుతుంది.ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి నరేంద్ర మోడీ ఈ పథకాలు ప్రవేశపెట్టి ఈ దేశంలో ఉన్న మహిళలందరూ సుఖసంతోషాలలో ఉండాలని కోరుకుంటూ చేస్తున్నటువంటి ఉచిత పథకాలకు తూట్లు పొడవడం శోచనీయం. కనుక అధికారులు వెంటనే మేల్కొని అర్హత ఉన్న ప్రతి మహిళకు పథకాలన్నీ ఉచితంగా వారికి అందేటట్టుగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఈ పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు. నత్తగుల్లపాడులో నేటికీ కూడా ఇంటికి పైపు కనెక్షన్ వేయాలంటే పైపులకు డబ్బులు ఇవ్వాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని ఆ గ్రామ ప్రజలు చెప్పి వాపోతున్నారనీ ఈ అవకతవకల నడుమ నిలిచిపోయిన జలజీవన్ మిషన్ పనులు వల్ల ఆ గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన వారి దాహార్తి తీర్చగలరని భారతీయ జనతా కిసాన్ మోర్చా డిమాండ్ చేశారు.

# ఇంగిలిపాకలంకలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు




మండవల్లి మార్చి 14 (ప్రభాతవార్త) : మండలంలోని ఇంగిలిపాకలంక జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్ర.ప.ఐక్యవేదిక మండవల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం " కెరీర్ గైడెన్స్" పై హెచ్ఎం జి.గోపాలకృష్ణ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ సుధాబత్తుల విజయకుమార్ పాల్గొని విద్యార్థులు తమ లక్ష్యానికి ప్రతిభ ను జతచేసి లక్ష్య సాధనం కోసం నిరంతరం పట్టుదల తో కృషిచేయాలన్నారు. 10వ తరగతి తరువాత విద్యార్థులు తీసుకునే సబ్జెక్టులు,కోర్సుల ఎంపికే కీలక మని,భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ఈవిషయం లో ఆలోచించి అడుగులు వేయాల్సిన అవసరం ఉంద న్నారు. 10 తర్వాత కోర్సులను,ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.... ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ జీవితంలో పైకి ఎదగాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమ శిక్షణతో మెలగాలని,చదువుతోపాటు ప్రజాస్వామ్యం పట్ల,ఎన్నికలపై కనీస అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు.పట్టుదలతో చదివి తల్లిదండ్రు ల లక్ష్యం నెరవేర్చాలని, నూటికి నూరు శాతం ఉత్తీర్ణ త సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు.కెరీర్ గైడెన్స్ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఎంతో ఉప యోగపడుతుందని,ప్రొఫెసర్ విజయ్ కుమార్, ఐక్యవే దిక భాస్కరరావు కృషిని ప్రధానోపాధ్యాయులు గోపా లకృష్ణ, టీచర్ ఎస్.మురళీకృష్ణలు అభి నందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఎడ్యుకేష న్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నా రు.

## కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చురుకుగా చేయాలి :జె సి సి. వి. ప్రవీణ్



భీమవరం మార్చి 14 ప్రభాతవార్త :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్ ఆర్ కె ఆర్ కలశాల లో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రాలను, ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల కోసం త్వరతగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సి.వి.ప్రవీణ్ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉండి నియోజకవర్గంకు సంబంధించి స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేయనున్న అసెంబ్లీ / పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను, డిస్ట్రిబ్యూషన్ కేంద్రలను, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ గురువారం పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలు., డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లు, ఈవీఎంలు భద్రపరుచుట కోసం తీసుకుంటున్న ముందస్తు చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సెక్యూరిటీ, సి సి కెమెరాలు మరియు అన్ని రకాల మౌలిక వసతులను,మరుగుదొడ్లను, వెంటిలేషన్, సకాలంలో కల్పించాలని, ఎలాంటి లీకేజీలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఓట్లలెక్కింపు ప్రశాంతంగా జరిగే విధంగా ముందస్తు ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను ఆదేశించారు, కౌంటింగ్ కేంద్రాల బాధ్యత ఆయా సెక్టార్ అధికారుల దేనని అందరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని అన్నారు, ఏర్పాట్ల పూర్తిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులుతో కలిసి కౌంటింగ్ కేంద్రాలను, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్ లను, ఈవీఎంలు భద్రపరుచుట కోసం తీసుకుంటున్న ముందస్తు చర్యలను జాయింట్ కలెక్టర్ పార్టీ నాయకులకు వివరించి వాళ్లకున్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా రహదారులు మరియు భావనలు అధికారి ఎస్.లోకేశ్వర రావు, ఉండి, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు తహాశీల్దార్లు, ఉప తహాశీల్దార్లు, ఎమ్.పి.డి.ఓ.లు, ఆకివీడు మున్సిపాల్ కమీషనర్, రెవిన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు శంకుస్థాపన చేస్తున్న వైసీపీ కన్వీనర్ పివిఎల్ నరసింహారాజు.



కాళ్ల మార్చి 14 (ప్రభాతవార్త) : ప్రభుత్వం ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఉండి నియోజకవర్గ వైసిపి కన్వీనర్ పి వి.ఎల్.నరసింహారాజు అన్నారు.మండలంలోని కలవపూడి నుండి మోడీ వరకు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి మరమత్తు ఆర్ అండ్ బి సహాయ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పల్లిపాలెంలో పంచాయతీ కార్యాలయం వద్ద పల్లిపాలెం గ్రామానికి చెందిన సుమారు 29 మంది ఇళ్ల పట్టాల(ఇంటి స్థల హక్కు పత్రములు) లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, పి .దుర్గా ప్రసాద్ రాజు, బర్రె గంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలి
## మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, మార్చి-14, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవినీతి అరాచక వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం పెనుగొండ మండలం దేవ గ్రామంలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించారు. అడు గడుగునా మహిళలు యువకులు పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలను కరపత్రాలను అందజేశారు. రాష్ట్రంలో అవినీతి అరాచకం భూదందా ఇసుక మాఫియా ల్యాండ్ మాఫియా పెంచి పోషించిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పవన్ కళ్యాణ్ చంద్రబాబు నడ్డా చారని ప్రజాస్వామ్య వాదులంతా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలోటిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ సెక్రెటరీ గుత్తుల లోకేష్ కుమార్ జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు కంబాల బాబులు జిల్లా ఎస్సీ సెల్ స్పోక్ పర్సన్ రావి జయరాజు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం లో ఘనంగా జనసేన ఆవిర్భావదినోత్సవం
## ఉత్సాహం గా అభ్యర్థి అంజిబాబు



భీమవరం మార్చి 14 ప్రభాత వార్త :జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది . ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు ,పి ఏ సి సభ్యులు కనకరాజు సూరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ గారు నాయకులు ,కార్యకర్తలు , వీరమహిళల అధ్వర్యంలో జెండా ఎగురవ వేశారు. గోవిందరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో భీమవరం లో జనసేన జెండా ఎగురవేస్థాం అని చెప్పారు. అంజిబాబు గారు మాట్లాడుతూ కళ్యాణ్ గారు ఒక మెరుగైన సమాజం కోసం ఈ పార్టీ పెట్టడం జరిగింది. ఈ పార్టీలో జాయిన్ అవ్వడం చాలా అదృష్టం అలాగే నన్ను ఎ మ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని తెలియజేసారు. నేను చినబాబు నాయకత్వములో ముందుకు వెళ్తానని తెలియజేసారు. అనంతరం స్థానిక మల్టీప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన పరిచయ సభలో భీమవరం నియోజకవర్గం నాయకులను ,కార్యకర్తలను అందరినీ గోవిందరావు అంజిబాబు కు పరిచయం చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ అవిర్భవ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన ప్రసంగాన్ని లైవ్ లో అందరూ వీక్షించారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గం నుంచి మండల అధ్యక్షులు, జడ్పీటీసీ లు, ఎంపీటీసి లు, వార్డ్ మెంబర్లు, గ్రామ అధ్యక్షులు ,నాయకులు,జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

### ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కామవరపుకోట, మార్చి 14, ప్రభాతవార్త.: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన కూటమిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కామవరపుకోట, తడికలపూడి, వీరిశెట్టి గూడెం, యడవల్లి, తాడిచర్ల, రావికంపాడు, వీరంపాలెం గ్రామాల్లో జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేసి కూటమిని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేరు వెంకట సుబ్బారావు, ఘంటా సుధీర్ బాబు, మద్ది పోటి నాగేశ్వరరావు, రావికంపాడు సర్పంచ్ వేముల నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ వల్లి, బొబ్బిలి వీరబాబు, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఖైటినచర్యలు తప్పవు
## నిరోధకచట్టం చైర్మన్ మహేశ్వరరావు




భీమవరం మార్చి 14 ప్రభాతవార్త : లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా ప్రోత్సహించినా చట్ట రీత్యా నేరమని అటువంటి సెంటర్లను సీజ్ చేసి క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, లింగ నిర్ధారణ నిరోధక చట్టం జిల్లా కమిటీ చైర్మన్ డాక్టర్ డి.మహేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్, సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు తీరుపై కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి.మహేశ్వరరావు మాట్లాడుతూ, తల్లి గర్భంలో పిండస్త శిశు మరణాలు నిరోధించాలని చెప్పారు. ప్రోగ్రాం అధికారులు జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. లింగ నిర్ధారణ చేస్తే సంబంధిత సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెంటర్ల తనిఖీ సమయంలో స్కానింగ్ కొరకు పురమాయించిన వైద్యులు, సంబంధిత దస్త్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. 9 స్కానింగ్ సెంటర్ల పునరుద్ధరణ, 7 స్కానింగ్ సెంటర్లలో మార్పులు, 4 కొత్త రిజిస్ట్రేషన్లు ప్రక్రియపై ఈరోజు సమావేశంలో చర్చించడం జరిగింది. క్షేత్రస్థాయిలో పరిశీలన తదుపరి సమగ్ర నివేదికతోనే అనుమతులు ఇస్తామన్నారు. కమిటీలోని అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే మాతృ, శిశు మరణాలు సైతం అరికట్టవచ్చన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ నిర్వహిస్తున్న కేంద్రాలలో ప్రతిరోజు ఫామ్-ఎఫ్ నివేదిక సంబంధిత వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. గర్భిణీలకు స్కానింగ్ నిర్వహించిన కేంద్రాలవారు ప్రతీ నెల నిల్ నివేదికను పొందుపరచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.మహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సబ్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి భాను నాయక్, కమిటీ కన్వీనర్ డి ఐ ఓ డాక్టర్ డి సుధాలక్ష్మి, సభ్యులు డాక్టర్ యు వి రమణ రాజు, డాక్టర్ ఎం సుబ్బలక్ష్మి, డాక్టర్ కె ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఐ నరేష్, డాక్టర్ సూర్య నారాయణ రాజు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కీర్తి కిరణ్, ఇన్చార్జి కార్యాలయం పరిపాలన అధికారి డాక్టర్ సిహెచ్ భావన, డిప్యూటీ డెమో పి. అనంత లక్ష్మి, డిహెచ్ఈ వి ఎస్ ఆర్ కె కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ప్రధాన లక్ష్యం



పెనుగొండ (పోడూరు), ఫిబ్రవరి-14, ప్రభాతవార్త: పెనుగొండ మండలం వడలి గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాలలో భాగంగా నూతనంగా ప్రారంభించబడిన సచివాలయం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులు కలసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి టి. దివాకర్ వాలంటీర్లను ఉద్దేశించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని మొక్కలను నాటినట్లయితే వాయు కాలుష్యాన్ని నివారించగలమని వాతావరణంలోని కార్బన్డయాక్సైడ్ శాతాన్ని తగ్గించి ప్రాణవాయువు శాతాన్ని పెంచగలమని వివరించారు .ఈ శిబిరంలో ప్రస్తుతం ఉన్న రోజుల్లో మొక్కలు నాటే కార్యక్రమం చాలా మంచిదని కాలుష్యం రోజు రోజుకి పెరిగిపోతుందని దాన్ని నివారించడంలో మొక్కలు ప్రధాన పాత్ర వహిస్తాయని అన్నారు. ప్రతి మనిషి ఒక మొక్కను నాటి వాతావరణ కాలుష్యాన్ని వాయు కాలుష్యాన్ని తగ్గించాలని కోరారు. వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మరియు గుండె సంబంధిత వ్యాధులు జుట్టు రాలిపోవడం శరీర సంబంధిత వ్యాధులు మొదలైనవి సంభవిస్తాయని వివరించారు. విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క మొక్కను దత్తత చేస్తున్నట్లు ఈ సదస్సులో ఆయన ప్రకటించారు.

### నిడదవోలు 1వ వార్డులో గడపగడపకు జగన్



నిడదవోలు మార్చి 14 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం ఒకటో వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు జగన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో ప్రజలకు అందించిన లబ్ధి వివరాలను తెలియజేస్తూ సంక్షేమం లెటర్లను(హెచ్ సి ఎం), గడపగడపకు పంపిణీ చేశారు. వారికి వచ్చిన పథకాల లబ్ధిని ప్రజలకు వివరించి, ఈ ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణంలో చేసిన అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ కన్వీనర్ షేక్ చాన్ భాష వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు ముంగంటి కృపానందం , 1వ వార్డు కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ , క్లస్టర్ కన్వీనర్ కొండపల్లి సత్య , గృహ సారథులు సప్ప కొండబాబు, మూతిన సురేష్ , మహమ్మద్ షఫీ , కొమ్మిశెట్టి సాయిరాం , పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ గ్రామీణ తపాలా భీమా

అత్తిలి - మార్చి14( ప్రభాత వార్త ): గ్రామీణ తపాలా జీవిత భీమా పథకంలో తక్కువ ప్రీమియం తో ఎక్కువ బోనస్ పొందవచ్చని అత్తిలి పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ సీహెచ్ . వి . సుబ్బారావు అన్నారు . గ్రామీణ తపాలా జీవితాభిమా పథకాన్ని 1995 లో ప్రవేశ పెట్టారని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాలు లోపు వారు ఈ భీమా పథకం లో చేయవచ్చని తెలిపారు. 10 వేల నుండి 10 లక్షల వరకు భీమా చేయవచ్చని చెప్పారు.రద్దు అయిన పాలసీ లను వెంటనే పునరుద్ధరించుకోవాలని కోరారు.

# వాలంటీర్లు సేవాభావం కలిగి ఉండాలి



పెనుమంట్ర, మార్చి-14, ప్రభాతవార్త: వాలంటీర్లు సేవాభావం కలిగి ఉండాలని ఆచంట నియోజకవర్గం వాలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. గురువారం ఆచంట మండలం పెద్దమల్లం గ్రామంలో గురువారం వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ప్రవేశపెట్టిన ప్రతీ పథకాన్ని ఇళ్ల వద్దకు నేరుగా తీసుకొని వెళ్ళి అవ్వతాతలకు, అక్కచెల్లమ్మలకు అందించడంలో వాలంటీర్లు పోషించిన పాత్ర అద్భుతమైనదని అన్నారు. వాలంటీర్లు మరింత అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ భవాని ప్రసాద్, వార్డు మెంబెర్ వినాయక, నెగ్గిపూడి ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.

# అలుగులమ్మ జాతర మహోత్సవాలు...



ఉండి. మార్చి14. ప్రభాతవార్త : చెరుకువాడ గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ అలుగులమ్మ 105 వజాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించునున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఇరింకి సత్యనారాయణ( బుజ్జి) తెలిపారు. ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు తో పాటు కుంకుమార్చనలు జరుగుతాయన్నారు. తొమ్మిది రోజులు పాటు జరిగే ఉత్సవాలలో వివిధ సాంస్కృతిక, పౌరాణిక, నాటికలు, తోలుబొమ్మలాటలు, సంగీత వీబ్రవరి, గానాలు, హరికథ, బుర్రకథలు, వంటి ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భక్తులు కోరిన కోర్కెలు తీర్చి తల్లిగా అలుగులమ్మకు పేరు ఉందన్నారు. అమ్మ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

### రబి రైతులకు ఈ గ్రూపు నమోదు చేసుకోవాలి - అగ్రికల్చర్ ఎవో... కే రాంబాబు



పోలవరం ప్రభాతవార్త 14 : పోలవరం మండలంలోని రబి 2023 సీజన్కు సంబంధించి 1395 మంది రైతులకు 2,894 ఎకరాలు వరి, 2,232 మంది రైతులకు 4826 ఎకరాలు మొక్కజొన్న మరియు మిగతా పంటలకు సంబంధించి మొత్తం 3687 మంది రైతులకు గాను 7876 ఈ గ్రూపు నమోదు చేయడం జరిగిందని అగ్రికల్చర్ ఏవో రాంబాబు తెలిపారు.. కావున ఈ రైతులందరికీ సంబంధించిన రైతు భరోసా కేంద్రాల్లో ఈ రెండు రోజుల్లో చేస్తున్న పంటల వారి యొక్క వివరాలను ఏ సర్వే నెంబర్లు ఏమేం పంటలు అంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనేది గ్రామ వ్యవసాయ సహాయకులు సర్టిఫై చేసి రసీదు పత్రములు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులందరూ కూడా సాగు చేస్తున్న పంటలు యొక్క వివరాలను సంబంధించిన కాపీని మీ దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సహాయ చైర్మన్ దత్తి రాంబాబు , రైతులు ఉన్నారు

# దర్గాగా ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు

## - చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి రెవెన్యూ పంచాయతీ అధికారులు
## - బడా బాబులకు చట్టాలు వర్తించవాలి



మండవల్లి మార్చి 14 (ప్రభాతవార్త) :ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేసి దర్గాగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. పేదవాడికి ఓ న్యాయం, బడా బాబులకు ఓ న్యాయమా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇది ఎక్కడో కాదు మండవల్లి మండలం చింతపాడు పంచాయతీ దెయ్యం పాడు గ్రామంలో కైకలూరు నుండి ఏలూరు వెళ్లే రహదారి మార్గంలో రోడ్డు పక్కగా వున్న సుమారు 20 సెంట్లు గల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. అడ్డుకోవాల్సిన ఆర్ అండ్ బి, రెవెన్యూ,పంచాయతీ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. పేదవాడు ఇల్లు లేక ఒక సెంటులో గుడిసె వేసుకుంటే హడావిడి చేసే అధికారులు రోడ్డు పక్కగా ఉన్న లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నా వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని పలువురు ప్రశ్నిస్తున్నారు.పేదవారికి ఓ న్యాయం ? బడా బాబులకు ఒక న్యాయమా అంటూ బడా బాబులకు చట్టాలు వర్తించవా? అన్న వాదనలు లేకపోలేదు. సాధారణంగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనా, కట్టడాలు నిర్మించినా తక్షణమే అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి. ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని పేదవారికి లేదా ప్రభుత్వ భవనాలకు కేటాయించి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారా? లేకపోతే బడా బాబులకు కొమ్ము కాస్తారో వేచి చూడాలి?

# బాధిరులకు ఉపాధివకాశలు కల్పించాలి: కలెక్టర్





భీమవరం మార్చి 14 ప్రభాతవార్త బధిరులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులనుఆదేశించారు.గురువారం స్థానిక స్పందన సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా పరిశ్రమల అధికారి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తదితర అధికారులతో సమావేశమై బధిరులకు (మూగ, చెవిటి) ఉపాధి కల్పించడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల బధిరులు నన్ను కలిసి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనీ కోరుతూ రిప్రజెంటేషన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయమై సమీక్షించడం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ప్రస్తుతం సాధ్యం కానందున, వీరికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వీరి విద్యా అర్హతలను, నైపుణ్యతను పరిగణలో తీసుకొని జిల్లాలోని వివిధ పరిశ్రమల నందు మూడు నెలలపాటు శిక్షణా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. తద్వారా ఆయా రంగాలలో వారికి ఉపాధిని కల్పించేందుకు వీలవుతుందని అన్నారు. స్వయం ఉపాధికి అవసరమైన రుణ సదుపాయాన్ని పీఎంఈజీపి, ముద్ర స్కీం, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా అందజేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమల ప్రతినిధుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కార్యక్రమాలు చేపట్టే ముందుగానే వారి విద్యా అర్హతలు, వారి నైపుణ్యతల వారిగా జాబితాలను రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.పాపారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు, పిసిబి ఏఇ యస్.రమేష్, యస్ఐడిబిఐ రిప్రజెంటివ్ శ్రీనివాసు, ఇన్స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీసు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, బధిరులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జనం ఆశీస్సులే పవన్ బలం : ఆరిమిల్లి



అత్తిలి - మార్చి 14( ప్రభాత వార్త ):జనం ఆశీస్సులే జనసేనాని పవన్ కళ్యాణ్ బలం అని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. జనం కోసం ఆవిర్భవించి జనం ఆశీస్సులతో పనిచేస్తున్న పార్టీ జనసేన అని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం బిజెపితో కలిసి జనసేన విజయపతాకాన్ని ఎగురవేస్తోందని, జనం ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వంలో చురుకైన పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, పార్టీ నాయకత్వానికి కార్యకర్తలకు అభిమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. తణుకు నియోజకవర్గంలోని రేలంగి, వేల్పూరు తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక చోట్ల జనసేన పతాక ఆవిష్కరణ, సేవా కార్యక్రమాలు చేపట్టారు. తణుకు నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు అన్నదమ్ములు కలిసిపోయారని ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు నియోజకవర్గం లోని జనసేన కార్యకర్తలు శ్రేణులు పవన్ కళ్యాణ్ అభిమానులకు ఎటువంటి కష్టం వచ్చినా, సమస్య వచ్చిన తాను అండగా ఉంటానని, నేరుగా తనను సంప్రదించవచ్చని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ,జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలో జనసైనికులు చురుకైన పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేలంగి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మానే భాస్కరరావు ,రేలంగి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి అబ్బులు, మంగిన శ్రీను, పసుపులేటి గణేష్ ,తోట మణికంఠ కుమార్ ,పసుపులేటి తేజ, పసుపులేటి సూరి పండు, వేల్పూరు గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి కేశవ,కాకర్ల మదు మెంటు రమేష్,కర్రీ స్వామి,గోళ్ల రామాంజనేయులు ,పెన్నాడ పెద్దిరాజు,పెన్నాడ దానేశ్వరావు,పెన్నాడ సత్యనారాయణ,తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాన్ని అనుసరిస్తున్న జనసేన



వేలేరుపాడు:ప్రభాత వార్త ::జనసేన పార్టీ 11వ ఆవిర్భావం దినోత్సవము సందర్భముగా వేలేరుపాడు మండల జన సేన పార్టీ కార్యాలయం లో కార్య కర్తల సమక్షంలో పార్టీ జండా ఎగురావేశారు.తదుపరి కేక్ కట్ చేసి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు 2014మార్చి 14న ఒక్కడిగా పార్టీ ప్రారంభించి, నాటి నుండి నేటి వరకూ విలువలతో కూడిన రాజకీయము చేస్తూ ఓటమిని కూడా లెక్క చేయకుండా పార్టీని దినదినా భివృద్ధి చేసుకుంటూ జనసేన లేనిదే ఆంధ్ర రాజకీయాలు లేవు అనే స్థాయికి తీసుకు వచ్చారు. తన కష్టార్జితం తో వచ్చే ఆదాయంతో ఆత్మ హత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు, యుద్ధంలో చనిపోయినా సైనిక కుటుంబాలకు కోటి రూపాయలు, అనాథలకు , అభాగ్యులకు మరియూ తుఫాన్లు, ప్రకృతి వైపరిత్యాలు జరిగినప్పుడు ప్రభుత్వాలకు కూడా ఇతోధికంగా ఆర్థిక సహాయం చేస్తూ తన మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేఖ విధానాల ను ఎప్పటికప్పుడు ఎండకడుతూ ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేశారు. ప్రజల గొంతుక తానై నిలిచారు.14సం. లు ముఖ్యమంత్రి గా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమును ప్రపంచం లోనే ఒక గుర్తింపు తీసుకువచ్చిన నారా చంద్రబాబు నాయుడి గారిని అక్రమ కేసుల్లో జైల్లో పెడితే, ఆ పార్టీ పోతే పోయింది అనుకోకుండా పెద్ద మనసుతో మద్దతుగా నిలిచి గొప్ప వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్న వైసీపీ ని,జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దింపాలని ఓటు చీలకుండా చేస్తా అని ఇప్పటం సభ లో చెప్పిన మాటకి కట్టుబడి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సే పరమావధిగా భావించి తాను తగ్గి జన సేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ లను ఒక తాటి మీదకు తీసుకు వచ్చి కూటమి ఏర్పాటు చేయడం లో కీలక పాత్ర వహించారు. ఇటువంటి నిజాయితీ నిబద్ధత కలిగిన పవన్ కళ్యాణ్ గారి వెంట జనసేన పార్టీ లో ఉండటం గర్వంగా ఉందని అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం అసెంబ్లీ సీటు కూటమి లో ఏ పార్టీ అభ్యర్థికి సీటు ఇచ్చినా అధిష్టానం నిర్ణయం ప్రకారం జన సేన పార్టీ అభ్యర్థిగానే భావించి గెలుపు కోసం కృషి చేస్తామని,వైసీపీ అభ్యర్థిని ఓడిస్తామని అన్నారు. ఈ కార్య క్రమం లో జన సేన పార్టీ అధికార ప్రతినిధి మేచినేని సంజయ్, ప్రధాన కార్య దర్శి దేవిరెడ్డి సుధాకర్, కోడూరి నాగు, కెచ్చెల శ్రీనివాసరెడ్డి, సవలం వంశీ, కె.కిరణ్, కుంజా శంకర్, గణేష్,వెంకన్న, గద్దం బాబు, కొనపాకల సాయి, బాషా, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అన్ని విభాగాలలో మ్యాథమెటిక్స్ ప్రధాన భూమిక పోషిస్తుంది!




భీమవరం మార్చి 14 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ అన్ని విభాగాల్లో మ్యాథమెటిక్స్ ప్రధాన భూమిక పోషిస్తుందని , మ్యాథమెటిక్స్ లో ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో నైపుణ్యం సాధించాలని సీనియర్ ప్రొఫెసర్ డిఎన్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కే సూర్యరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మ్యాథమెటిక్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమినిటీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమానిటీస్ హెడ్ డాక్టర్ డి వెంకటపతి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యరావు మాట్లాడుతూ అంతర్జాతీయ మ్యాథమెటిక్స్ దినోత్సవాన్ని ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ లో మంచి నైపుణ్యం సంపాదించిన వారు పరిశోధకులుగా మారగలరని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ సుబ్బారావు, డాక్టర్ జి శాంతి డాక్టర్ వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే సూర్యరావును ఘనంగా సత్కరించారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు విస్మరించారో చెప్పాలి

## - మాజీ మంత్రి పార్థసారథి సూటి ప్రశ్న



చాట్రాయి,మర్చి14, ప్రభాతవార్త : మెట్ట ప్రాంత రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు విస్మరించారో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలని తెలుగుదేశం పార్టీ నూజివీడు ఇంచార్జ్ కొలుసు పార్థసారథి సూటిగా ప్రశ్నించారు. చాట్రాయి మండలం చీపురు గూడెం గ్రామంలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆమె స్వగృహం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్థసారథి మాట్లాడుతూ చాట్రాయి మండలం తో పాటు, విస్సన్నపేట మైలవరం మెట్ట ప్రాంత రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 2 పనులను నాడు చంద్రబాబు నాయుడు హయాంలో చేపట్టి 70 శాతం పనులు పూర్తి చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక తట్ట మట్టి కూడా ఎత్తలేదు అని ఆయన ఆరోపించారు.నవరత్నాల పేరుతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఖాతాల్లో సొమ్ము జమ చేశామని గొప్పగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ మద్య నిషేధం చేస్తానంటూ కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. నవరత్నాలు వల్ల ప్రజలకు కొంత మేర మేలు జరిగిన మాట వాస్తవమేనని అయితే అభివృద్ధిని విస్మరించటం వల్ల రాష్ట్రం దుర్భర పరిస్థితికి దారితీసిందని చెప్పారు. గతంలో క్వార్టర్స్ సేసా 50 రూపాయలు ఉండగా ఇప్పుడు 200 చేశారని వైసీపీ నాయకులే మద్యం తయారు చేసి ప్రజల నుండి డబ్బు కొల్లగొట్టారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని నవరత్నాల్లో పేరుతో ఇచ్చిన డబ్బు జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపిస్తుంది అని భ్రమలో ఉన్నారని ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అందుకే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే సత్తా ఉన్న చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును అధికారంలోకి రాగానే నిండు శాసనసభ సాక్షిగా అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి ఏడాదిలో పూర్తి చేస్తానని ప్రగల్బాలు పలికారని ఇప్పటికీ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. అభివృద్ధికి దూరంలో ఐదు సంవత్సరాలు పరిపాలన సాగించడం వల్ల తాను పూర్తిగా విరక్తి చెంది అభివృద్ధి కోసం ఆరాటపడే చంద్రబాబు వైపు అడుగులు వేయడానికి సిద్ధమైనట్లు స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు నిత్యం నలభై సంవత్సరాల అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడును అనేక రకాలుగా దుర్భాషలాడుతూ ఉంటారని ఆయన చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని నిలదీస్తూ ఉంటారని ఆయన చేసిన అభివృద్ధిని చూసే నాడు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేస్తే ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణతో పాటు జాతీయస్థాయిలో ప్రపంచ స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలని ఇప్పటికైనా ఆయన స్థాయి ఏంటో తెలుసుకోవాలని హితవు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని ఉద్యోగస్తులకు 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ది ఒంటెద్దు పోకడని సలహాదారులు ఉన్న జీతాలకే పరిమితమయ్యారని నియోజకవర్గల వారీగా సమీక్ష నిర్వహించి అక్కడున్న పరిస్థితులు తెలుసుకునే మనస్తత్వం అతనికి లేకపోవడం వల్ల నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయామని ఆయన తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని జగన్మోహన్ రెడ్డి మూడు రోజులను అసలు రాజధాని లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రజానీకానికి కూడా ఈ ఐదేళ్లలో జరిగిన అవినీతి పరిపాలన గురించి అందరికీ తెలుసని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం దిశగా దూసుకు వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన అన్నారు. గ్రూపు తగాదాలను పక్కనపెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో ఈ మండలాన్ని నందనవనంగా ఎందుకు అవకాశం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ నాయకులు అక్కినేని చందు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి, ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, బొట్టు రామచంద్రరావు, బొట్టు లక్ష్మణరావు, పానుగళ్ళ కోటేశ్వరరావు, కందుల కృష్ణ, అత్తులూరి శ్రీనివాసరావు, తల్లాడ శ్రీనివాసరావు, పలగాని దుర్గారావు, మరిడి చిట్టిబాబు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, మందలపు జగదీష్ , చీకటి చెన్నారావు, అత్తులూరి శ్రీనివాసరావు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి,మాదాసు చంద్రకళ, ఊట్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సులకు రోడ్డు భద్రత అవగాహన స్టిక్కర్లు అందజేత



భీమవరం టౌన్ మార్చి 14 ప్రభాతవార్త :ప్రమాదాలు చెప్పి రావాని, నిబంధనలు పాటిస్తే చాలా వరకు అరికట్టవచ్చని భీమవరం ట్రాఫిక్ సిఐ దాసు అన్నారు. భీమవరం బస్టాండ్ లో రోడ్డు భద్రత అవగాహన స్టిక్కర్లను బస్సులను స్టిక్కరింగ్ చేసే కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిఐ జి. దాసు ప్రారంభించారు.ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీవో, ఆర్టీసి, పోలీసు రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నారని, స్వచ్ఛంద సంస్థలు కూడా సహకరిస్తున్నారని అన్నారు. ఆర్టీసి సిఐ సురేష్, ఎఎంఎఫ్ వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై అవగాహన కోసం స్టిక్కర్లు చేస్తున్నామని, దాతల సహకారం వేలకట్ట లేనిదని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సర్ సివి రామన్ స్కూల్ సెక్రటరీ రవణం వేణు గోపాల్ సహకారంతో 100 బస్సులకు అవగాహన స్టిక్కర్లు వేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వేణు గోపాల్, పెండ్యాల సరిత, రాంబాబు, ఆంజనేయులు, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థ జలాలను శుద్ధి చేసే ప్రాంతాలను గుర్తించేందుకు నార్వే శాస్త్రవేత్త రాక!



భీమవరం మార్చి 14 ప్రభాతవార్త మంచినీటి వనరుల్లో ఉన్న వ్యర్థ జలాలను శుద్ధి చేసేందుకు ఉపయోగించే పరికరాలను ఎక్కడ ప్రయోగించాలని ప్రాంతాలను గుర్తించేందుకు నార్వేకి చెందిన శాస్త్రవేత్తల బృందం గురువారం ఎస్ ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల సందర్శించింది., భారతదేశంలోని పలు ఐఐటీలు, యూరోపియన్ యూనియన్ దేశాలు సంయుక్త ఆధ్వర్యంలో స్ప్రింగ్ ప్రాజెక్ట్ చేపట్టారు ప్రాజెక్ట్ లో భాగంగా నార్వేకి చెందిన ఆర్కిటిక్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శాస్త్రవేత్త ఫాసిల్ ఎజ్జుగ ఎరగనో గురువారం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వెట్ సెంటర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు ఈ ప్రాంతంలోని నీటి వనరులలో వ్యర్థాలను ఏ విధంగా తొలగించాలి ప్రాసెసింగ్ యూనిట్ లోని వ్యర్థాలను ఏ విధంగా తొలగించాలి అనే అంశాలపై కూడా ఆయా సంస్థలు అధిపతిలతోనూ చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక్కడ నుండి ఐఐటి ఖరగ్పూర్ కి వెళ్లి అక్కడ బయోటెక్నాలజీ సొల్యూషన్ పై పని చేస్తున్న ఇతర భాగస్వామిలతో కూడా చర్చలు జరుపనున్నట్లు ప్రొఫెసర్ ఫాసిల్ తెలిపారు. ఈయనతో పాటు పోస్ట్ డాక్టరల్ పరిశోధకుడు సోమిల్ ఠాకూర్ కూడా ఉన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వెట్ సెంటర్ ఆధ్వర్యంలో స్ప్రింగ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి ఏ రామకృష్ణంరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ భాగస్వాములతో కలిసి ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కూడా మంచినీటి వనరులలొ వ్యర్థపదార్థాలు శుద్ధి చేసే ప్రాజెక్టులో భాగస్వామ్యం కావటం కళాశాల పరిశోధనా ప్రగతికి చిహ్నంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు డాక్టర్ ఫాసిల్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ సి ఎస్ వి ప్రసాద్, వెట్ సెంటర్ శాస్త్రవేత్తలు శివకిషన్, రాంబాబు, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాటే శాసనం : రాష్ట్ర కాపు సంక్షేమ సంఘం వెల్లడి

## -తప్పుదారి పట్టిన కాపు నేతలకు మద్దతు లేదు :



ప్రభాతవార్త-ఏలూరు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాటే తమకు శాసనమని అంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి శ్రీరాములు అన్నారు. తప్పుదారి పట్టిన కాపు నేతలకు తమ సంఘం తరపున ఎటువంటి మద్దతు లభించదని స్పష్టం చేశారు. ఏలూరులో గురువారం జరిగిన కాపు సంక్షేమ సంఘ ప్రారంభ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ తమకు యంఎల్ఏ/యంపి పదవులు వద్దన్నారు. పవన్ కల్యాణ్ కు ఎటువంటి సలహాలు, సూచనలు ఇవ్వమని, లేఖలు కూడా రాయమని అన్నారు. ఆయన ఏ నిర్ణయాలు తీసుకున్నా ప్రశ్నించమన్నారు. పవన్ ఆదేశాల ప్రకారం సమాజంలో అన్ని కులాలను కలుపుకుని పెద్దన్న పాత్ర పోషిస్తామన్నారు. ఇటీవల కొందరు కాపు నేతలు తప్పుదారి పట్టారని, వారికి కాపు సామాజిక వర్గ మద్దతు లేదన్నారు. తమ కాపు సంక్షేమ సంఘానికి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు 80% సామాజిక మద్దత్తు ఉందన్నారు. రాష్ట్రంలో ఒక కోటీ 42 లక్షల మంది జనాభా ఉన్న కాపులకు ఇంతవరకూ రాజ్యాధికారం రాకపోవటం పట్ల పులి శ్రీరాములు. ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 20 లక్షలు, 22 లక్షల జనాభా ఉన్న వారే పాలకులుగా ఉన్నారని విమర్శించారు. జనసేన, టిడిపి, బిజెపి కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు. కెఎస్ఎస్ గ్రూపుల్లో రాష్ట్రంలో 6 లక్షల మంది సభ్యులున్నారని, ప్రతి సభ్యుడూ పవన్ కల్యాణ్ కూటమికి కనీసం 10 ఓట్లు వేయించాలని పులి శ్రీరాములు పిలుపునిచ్చారు. ముందుగా కాపులకు కావాల్సిన ఐక్యత, ఐకమత్యం సాధించటానికి కృషి చేస్తానన్నారు. కాపులు ఆవేశం తగ్గించుకుని అందరితో సక్యతగా ఉంటూ అభివృద్ధి చెందాలని పులి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటేపల్లి చంద్రశేఖర్ కొటారు ఆదిశేషు, పూజారి నిరంజన్, శాయన దాశరధి, సామర్ల వెంకటేశ్వరరావు, వాసరాజు బడే సతీష్ నాయుడు, సుధాబత్తుల శ్రీదేవి, తన్నీరు బుజ్జి, వంగల శివ పాటే రాంబాబు, విటాల శేషగిరి, పాలేటి భాస్కర్ రావు, సుధాబత్తుల రాజేష్ నాయుడు, మంచెం వెంకటేశ్వరరావు, వీరంరెడ్డి రమేష్, కూనిశెట్టి మురళి, గొడవర్తి నవీన్, గుద్దటి రమేష్, దోసపర్తి రాజు, ఎడ్లపల్లి ప్రసాద్, కొప్పిశెట్టి వేణుగోపాల్, సవిరె రాజేష్, రావూరి మోహన్, ఆకుల సురేష్, బెజ్జం అరవింద్, సులగం నాని, ప్రవీణ్ కుమార్, పటేల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆకివీడులో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



ఆకివీడు (భీమవరం ) మార్చి 14 ప్రభాతవార్త : జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆకివీడులో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆకివీడు జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఉండి నియోజవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజ్, పట్టణ అధ్యక్షుడు పిల్లా నరసింహారావు, మండల అధ్యక్షుడు అల్లాడి బాలాజీ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఆనందాన్ని పంచుకున్నారు.ఆకివీడు మండలం అప్పారావుపేట గ్రామం నుండి వైసీపీ కి చెందిన ఎస్సీ,బీసీలు జనసేన పార్టీలో చేరారు. అప్పారావుపేట జనసేన పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వీరందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పల్లా సోమేశ్వరరావు ,యానక అప్పారావు , రొయ్య బాల నాగరాజు, చీరా మాధవ, గుంటూరు నాగర్ నాగరాజు రేయ్ వేణుగోపాల్, పుప్పాల సుబ్రహ్మణ్యం తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కన్నబాబు, బొల్లం సత్యనారాయణ,రాజశేఖర్, సుందరం, సత్యవతి , నాగలక్ష్మి , ప్రసన్న, సునీత భ్రమరాంబ ,గణేష్ ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే వైకాపా లక్ష్యం



జీలుగుమిల్లి, మార్చి-14, ప్రభాతవార్త: మహిళా సాధికారతే వైకాపా ప్రభుత్వ లక్ష్యం అని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం స్థానిక సొసైటీ వద్ద జరిగిన వైయస్సార్ చేయూత నాలుగో విడత చెక్కు పంపిణీ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 1893 మంది 45 సంవత్సరాలు నిండిన మహిళలకు రూ.3.55 కోట్ల తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో తన సతీమణి తెల్లం రాజ్యలక్ష్మి, ఎంపీ అభ్యర్థి సునీల్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. అంతకు ముందు నేను సిద్ధం-నా బూత్ సిద్ధం సమావేశంలో బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీల కో-ఆర్డినేటర్ వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు సందా ప్రసాద్, జడ్పిటిసి వసంతరావు, సొసైటీ చైర్మన్ బోధా శ్రీనివాస్ రెడ్డి, వైకాపా నాయకులు వనమా రామకృష్ణ, డిపిఎం రామోజీ, జిల్లా కో-ఆర్డినేటర్ సిహెచ్ సుబ్బారావు, ఐకెపి ఎపిఎం ఏ రామారావు, సీసీలు సురేష్, బోసు, దాసు, దుర్గారావు, మహిళా సర్పంచులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు చేయూత మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షలపై సిబిఐతో విచారణ జరపాలి


## - తోట సీతారామలక్ష్మి.



భీమవరం టౌన్ మార్చి 14 ప్రభాతవార్త :ఏపీలోని నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో భారీ కుంభకోణం చేశారని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో 2018 సంవత్సరంలో గ్రూపు-1 నోటిఫికేషన్ విడుదల చేశారని ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రశ్నపత్రాల మూల్యాంకణ పలుమార్లు చేయడంతో రాష్ట్ర అత్యుత్తమ న్యాయస్థానం గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయడం జగన్ సర్కారుకు చెంపపెట్టన్నారు.నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న జగన్ సర్కార్ సంతలో పశువులను అమ్ముకున్నట్లు గ్రూప్-1 ఉద్యోగాలను అమ్ముకొని 150 కోట్ల రూపాయల కుంభకోణం చేసి ఏపీపీఎస్సీని భ్రష్టు పట్టించారన్నారు.జగన్ బంధువులు ఏపీపీఎస్సీ సభ్యులుగా చేరి మొత్తం పరీక్షల వ్యవస్థను మూల్యాంకనను ఇంటర్యూ పద్ధతులకు పాతరవేసి 49 వేల ఓఎంఆర్ షీట్లను మార్చివేశారన్నారు.నిరుద్యోగ జేఏసీ,విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆరోపణలపై జగన్ ప్రభుత్వం మౌనం వహించడం వెనక ఈకుంభకోణంలో వైసిపి పెద్దల పాత్ర ఉందని గ్రూప్-1 పరీక్షల అవకతవకలపై సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఆకాంక్ష నుండి స్ఫూర్తిదాయకం వరకు

## పరివర్తనంచెందే ప్రయాణం





ప్రభుత్వ కార్యక్రమాలు మరియు పథకాల కలయిక ద్వారా దేశవ్యాప్తంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన జిల్లాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో 2018లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మానవ అభివృద్ధి సూచికను మెరుగుపరచడం, పౌరుల జీవన ప్రమాణాలను పెంచడం మరియు అందరినీ కలుపుకొని పోయేలా చేయడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించిన నయా భారత్‌ను ఈ చొరవ ఊహించింది. యుపిలోని 8 జిల్లాలు ఆకాంక్షాత్మక జిల్లాలుగా గుర్తించబడ్డాయి. వీటిలో బలరాంపూర్, సిద్ధార్థనగర్, సోనేభద్ర, చందౌలీ, ఫతేపూర్, చిత్రకూట్, బహ్రైచ్ మరియు శ్రావస్తి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక వివరణాత్మక వర్క్‌ప్లాన్ ద్వారా మరియు గుర్తించబడిన జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేసింది. ఉత్తరప్రదేశ్ ఒక అడుగు ముందుకు వేసి, ఆకాంక్షాత్మక జిల్లాల నమూనాపై 100 ఆకాంక్షాత్మక బ్లాకులను గుర్తించడం మరియు సామాజిక ఆర్థిక రంగంలో అభివృద్ధిని తీసుకురావడానికి కృషి చేయడం ద్వారా దేశంలో మొదటి రాష్ట్రంగా ముందంజ వేసింది. మెరుగైన శాంతిభద్రతలు, ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాల ఫలితంగా ఈ జిల్లాలు ప్రధాన స్రవంతిలో చేర్చబడడమే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి.



"ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంబంధిత వ్యక్తులందరూ సానుకూల దృక్పథంతో పని చేయాలి. ప్రజల సహకారంతో, కార్యక్రమం యొక్క లక్ష్యాలను సాధించవచ్చు మరియు దీనికి వనరుల కొరత ఉండదు"

**యోగి ఆదిత్యనాథ్**
ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్

### GBC 4.0

| లక్ష్యం (రూ.కోట్లలో | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో | శాతం |
|---|---|---|
| 1,53,400 | 1,57,651 | 102 |

### అతిగా సాధించబడిన లక్ష్యం

| జిల్లా | లక్ష్యం (రూ.కోట్లలో) | అచీవ్‌మెంట్ (రూ.కోట్లలో) | శాతం |
|---|---|---|---|
| సోనభద్ర | 100000 | 1,21,221 | 121 |
| చందౌలీ | 20000 | 23,458 | 117 |
| ఫతేపూర్ | 1,600 | 1,687 | 105 |
| బహ్రైచ్ | 2,500 | 2,549 | 102 |

"మేము అపారమైన అవకాశాల యుగంలో జీవిస్తున్నాము, ఇది అవకాశాలను సృష్టిస్తుంది. మేము జిల్లాలలో ఇప్పటికే ఉన్న ఆకాంక్షలను గుర్తించి, ఆకాంక్షాత్మక జిల్లాలను మార్చడానికి అలల ప్రభావాన్ని సృష్టించడానికి వాటిని మార్చాలి. సామాజిక న్యాయం పట్ల మన నిబద్ధతకు ఈ 115 జిల్లాల్లోని ప్రతి గ్రామం అభివృద్ధి కీలకం"

**శ్రీ నరేంద్ర మోదీ**
గౌ॥ ప్రధాన మంత్రి

### మేజర్ ఇన్వెస్టర్ కంపెనీలు

టొరెంట్ పవర్ (సోనేభద్ర) రూ.22800 కోట్లు

గ్రీన్‌కో గ్రూప్ (సోనేభద్ర) రూ.17182 కోట్లు

JSW PSP సిక్స్ లిమిటెడ్ (సోనేభద్ర) రూ.8000 కోట్లు

ఇండియా గ్లైకాల్ (సోనేభద్ర) రూ.4000 కోట్లు

వరుణ్ బెవరేజెస్ లిమిటెడ్ (చిత్రకూట్) రూ.496 కోట్లు

టుస్కో లిమిటెడ్ (చిత్రకూట్) రూ.47 కోట్లు

ACME క్లీన్‌టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (చందౌలి) రూ.9450

### బలరాంపూర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 194 | 1402 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 58 | 438 |

ప్రభుత్వ సహకారంతో గ్రామంలోని 60 బిఘాలలో ఇటుక బట్టిని ఏర్పాటు చేశారు. రూ.31 కోట్లు పెట్టుబడి తులసిపూర్ అభివృద్ధికి కొత్త కోణాన్ని అందించే ఈ ప్రాజెక్టులో పెట్టారు. దీంతో పాటు 250 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

బ్రిజేష్ సింగ్, బలరాంపూర్

### శ్రావస్తి

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 439 | 2422 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 43 | 866 |

మా కంపెనీ రూ.10 కోట్లు ఇ-రిక్షాలు మరియు వ్యవసాయ పరికరాల తయారీకి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం నుంచి ఎంతో సహకారం అందింది. రెండు ప్రాజెక్టుల్లో కలిపి 200 మందికి ఉపాధి లభించింది.

శైలేంద్ర తివారీ, శ్రావస్తి

### సిద్ధార్థనగర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 299 | 9869 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 110 | 441 |

GBC 4.0 ప్రభుత్వం యొక్క ప్రశంసనీయమైన చొరవ. దీన్ని అనుసంధానం చేస్తూ సిద్ధార్థనగర్ జిల్లాలో రైస్ మిల్లును ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ వరి మార్పిడి నుండి వరి ప్యాకింగ్ వరకు పని జరుగుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా 80 మందికి ఉపాధి కూడా లభిస్తుంది. ఇది స్థానిక ప్రజల ఆర్థిక స్థితిని కూడా బలోపేతం చేస్తుంది.

రోహిత్ జైస్వాల్, సిద్ధార్థనగర్

### సోనేభద్ర

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 101 | 182338 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 62 | 121277 |

ఉత్తరప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడింది. మా కంపెనీ రూ.550 కోట్లు జలవిద్యుత్ ప్రాజెక్టుకుజిల్లా యంత్రాంగం అందించిన ప్రదేశంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని 600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుంది.

దేవేష్ రాయ్, సోనేభద్ర

### చందౌలీ

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 275 | 33481 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 85 | 23662 |

శివగంగా ఇండస్ట్రీస్‌ను రూ. 10 కోట్లు. చందౌలీ పారిశ్రామిక ప్రాంతంలో రెండవ దశలో అధిక నాణ్యత గల ఫ్లెక్సీ ప్యాకేజింగ్ ప్రింటింగ్ మొదలైన వాటి పని ఉంటుంది. ఇది ఆ ప్రాంతంలోని స్థానిక ప్రజలకు ఉపాధిని అందిస్తుంది.

రాకేష్ జైస్వాల్, చందౌలీ

### ఫతేపూర్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 147 | 2999 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 82 | 1798 |

జిల్లాలో 80% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన సంస్థలకు జిల్లా అనువైనది. రైతులకు ప్రత్యక్ష ప్రయోజనాలు లభిస్తాయని, త్వరలోనే మొత్తం ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

మనోజ్ గాంధీ, ఫతేపూర్

### చిత్రకూట్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs(రూ.కోట్లలో) |
|---|---|
| 280 | 67422 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 88 | 7147 |

రాష్ట్ర ప్రభుత్వం చిత్రకూట్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. పెట్టుబడి రూ.500 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, మినుములు, ముతక ధాన్యాలు మొదలైన వాటి వ్యాపారం ఉంటుంది. చట్టపరమైన ప్రక్రియ పూర్తయింది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది.

పుల్‌చంద్ర కుష్వాహా, చిత్రకూట్

### బహ్రైచ్

**UPGIS-2023**

| ప్రాజెక్ట్స్ | MoUs (రూ.కోట్లలో) |
|---|---|
| 254 | 5171 |

**GBC-4.0**

| ప్రాజెక్ట్స్ | పెట్టుబడి (రూ.కోట్లలో) |
|---|---|
| 159 | 2749 |

తొలిసారిగా రూ.150 కోట్లు బహ్రైచ్‌లో హౌసింగ్ సొసైటీ అభివృద్ధికి కేటాయించారు. బహ్రైచ్-లక్నో హైవేలోని టికోరా మలుపు దగ్గర గృహ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 300 మందికి ఉపాధి లభించింది.

రాకేష్ కుమార్ అగర్వాల్, బహ్రైచ్

### ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం 2023-24 కింద శిక్షణ

| జిల్లా | లక్ష్యం | అచీవ్‌మెంట్ |
|---|---|---|
| ఫతేపూర్ | 400 | 400 |
| సోనేభద్ర | 300 | 300 |
| శ్రావస్తి | 250 | 250 |
| చిత్రకూట్ | 200 | 200 |
| చందౌలి | 350 | 350 |
| బహ్రైచ్ | 350 | 350 |
| బలరాంపూర్ | 150 | 150 |
| సిద్ధార్థానగర్ | 200 | 200 |

ONE DISTRICT ONE PRODUCT UTTAR PRADESH

























### 2023-24 బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడిన ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కార్యక్రమం మార్జిన్ మనీ స్కీమ్ లోన్‌లు (రూ.లక్ష)

| జిల్లా | ప్రాజెక్ట్‌ల సంఖ్య | ప్రాజెక్ట్స్ మొత్తం | మార్జన్ మనీ |
|---|---|---|---|
| బలరాంపూర్ | 23 | 550.47 | 80.97 |
| బహ్రైచ్ | 65 | 5877.42 | 613.36 |
| చందౌలి | 25 | 263.12 | 58.84 |
| చిత్రకూట్ | 17 | 189 | 43.5 |
| ఫతేపూర్ | 23 | 607.67 | 120.02 |
| శ్రావస్తి | 5 | 53 | 13.25 |
| సిద్ధార్థానగర్ | 61 | 748.95 | 179.99 |
| సోనేభద్ర | 6 | 57 | 14.25 |

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.